




www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్

హైదరాబాద్ | 17 మంగళవారం | జూన్, 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 273

Navabhoomi daily fallows..

Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur







ఉత్తర్‌ప్రదేశ్‌లో..

## బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు

ఐదుగురు మహిళా కార్మికుల మృతి



4

## ప్రధాని మోదీకి అరుదైన గౌరవం..

అత్యున్నత పురస్కారంతో సత్కరించిన సైప్రస్



4

## హరీష్ రావుకు అస్వస్థత

◆ ఆస్పత్రిలో చేరిక..



2

## జైలు నుండి కొమ్మినేని విడుదల..!



2

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి హైకోర్టులో చుక్కెదురు



2

## రూ.1300లకే బట్టతలపై జుట్టు

స్టేడియంలో ప్రత్యేక కౌంటర్లు, జనం క్యూ



2

## జనాభా లెక్కల సేకరణపై కేంద్రం గెజిట్ విడుదల

4

దేశంలో కులాల వారీగా జనాభా లెక్కింపు



# ముందే ఎన్నికలు!

- తెలంగాణ అసెంబ్లీకి 2027లోనే ఎన్నికలు
- అసెంబ్లీతో పాటే పార్లమెంట్ ఎన్నికలకు సన్నద్ధం
- 2 దశల్లో జమిలి నిర్వహణ దిశగా కేంద్రం కసరత్తు
- 129వ రాజ్యాంగ సవరణ బిల్లుపై రాష్ట్రాలకు జేపీసీ
- అందరి అభిప్రాయాలు తీసుకొని తుది నిర్ణయం



న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో

తెలంగాణ రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ సారి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముహూర్తం మారే అవకాశం కనిపిస్తోంది. జమిలి ఎన్నికల దిశగా ఢిల్లీ కేంద్రం గా కీలక మంత్రాంగం కొనసాగుతోంది. రెండు దశల్లో జమిలి నిర్వహణ దిశగా కేంద్రం కసరత్తు కొనసాగుతోంది. 2029 పార్లమెంట్ ఎన్నికల్లో తొలి విడత జమిలి నిర్వహణ ఖాయంగా కనిపిస్తోంది. దీంతో, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సైతం 2029 పార్లమెంట్ ఎన్నికలతో పాటుగా నిర్వహించే అవకాశం ఉన్నట్లు చర్చ జరుగుతోంది. అదే జరిగితే.. కలిసొచ్చేదెవరికి.. కేంద్రం కసరత్తు కేంద్రంలో బీజేపీ మూడో సారి అధికారంలోకి వచ్చిన తరువాత జమిలి పైన కసరత్తు వేగవంతం చేసింది. 2029లో తొలి విడత జమిలి నిర్వహించే యోచనలో కేంద్రం ఉన్నట్లు తెలుస్తోంది. దేశ వ్యాప్తంగా రెండు దఫాల్లో జమిలి ప్రక్రియ అమలు చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. దీంతో, 2029లో కొన్ని రాష్ట్రాలతో కలిపి లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి. 2034 నాటికి మిగతా రాష్ట్రాలనూ కలిపి జమిలి జరగనుంది. 129వ రాజ్యాంగ సవరణ బిల్లుపై రాష్ట్రాలకు జేపీసీ రానుంది. అందరి అభిప్రాయాలు తీసుకొని తుది నిర్ణయం తీసుకోనున్నారు. అదే జరిగితే ఈ సారి తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు.. ఈసారి లోక్‌సభ ఎన్నికలతో కలిసి జమిలిగా జరిగే అవకాశాలు కనిపిస్తున్నా యి. తెలంగాణ ఎన్నికలు ఇందులో భాగంగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను 2029లో లోక్‌సభ ఎన్నికలతో పాటు నిర్వహించాలనే యోచనలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను తొలిదఫా జమిలిగా నిర్వహించాలని యోచిస్తున్నట్లు చెబుతున్నారు. కాగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్నప్పుడు రాష్ట్ర అసెంబ్లీకి చాలా దఫాలు పార్లమెం టుతో కలిపే ఎన్నికలు జరిగాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక జరిగిన 2014 ఎన్నికలు కూడా జమిలిగానే నిర్వహించారు. అయితే ఆ తర్వాత 2018లో నాటి కేసీఆర్ ప్రభుత్వం లోక్‌సభతో కాకుండా సుమారు ఐదు నెలల ముందుగానే అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లింది. 2023లో ఎన్నికలు.. డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాయి. ఈ లెక్కన 2028 డిసెంబర్ నాటికి తిరిగి ఎన్నికల ప్రక్రియ పూర్తి కావాల్సి ఉంది. పార్లమెంట్‌తో పాటుగా అయితే, ఢిల్లీలో జరుగుతున్న ప్రచారం మేరకు తెలంగాణ అసెంబ్లీ ఎన్నిక లు 2029లో పార్లమెంట్ తో పాటుగా జరుగుతాయని భావిస్తున్నారు. 2024 లో జరిగిన పార్లమెంట్ ఎన్నికలతో పాటుగా ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కింల అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. మిగిలి న రాష్ట్రాల్లో అక్కడి షెడ్యూల్ కు అనుగుణంగా జరుగుతున్నాయి. అయితే 2024 పార్లమెంటు ఎన్నికలకు సుమారు ఏడాది ముందుగానీ, ఏడాది తర్వాతగానీ అసెంబ్లీ ఎన్నికలు జరిగిన రాష్ట్రా లను ఒక కేటగిరీగా తీసుకోవాలని కేంద్రం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. అంటే 2028, 2029లో ఎన్నికలు జరగాల్సి ఉన్న రాష్ట్రాలను తొలి విడతలో పరిగణనలోకి తీసుకోనున్నారు. ఈ లెక్కన 2028లో తెలంగాణతోపాటు పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉంది. 2029లో అసెంబ్లీ ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్,

# ఇరాన్ భీకర దాడులు

- ఇరాన్‌పై దాడులతో యుద్ధానికి తెరలేపిన ఇజ్రాయెల్
- ఇరాన్ నుంచి తీవ్ర ప్రతీకార దాడులు
- ఇరాన్ దాడులతో ఇజ్రాయెల్ ఉక్కిరిబిక్కిరి
- దాడులు, ప్రతిదాడులతో పశ్చిమాసియా అగ్నిగుండం
- ఇజ్రాయెల్‌కు మద్దతుగా అమెరికా, సిరియా రంగంలోకి

2



టెల్‌అవీవ్-నవభూమిబ్యూరో

ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య సాగుతున్న యుద్ధంలో తాజాగా కీలక మలుపు చోటు చేసుకుంది. ఇరాన్‌పై దాడులతో యుద్ధానికి తెరలేపిన ఇజ్రాయెల్ ఇప్పుడు ఆ దేశం నుంచి తీవ్ర ప్రతీకార దాడులు ఎదుర్కొంటోంది. రాజధాని టెల్ అవీవ్‌లోని కీలక ప్రాంతాపై ఇరాన్ దాడులతో ఇజ్రాయెల్ ఉక్కిరిబిక్కిరవుతోంది. అమెరికా నుంచి తెచ్చుకున్న ఆయుధాల సాయంతో ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై దాడులు చేస్తున్నట్లు చెబుతున్నా ఈ యుద్ధంలో స్థూలంగా ఇజ్రాయెల్ వెనుకబడినట్లే కనిపిస్తోంది.

ఇరాన్‌తో అమెరికా అణు ఒప్పంద చర్చలు విఫలమైన తర్వాత ఇజ్రాయెల్ ఒక్కసారిగా ఆ దేశంపై దాడికి దిగింది. రాత్రికి రాత్రే వందలాది క్షిపణులు ప్రయోగించింది. దీంతో ఇరాన్ కూడా ప్రతిదాడికి దిగింది. ఇరాన్ లోని అణు స్థావరాలతో పాటు అణు శాస్త్రవేత్తల్ని లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ ప్రారంభించిన యుద్ధం నానాటికీ విస్తరిస్తోంది. ఈ దాడులు, ప్రతిదాడులతో పశ్చిమాసియా అగ్నిగుండంగా మారుతోంది. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్‌కు మద్దతుగా అమెరికా, సిరియా రంగంలోకి దిగాయి.

ఇరాన్ దాడుల నుండి ఇజ్రాయెల్‌ను రక్షించేందుకు అమెరికా సైన్యం రంగంలోకి దిగింది. ఇప్పటికే పశ్చిమాసియాలో మోహరించి ఉన్న అమెరికా యుద్ధ నౌకల నుంచి ఆ దేశ ఆయుధ రక్షణ వ్యవస్థలు చురుగ్గా పనిచేస్తూ ఇరాన్ దాడుల్ని తిప్పికొడుతున్నాయి. యుఎస్ నేవీ షిప్‌లు ఇరానియన్ క్షిపణులను పేల్చేస్తున్నాయి. యుఎస్ యుద్ధనౌకల్లో ఆర్లీ బర్క్-క్లాస్ డిస్ట్రాయర్లు ఇజ్రాయెల్‌కు దగ్గరగా, మధ్యధరా సముద్రంలో మోహరించాయి. ఈ నౌకలు ఎస్ఎం-3 వంటి

# జైల్లో పెడితే విశ్రాంతి తీసుకుంటా

- సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు
- జైలుకు పంపాలని చూస్తున్నారంటూ సీఎంపై కేటీఆర్ ఆరోపణ
- కేటీఆర్‌కు మద్దతుగా నిలిచిన ఎమ్మెల్సీ కవిత
- ఫార్ములా ఈ-రేసు కేసులో కేటీఆర్‌పై ఏసీబీ సుదీర్ఘ విచారణ
- కేటీఆర్ సెల్‌ఫోన్ స్వాధీనానికి ఏసీబీ అధికారుల యత్నం
- విచారణకు ఫోన్ తీసుకురాలేదన్న కేటీఆర్, 18లోపు ఇవ్వాలన్న ఏసీబీ

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

ఫార్ములా ఈ-రేసు నిర్వహణలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలకు సంబంధించిన కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారుల ముందు విచారణకు హాజరయ్యారు. దాదాపు 8 గంటల పాటు అధికారులు ఆయనను విచారించారు. ఈ సందర్భంగా కేటీఆర్ సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకునేందుకు అధికారులు ప్రయత్నించారు.

అయితే, తాను ఈరోజు విచారణకు సెల్‌ఫోన్ తీసుకురాలేదని కేటీఆర్ అధికారులకు వెల్లడించారు. దీంతో, ఫార్ములా ఈ-రేసు నిర్వహణ సమయంలో ఉపయోగించిన సెల్‌ఫోన్లను ఈ నెల 18వ తేదీలోగా తమకు అప్పగించాలని ఏసీబీ అధికారులు కేటీఆర్‌ను ఆదేశించారు. సుదీర్ఘ విచారణ అనంతరం కేటీఆర్ నేరుగా తెలంగాణ భవన్‌కు చేరుకుని అక్కడ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై, ఏసీబీ విచారణ తీరుపై కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

"ఈ కార్ రేసింగ్ వ్యవహారంపై అసెంబ్లీలో చర్చిద్దామని నేను సవాల్ విసిరితే రేవంత్ రెడ్డి పారిపోయారు. లై డిటెక్టర్ పరీక్షకు కూడా నేను సిద్ధమని చెప్పినా స్పందన లేదు" అని కేటీఆర్ అన్నారు. ఏసీబీ అధికారులు ఉదయం నుంచి ఒకే ప్రశ్నను పదే పదే అడిగారని, అసలు అవినీతి ఎక్కడ జరిగిందో చెప్పాలని తాను అధికారులనే ప్రశ్నించానని తెలిపారు.

"పైనుంచి ఎవరో రాసిచ్చిన ప్రశ్నలనే ఏసీబీ అధికారులు నన్ను అడిగారు. రేవంత్ రెడ్డి గతంలో జైలుకెళ్లారు.. ఇప్పుడు మమ్మల్ని కూడా జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందాలని చూస్తున్నారు" అంటూ కేటీఆర్ ఆరోపించారు. "నన్ను జైల్లో పెడితే విశ్రాంతి తీసుకుంటాను తప్ప భయపడను. ఎన్ని వందల కేసులు పెట్టినా, జైల్లో పెట్టినా వెరవను" అని ఆయన స్పష్టం చేశారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఆయన సోదరి, ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మద్దతుగా నిలిచారు. ఫార్ములా-ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో ఏసీబీ చేపట్టిన విచారణ నేపథ్యంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కేటీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని ఈ విచారణ జరుగుతోందని, ప్రధాన సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆమె ఆరోపించారు.

"ఏ పార్టీలోనైనా లోపాలుంటే అధినేత దృష్టికి తీసుకెళ్లడం సహజం. అంతమాత్రానికే దాన్ని భూతద్దంలో చూడాల్సిన పనిలేదు. మా పార్టీలోని లోపాలను మేం సరిదిద్దుకుంటాం. మాపై ఎవరైనా దాడి చేస్తే ఊరుకోబోం" అని స్పష్టం చేశారు. తమ పార్టీ కార్యకర్తలను, నేతలను బయటకు రాకుండా అడ్డుకోవడం దారుణమని ఆమె మండిపడ్డారు.

# రైతులకు శుభవార్త

- ఎకరాలతో సంబంధం లేకుండా అందరికీ రైతు భరోసా
- రైతు భరోసా పథకం కింద రైతుల ఖాతాల్లో డబ్బులు జమ
- ఎన్నికల హామీ మేరకు ఎకరానికి 2 సీజన్లతో కలుపుకొని రూ.12 వేలు జమ
- రైతుల పెట్టుబడి అవసరాలు తీరడంతో పాటు, వారి ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్న సీఎం రేవంత్

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

తెలంగాణ రైతాంగానికి ప్రభుత్వం శుభవార్త తెలిపింది. రేపటి నుండి రైతు భరోసా పథకం కింద రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఎన్నికల హామీ మేరకు ఎకరానికి రెండు సీజన్లతో కలుపుకొని రూ.12 వేలు జమ చేయనుండగా.. ఎకరానికి ఒక్కో సీజన్‌కు రూ.6 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తారు. ఈ పథకం ద్వారా రైతుల పెట్టుబడి అవసరాలు తీరడంతో పాటు, వారి ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టమవుతోంది. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

తెలంగాణ రాష్ట్రంలోని లక్షలాది మంది అన్నదాతలు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న రైతు భరోసా పథకం కింద ఆర్థిక సహాయం రేపటి నుంచి వారి బ్యాంకు ఖాతాల్లో జమ కానుంది. ఈ శుభవార్తను స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. నేడు హైదరాబాద్ లోని రాజేంద్ర నగర్‌లో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులను విడుదల చేయగా.. విడతల వారీగా ఈ నిధులు రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. నేడు ఎకరం లోపు భూమి ఉన్న రైతుల ఖాతాల్లో డబ్బుల జమ అయ్యాయి. 9 రోజుల్లో ఈ ప్రక్రియను ముగిస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఎకరాలతో

### తెలంగాణకు మరో 7 కొత్త

# నవోదయ విద్యాలయాలు

- డిసెంబర్ 2024 ఆమోదం, తాజాగా అధికారిక ఉత్తర్వులు
- మొత్తం నవోదయాల సంఖ్య 16కు పెరుగుదల
- భద్రాద్రి, జగిత్యాల, మహబూబ్‌నగర్, మేడ్చల్, నిజామాబాద్, సంగారెడ్డి, సూర్యాపేట జిల్లాల్లో ఏర్పాటు

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

భద్రాద్రి, జగిత్యాల, మహబూబ్‌నగర్, మేడ్చల్, నిజామాబాద్, సంగారెడ్డి, సూర్యాపేట జిల్లాల్లో ఏర్పాటు

జులై 14 నుంచి తరగతుల ప్రారంభానికి ప్రణాళిక

తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ఊతమిస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రానికి కొత్తగా మరో ఏడు జవహర్ నవోదయ విద్యాలయాలను (జేఎన్‌వీ) మంజూరు చేసింది. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులను సోమవారం జారీ చేసింది. గత ఏడాది డిసెంబర్‌లోనే ఈ కొత్త విద్యాలయాల ఏర్పాటుకు సూత్రప్రాయంగా ఆమోదం లభించినప్పటికీ, ఇప్పుడు పరిపాలనాపరమైన అనుమతులు ఖరారయ్యాయి. ఈ నిర్ణయంతో రాష్ట్రంలో నాణ్యమైన విద్య మరింత మంది విద్యార్థులకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల వారికి అందుబాటులోకి రానుంది.

### మంత్రి పొంగులేటి వ్యాఖ్యలపై

# టీపీసీసీ అధ్యక్షుడి ఆగ్రహం

- మంత్రి పొంగులేటిపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆగ్రహం
- స్థానిక ఎన్నికల రిజర్వేషన్లపై పొంగులేటి ప్రకటనపై అభ్యంతరం
- కేబినెట్‌లో చర్చించకుండా మాట్లాడటం సరికాదన్న పీసీసీ చీఫ్
- ఒకరి శాఖపై మరొకరు మాట్లాడొద్దని హితవు

2



హైదరాబాద్-నవభూమి బ్యూరో

తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు, రిజర్వేషన్ల అంశంపై మంత్రి పొంగులేటి చేసిన ప్రకటన పట్ల ఆయన అభ్యంతరం తెలిపారు. కీలకమైన అంశాలను మంత్రివర్గంలో చర్చించకుండా నేరుగా మీడియాతో మాట్లాడటం సరైన పద్ధతి కాదని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. పార్టీలో కూడా చర్చించకుండా ఇటువంటి ప్రకటనలు చేయడం తగదని ఆయన స్పష్టం చేశారు. ఒక మంత్రిత్వ శాఖకు సంబంధించిన అంశంపై మరో మంత్రి మాట్లాడటాన్ని మహేశ్ కుమార్ గౌడ్ తప్పుబట్టారు. ఇది సరైన విధానం కాదని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా న్యాయస్థానాల పరిధిలో ఉన్న సున్నితమైన అంశాలపై మంత్రులు మాట్లాడేటప్పుడు అన్ని విషయాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే స్పందించాలని సూచించారు. మంత్రులు

# యుద్ధం తథ్యం

2

- పాక్‌కు భారత్ నీటిని నిలిపివేతపై మండిపడ్డ భుట్టో
- ఇలానే ఉంట మరోసారి యుద్ధం తప్పదని వార్నింగ్

ఇస్లామాబాద్-నవభూమిబ్యూరో

పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్ పై భారత్ కఠిన నిర్ణయాలు తీసుకున్న విషయం తెలిసిందే. సింధూ నది జలాల పంపిణీ నిలిపివేత, పాక్ పౌరులకు వీసాల జారీ రద్దు, అటారీ-వాఘా బోర్డర్ మూసివేత, ఇరు దేశాల మధ్య ఎగుమతులు, దిగుమతులు

# పేర్ని నానికి బిగ్ షాక్..!


- అరెస్టు వారెంట్ జారీ చేసిన మచిలీపట్నం కోర్టు
- వైసీపీ ప్రభుత్వ హయాంలో చందు శ్రీహర్ష అనే టీడీపీ కార్యకర్తపై నమోదైన కేసులో నాని సాక్షి
- కోర్టు వాయిదాలకు హాజరు కాని పేర్నినాని

2



మచిలీపట్నం-నవభూమిబ్యూరో

ఏపీలో వైసీపీ మాజీ మంత్రి, ఆ పార్టీ కీలక నేత అయిన పేర్ని నానికి అనూహ్యంగా ఓ కేసులో షాక్ తగిలింది. ఇప్పటికే కూటమి ప్రభుత్వం ఆయన్ను పలు కేసుల్లో అరెస్టు చేసేందుకు ప్రయత్నిస్తున్న నేపథ్యంలో ఊహించని రీతిలో ఓ చిన్న కేసులో ఆయనపై అరెస్టు వారెంట్ జారీ చేస్తూ మచిలీపట్నం కోర్టు నిర్ణయం తీసుకుంది. దీంతో ఆయన తప్పనిసరిగా కోర్టులో హాజరు కావాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. బందరు మాజీ ఎమ్మెల్యే అయిన పేర్ని నాని గతంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో చందు శ్రీహర్ష అనే టీడీపీ కార్యకర్తపై నమోదైన కేసులో సాక్షిగా ఉన్నారు. అయితే ఈ కేసులో విచారణ సుదీర్ఘంగా సాగుతోంది. కోర్టు వాయిదాలకు



## తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు



**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణ హైకోర్టులో నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, రాజేశ్‌రెడ్డి, అనిరుద్‌రెడ్డి, మురళినాయక్‌లు పిల్ దాఖలు చేశారు. శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడలోని ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందంటూ ఎమ్మెల్యేలు పిల్ వేశారు. ఈ పిటీషన్‌పై సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. ఖాజాగూడలోని సర్వే నెం.119, 122లో ఉన్న 27.18 ఎకరాల భూమిని కొంతమంది వ్యక్తులు ఆక్రమించారని న్యాయవాది కోర్టుకు వివరించారు.సర్వే నెంబర్‌ని మార్చి పోరంబోకు భూమిని ఆక్రమించారని పిల్‌లో ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. 2023లో రంగారెడ్డి కలెక్టర్ నిరభ్యంతర పత్రం జారీ చేయడంతో జీహెచ్ఎంసీ భవన నిర్మాణాలకు అనుమతి ఇచ్చిందని న్యాయవాది తెలిపారు. ప్రస్తుతం ఆ స్థలంలో 8 టవర్లలో ఒక్కో దాంట్లో 47 అంతస్థులు నిర్మిస్తున్నారని న్యాయవాది చెప్పారు. ఖాజాగూడ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలు ఉన్నాయని చిక్కుడు ప్రభాకర్ న్యాయస్థానానికి వివరించారు.ఓ ప్రైవేట్ పాఠశాలకు 150మీటర్ల పరిధిలోనే రెడీమిక్స్ ప్లాంట్ ఏర్పాటు చేశారని న్యాయవాది తెలిపారు. దీనివల్ల పర్యావరణం కాలుష్యమై విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఆక్రమణకు గురైన భూమిని స్వాధీనం చేసుకునేలా తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించాలని న్యాయస్థానాన్ని ఎమ్మెల్యేలు కోరారు. ఈ భూమికి సంబంధించి సీఎస్, ప్రతివాదులకు మరోసారి వినతిపత్రం ఇవ్వాలని పిటీషనర్లను సీజే ధర్మాసనం ఆదేశించింది. తదుపరి విచారణను రెండు వారాలకు హైకోర్టు వాయిదా వేసింది.

## జైలుకు వెళ్లాలని కేటీఆర్‌కు ఆరాటం.. మంత్రి సీతక్క సెటైర్



**హైదరాబాద్-నవభూమి:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి సీతక్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. కేటీఆర్ జైలుకు పోవాలని కుతూహలంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. వీలైనంత త్వరగా జైలుకు పంపించాలని సీఎం రేవంత్ రెడ్డిని రెచ్చగొడుతున్నారని అన్నారు. కేటీఆర్, కవిత మధ్య పోటీ ఉందని తెలిపారు. కవిత జైలుకు పోయివచ్చి బీసీ ఎజెండా ఎత్తుకున్నారని.. తాను వెనకబడ్డానని భావించి కేటీఆర్ కూడా జైలుకు పోయి పథకం రచించాలని అనుకుంటున్నారని సెటైర్ విసిరారు. కేటీఆర్ పొగరుతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

ఏదో ఆశించి కేటీఆర్ జైలుకు పోవాలని అనుకుంటున్నారన్నారు. తోడేళ్ళలా దోచుకుని... ఇప్పుడు వినయం ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. 'కేటీఆర్ పొగరుతో మాట్లాడుతున్నారు .. మా సీఎం పౌరుషంతో మాట్లాడుతున్నారు' అని అన్నారు. కేటీఆర్ వ్యవహారాన్ని దర్యాప్తు సంస్థలే చూసుకుంటాయని తెలిపారు. ఈరోజు ముఖ్యమంత్రి అధ్యక్షతన ఐసీసీసీలో జరుగనున్న మంత్రివర్గ సమావేశంలో పంచాయతీ ఎన్నికలపై స్పష్టత వస్తుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. కాగా.. ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో ఏసీబీ ఎదుట విచారణకు హాజరయ్యారు మాజీ మంత్రి కేటీఆర్. విచారణకు ముందు కేటీఆర్ ఆసక్తికర ట్వీట్ చేశారు. ఇప్పటికి మూడు సార్లు విచారణకు పిలిచారని, ముప్పైసార్లు విచారణకు పిలిచినా హాజరవుతానన్నారు. తనను ఏసీబీ విచారణకు పిలిచి రాక్షసానందం పొందుతున్నారని, అవసరమైతే తనను అరెస్ట్ కూడా చేయొచ్చంటూ వ్యాఖ్యలు చేశారు. అయినప్పటికీ తనకు జైలు, కేసులు కొత్తేమీ కాదని తెలంగాణ ఉద్యమ సమయంలో జైలుకు వెళ్లి వచ్చానంటూ మాజీ మంత్రి ట్వీట్ చేశారు. జైలు గురించి కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యలపైనే మంత్రి సీతక్క సెటైరికల్ కామెంట్స్ చేశారు.

## గోదావరి పుష్కరాల నిధుల కేటాయింపులో తెలంగాణకు అన్యాయం



**వరంగల్-నవభూమి:** తెలంగాణలో నిర్వహించే గోదావరి పుష్కరాలపై కేంద్రప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని మంత్రి కొండా సురేఖ ఆరోపించారు. గోదావరి పుష్కరాల నిధుల కేటాయింపులో తెలంగాణకు అన్యాయం జరిగిందని అన్నారు. కేంద్రప్రభుత్వం రెండు తెలుగు రాష్ట్రాలను సమానంగా చూడాలని కోరారు. దేవాదాయ శాఖ మంత్రిగా నిధుల కేటాయింపుపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి లేఖ రాస్తానని తెలిపారు. ఇవాళ(సోమవారం) వరంగల్ జిల్లాలో మంత్రి కొండా సురేఖ పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సత్యశారదాదేవి, మేయర్ గుండు సుధారాణి, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి కొండా సురేఖ మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో తట్టెడు మట్టి కూడా పోయలేదని మంత్రి కొండా సురేఖ చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. భూ కబ్జాదారులే గతంలో పరిపాలన చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. పేదల కలలు సాకారం కావాలంటే ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యమని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

## గోడలు దూకేందుకు బీజేపీ నేతల యత్నం.. జీహెచ్ఎంసీ వద్ద టెన్షన్ టెన్షన్



**హైదరాబాద్-నవభూమి:** నగరంలోని జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద హైటెన్షన్ వాతావరణం నెలకొంది. బల్దియా కార్యాలయం ముందు బీజేపీ ఆందోళనకు దిగింది. నగర సమస్యలపై అధికారులను నిలదీసేందుకు కమలం నేతలు భారీగా తరలివచ్చారు. ఈ క్రమంలో జీహెచ్ఎంసీ ఆఫీస్ వద్ద భారీగా పోలీసులు మోహరించారు. వీధిదీపాలు, రోడ్ల సమస్యతో పాటు డివిజన్‌లోని సమస్యలు పరిష్కరించాలంటూ బీజేపీ నిరసనకు దిగింది. దీంతో అక్కడ ఉద్రిక్తత చోటు చేసుకుంది. కమిషనర్ ఛాంబర్‌లోకి వెళ్లేందుకు యత్నించిన కార్పొరేటర్లు, బీజేపీ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, బీజేపీ కార్పొరేటర్లకు మధ్య వాగ్వాదం చెలరేగింది. రామ్‌నగర్ కార్పొరేటర్లు గోడలు దూకి లోపలికి వెళ్లేందుకు యత్నించారు. వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు , బీజేపీ నేతలకు మధ్య తోపులాట జరిగింది. జీహెచ్ఎంసీ కమిషనర్‌ను కలిసేందుకు వచ్చిన బీజేపీ కార్పొరేటర్లను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో జీహెచ్ఎంసీ ఆఫీస్ గేట్ ముందు కూర్చుని బీజేపీ నేతలు ఆందోళన చేస్తున్నారు. హైదరాబాద్‌లో వీధి దీపాలు, రోడ్లు సరిగా లేకపోవడం, నాలాల పూడిక తీయకపోవడం వంటి అనేక సమస్యలు నగర వాసులను వెంటాడుతున్నాయని, తక్షణమే ఆ సమస్యలను పరిష్కరించాలంటూ పెద్ద ఎత్తున బీజేపీ నేతలు జీహెచ్ఎంసీ కార్యాలయం ముందు నిరసనకు దిగారు.

## ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల..

**హైదరాబాద్-నవభూమి:** ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు సోమవారం విడుదలయ్యాయి. ఈసారి ఫస్టియర్ 67.4శాతం, సెకండియర్‌లో 50.82శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. ఫస్టియర్‌లో బాలికలు 73.88శాతం, బాలురు 61.75శాతం మంది పాసయ్యారు. ఇక సెకండియర్‌లో బాలికలు 54.47శాతం, బాలురు 48.54శాతం మంది పాసయ్యారు. మే 22 నుంచి 29 వరకు ఇంటర్ అడ్వాన్స్‌డ్ పరీక్షలను నిర్వహించగా, 4,13,880 మంది మంది పరీక్షలు రాశారు.

# రూ.1300లకే బట్టతలపై జుట్టు

## స్టేడియంలో ప్రత్యేక కౌంటర్లు, క్యూ కట్టిన జనం



**హైదరాబాద్-నవభూమి:** ప్రస్తుతం యువతను వేధిస్తున్న అతిపెద్ద సమస్యల్లో బట్టతల ఒకటి. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, ఒత్తిడి కారణంగా బట్టతల సమస్యగా మారింది. బట్టతల కేవలం శారీరక మార్పు మాత్రమే కాకుండా.. వ్యక్తుల ఆత్మవిశ్వాసం, మానసిక ఆరోగ్యంపైనా గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. పాతకేళ్ల వయసులోనే జుట్టు రాలిపోయి వృద్ధాప్య ఛాయలు వెంటాడుతున్నాయి. దీంతో చాలా మందికి పెళ్లిళ్లు కూడా కావటం లేదు. ఈ సమస్యను ఆసరాగా చేసుకుంటున్న కొందరు మోసాలకు పాల్పడుతున్నారు. తక్కువ సమయంలో జుట్టు మొలిపిస్తామని చెప్పి నకిలీ ఉత్పత్తులను అమ్మి, వేలాది రూపాయలు వసూలు చేసే మోసాలు ఇటీవల ఎక్కువయ్యాయి. తాజాగా పాతబస్తీలోనూ ఇలాంటి మోసం మరోసారి వెలుగులోకి వచ్చింది.

'బట్టతలపై జుట్టు మొలిపిస్తాం' అంటూ ఢిల్లీకి చెందిన ఒక ముఠా పెద్ద ఎత్తున మోసానికి పాల్పడింది. రెండు రోజుల పాటు వైద్యం అందిస్తామంటూ సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేయడంతో వేలాది మంది జనం పోటెత్తారు. ఢిల్లీకి చెందిన సల్మాన్ స్టార్ అలియాస్ సల్మాన్ ఢిల్లీవాలా ఆధ్వర్యంలో ఈ ప్రచారం నిర్వహించారు. స్టేడియంలో మహిళలు, పురుషులకు వేర్వేరు కౌంటర్లు ఏర్పాటు చేశారు. కొందరు బయటే గుండు గీయించుకొని వైద్యం కోసం వచ్చారు. 'చెట్టు నుంచి తీసిన తైలం (జడిబుడి)' పేరిట ఒక నూనెను ఇచ్చి, అది జుట్టు కావాల్సిన చోట రాస్తే మూడు నెలల్లో ఒత్తైన వెంట్రుకలు వస్తాయని నమ్మబలికారు. రిజిస్ట్రేషన్ కింద రూ.700, నూనె తలకు రాశాక రూ.600 చొప్పున ఒక్కొక్కరి వద్ద మొత్తం రూ.1300 వసూలు చేశారు. తమ నూనెను 15 రోజులకోసారి 3 నెలల పాటు తీసుకుంటే జుట్టు రావడం ఖాయమంటూ ఊదరగొట్టారు. సామాజిక మాధ్యమాలు, ఏజెంట్ల ద్వారా జరిగిన ప్రచారం కారణంగా రెండు రోజుల్లో 5-6 వేల మంది వచ్చినట్టు అంచనా వేస్తున్నారు. ఈ స్థాయిలో ప్రజలు గుమిగూడినా పోలీసులకు తెలియకపోవడం విమర్శలకు దారి తీసింది. బట్టతలపై వెంట్రుకలు మొలిపిస్తామంటూ ప్రచారం.. ఉప్పల్ భగాయత్‌లో జనం బారులుగతంలో కూడా ఇదే తరహాలో పాతబస్తీ, ఉప్పల్ ప్రాంతాల్లో సల్మాన్ బృందం బట్టతలపై జుట్టు మొలిపిస్తామంటూ హల్ చల్ చేసింది. అప్పట్లో బాధితులు ఇచ్చిన ఫిర్యాదుతో ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేశారు. మళ్లీ ఇన్నాళ్లకు స్టేడియంలోనూ శిబిరం ఏర్పాటు చేయటం ఆశ్చర్యం కలిగించింది. ఈ విషయం తమ దృష్టికి రాలేదని హుస్సేనిఆలం పోలీసులు తెలిపారు. ఇటీవలి కాలంలో హైదరాబాద్‌తో పాటు తెలంగాణలో ఇలాంటి నకిలీ వైద్య, పెట్టుబడి మోసాలు పెరిగాయి. ఇలాంటి మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అనుమానం వస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని అధికారులు సూచిస్తున్నారు.

# రైతులకు శుభవార్త

(1వపేజీ తరువాయి)సంబంధం లేకుండా.. అర్హులైన రైతుల ఖాతాల్లో ఈ నిధులు జమ చేస్తామని పేర్కొన్నారు.

**రైతు భరోసా.. సమగ్ర పంట పెట్టుబడి సహాయం..**

రైతు భరోసా పథకం అనేది తెలంగాణ రైతన్నలకు పంట పెట్టుబడి కోసం అందించే సమగ్ర ఆర్థిక సహాయ కార్యక్రమం. గతంలో ఉన్న 'రైతు బంధు' పథకం స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నూతన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద, అర్హులైన రైతులందరికీ ఏడాదికి ఎకరానికి రూ.12,000 చొప్పున ఆర్థిక సహాయం అందించబడుతుంది. ఈ మొత్తాన్ని ఖరీఫ్ (వానాకాలం) , రబీ (యాసంగి) సీజన్లకు గాను ఒక్కో విడతలో రూ.6,000 చొప్పున పంపిణీ చేస్తారు. ఈ నిధులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయ కూలీ ఖర్చులు వంటి పంట పెట్టుబడి అవసరాలను తీర్చడానికి ఎంతగానో ఉపయోగపడతాయి. తెలంగాణ రాష్ట్రంలోని లక్షలాది మంది అన్నదాతలు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న రైతు భరోసా పథకం కింద ఆర్థిక సహాయం రేపటి నుంచి వారి బ్యాంకు ఖాతాల్లో జమ కానుంది. ఈ శుభవార్తను స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. నేడు హైదరాబాద్ లోని రాజేంద్ర నగర్‌లో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులను విడుదల చేయగా.. విడతల వారీగా ఈ నిధులు రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. నేడు ఎకరం లోపు భూమి ఉన్న రైతుల ఖాతాల్లో డబ్బుల జమ అయ్యాయి. 9 రోజుల్లో ఈ ప్రక్రియను ముగిస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఎకరాలతో సంబంధం లేకుండా.. అర్హులైన రైతుల ఖాతాల్లో ఈ నిధులు జమ చేస్తామని పేర్కొన్నారు.రైతు భరోసా.. సమగ్ర పంట పెట్టుబడి సహాయం..

రైతు భరోసా పథకం అనేది తెలంగాణ రైతన్నలకు పంట పెట్టుబడి కోసం అందించే సమగ్ర ఆర్థిక సహాయ కార్యక్రమం. గతంలో ఉన్న 'రైతు బంధు' పథకం స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నూతన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద, అర్హులైన రైతులందరికీ ఏడాదికి ఎకరానికి రూ.12,000 చొప్పున ఆర్థిక సహాయం అందించబడుతుంది. ఈ మొత్తాన్ని ఖరీఫ్ (వానాకాలం) , రబీ (యాసంగి) సీజన్లకు గాను ఒక్కో విడతలో రూ.6,000 చొప్పున పంపిణీ చేస్తారు. ఈ నిధులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయ కూలీ ఖర్చులు వంటి పంట పెట్టుబడి అవసరాలను తీర్చడానికి ఎంతగానో ఉపయోగపడతాయి.

ఈ పథకం గత ప్రభుత్వ విధానాల కంటే మరింత సమ్మిళితమైనది. ఇది భూ యజమానులతో పాటు, కౌలు రైతులు మరియు భూమిలేని వ్యవసాయ కార్మికులను కూడా తన పరిధిలోకి తీసుకువస్తుంది. ధరణి పోర్టల్‌లో నమోదైన భూమి కలిగిన పట్టాదారులు, అటవీ హక్కుల గుర్తింపుపట్టాదారులు కూడా 'రైతు భరోసా'కు అర్హులు. పారదర్శకతను పెంచే లక్ష్యంతో నిధులను నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తారు.

**హామీల అమలు.. ప్రభుత్వ నిబద్ధత**

గత కొన్ని నెలలుగా.. రైతు భరోసా నిధుల విడుదలపై రైతన్నల్లో కొంత ఉత్కంఠ నెలకొంది. అయితే.. నూతన ప్రభుత్వం ఆర్థిక పరిస్థితులను సమీక్షించి, ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ఇప్పుడు నిధులను విడుదల చేయాలని నిర్ణయించింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు నిధుల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేశారు. తద్వారా వానాకాలం సాగు ప్రారంభానికి ముందే రైతన్నలకు పెట్టుబడి అందుబాటులోకి వస్తుంది.

ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో లభిస్తున్న ఈ ఆర్థిక చేయూత, వారిని అప్పుల ఊబి నుంచి బయటపడటంతో పాటు, వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరచడానికి కూడా సహాయపడుతుంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 'ఆరు గ్యారెంటీలలో' రైతు భరోసా కూడా ఒకటి. ఈ గ్యారెంటీలను దశలవారీగా అమలు చేస్తూ, ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం అమలు, తక్షణ నిధుల విడుదల ద్వారా వ్యవసాయ రంగాన్ని సుస్థిరం చేయాలని, రైతుల ఆర్థిక సాధికారతను సాధించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టుదలతో ఉంది. ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై కూడా సానుకూల ప్రభావాన్ని చూపుతుందని అంచనా.

## తెలంగాణకు మరో 7 కొత్త నవోదయ విద్యాలయాలు

(1వపేజీ తరువాయి)**కొత్త విద్యాలయాలు ఏర్పాటయ్యే జిల్లాలు**

కేంద్రం తాజాగా మంజూరు చేసిన ఏడు నవోదయ విద్యాలయాలను భద్రాద్రి కొత్తగూడెం, జగిత్యాల, మహబూబ్‌నగర్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నిజామాబాద్, సంగారెడ్డి, సూర్యాపేట జిల్లాల్లో ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం తెలంగాణలో కరీంనగర్, కుమురంభీం ఆసిఫాబాద్, నాగర్‌కర్నూల్, నల్గొండ, కామారెడ్డి, వరంగల్, రంగారెడ్డి, సిద్దిపేట, ఖమ్మం జిల్లాల్లో కలిపి మొత్తం 9 నవోదయ విద్యాలయాలు ఉన్నాయి. ఈ కొత్త వాటితో కలిపి రాష్ట్రంలో జేఎన్‌వీల సంఖ్య 16కు చేరుతుంది.

**కేబినెట్ నిర్ణయం, దేశవ్యాప్త విస్తరణ**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన కంద్ర కేబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. దేశవ్యాప్తంగా మొత్తం 28 కొత్త నవోదయ విద్యాలయాలు, 85 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు మంత్రి వర్గం ఆమోదముద్ర వేసింది. ఇందులో భాగం గానే తెలంగాణకు ఈ 7 విద్యాలయాలు దక్కాయి.

**నిధుల కేటాయింపు, తరగతుల ప్రారంభం**

ఈ కొత్త విద్యాలయాల ఏర్పాటు, నిర్వహణ కోసం 2024-29 మధ్య కాలంలో సుమారు రూ.2,359 కోట్లు ఖర్చవుతుందని అంచనా. ఇందులో భవన నిర్మాణాల వంటి మూలధన వ్యయం రూ.1,944 కోట్లు కాగా, నిర్వహణ ఖర్చు రూ.415 కోట్లుగా ఉంటుందని కేంద్రం పేర్కొంది. తెలంగాణ విద్యాశాఖ అధికారులు ఇప్పటికే నవోదయ విద్యాలయ సమితి అధికారులతో సమావేశమై కార్యాచరణ సిద్ధం చేశారు. ఈ ఏడు కొత్త విద్యాలయాల్లో తాజా విద్యా సంవత్సరం, అంటే జులై 14 నుంచి తరగతులు ప్రారంభించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

## యోగా నిర్వహణలో కొత్త రికార్డ్ సృష్టించబోతున్నాం

**విశాఖపట్నం-నవభూమి:** నగరంలో నిర్వహించే యోగా కార్యక్రమంతో సరికొత్త రికార్డ్ సృష్టించబోతున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. పదేళ్ల తర్వాత ఏపీలో అతిపెద్ద యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పుకొచ్చారు. సోమవారం) విశాఖపట్నంలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా ఈనెల 21న యోగా డే సందర్భంగా బీచ్ రోడ్‌లో నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమం ఏర్పాట్లని ఆయన పరిశీలించారు.



బీచ్ రోడ్ నుంచి రుషికొండ వరకూ ఏర్పాట్లు ఎలా జరుగుతున్నాయో అధికారులను అడిగి ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను సీఎంకు అల్లూరి జిల్లా కలెక్టర్ దినేశ్, ఐపీఎస్ అధికారులు వివరించారు. అనంతరం ఆంధ్ర యూనివర్సిటీలో మంత్రుల కమిటీ, అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. సెక్రటేరియట్ యూనిట్‌గా సిబ్బంది పర్యవేక్షణపై ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో ఇతర సిబ్బందిని నియమిస్తే జవాబుదారీ ఉండదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

సెక్రటేరియట్ సిబ్బంది, పోలీసులు సమన్వయంతో పనిచేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్‌లోకి యోగా కార్యక్రమం ఎక్కేలా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో నిరంతర శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. దాదాపు 3.4 లక్షల మంది ఒకే చోట యోగా చేయడానికి ఏర్పాట్లు చేశామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. విశాఖలో ఐదు లక్షల మందితో యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఒక్కచోటే మూడు లక్షల మందితో యోగా చేసేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. ఏపీవ్యాప్తంగా రెండు కోట్ల మంది యోగా డేలో పాల్గొంటారని చెప్పారు. యోగా డేలో నేవీ 11 యుద్ధ నౌకలను ప్రదర్శిస్తోందని ముఖ్యమంత్రి వివరించారు. ఒక చారిత్రక కార్యక్రమానికి విశాఖపట్నం వేదిక అవుతోందని అన్నారు. 11ఏళ్ల యోగా దేకు విశాఖ అనువైన ప్రదేశమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## మంత్రి పొంగులేటి వ్యాఖ్యలపై టీపీసీసీ అధ్యక్షుడి ఆగ్రహం

(1వపేజీ తరువాయి)తమ శాఖల పరిధిలోని అంశాలపైనే దృష్టి సారించాలని, అనవసరమైన విషయాల్లో జోక్యం చేసుకోవద్దని హితవు పలికారు. ముందుగా పార్టీలో గానీ, కేబినెట్‌లో గానీ చర్చించకుండా బహిరంగ ప్రకటనలు చేయడం వల్ల అనవసరమైన వివాదాలు తలెత్తే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇటువంటి చర్యలు పార్టీకి, ప్రభుత్వానికి కూడా ఇబ్బందికరంగా మారే అవకాశం ఉంటుందని ఆయన హెచ్చరించారు. భవిష్యత్తులో మంత్రులు ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని వ్యవహరించాలని ఆయన కోరారు.

## పేర్ని నానికి బిగ్ షాక్..!

(1వపేజీ తరువాయి)సాక్షిగా ఉన్న పేర్నినాని హాజరు కావడం లేదు. దీంతో పలుమార్లు వేచి చూసిన కోర్టు.. ఇవాళ పేర్నినానిపై అరెస్టు వారెంట్ జారీ చేస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో పోలీసులు ఆయన్ను కోర్టులో హాజరు పర్చబోతున్నారు. 2019లో నమోదైన ఈ కేసులో ఇప్పటికే పలుమార్లు విచారణలు జరిగినా సాక్షిగా ఉన్న పేర్ని నాని హాజరు కాకపోవడంతో అవి కాస్తా ముందుకు సాగడం లేదని తెలుస్తోంది. దీంతో తాజా విచారణలో మచిలీపట్నం కోర్టు పేర్నినానికి అరెస్టు వారెంట్ జారీ చేసి రప్పించాలని నిర్ణయించింది. ఈ మేరకు కోర్టు ఆదేశాలతో పోలీసులు ఆయన్ను తదుపరి విచారణకు హాజరు పర్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే తనపై నమోదైన కేసుల్లో కాకుండా తాను సాక్షిగా ఉన్న కేసులో పేర్నినానిపై ఇలా వారెంట్ జారీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## యుద్ధం తథ్యం

(1వపేజీ తరువాయి)నిలిపివేత, ఇరు దేశాల మధ్య గగనతలం మూసివేత.. తదితర చర్యలతో పాకిస్థాన్ ఇప్పుడు ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. సింధూ నదీ జలాల పంపిణీ నిలిపివేతను పున: సమీక్షించుకోవాలని ఇప్పటికే భారత్‌కు పాకిస్థాన్ 4సార్లు లేఖలు రాసింది. పాకిస్థాన్ లో నీటి సంక్షోభం తలెత్తుతోందని లేఖలో పేర్కొంది. అయితే పాకిస్థాన్ రాసిన లేఖలను భారత్ పట్టించుకోలేదు. పాక్ ఆక్రమిత కాశ్మీర్(పీఓకే) ను అప్పగిస్తేనే నీటిని విడుదల చేస్తామని తేల్చేసింది. తాజాగా ఇదే విషయంపై పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ నాయకుడు బిలావల్ బుట్టో జర్దారీ కీలక వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్‌లో భారత్ ఒప్పందాలకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఇరు దేశాల మధ్య ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించుకోవాలని సూచనలు చేశారు. ఇటీవల జర్మనీ బ్రాడ్ కాస్ట్ కు డీడబ్ల్యూ ఉర్దూ అనే ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పాకిస్థాన్ లోని పీపుల్స్ పార్టీ నాయకుడు బిలావల్ బుట్టో జర్దారీ షాకింగ్ కామెంట్స్ చేశారు. పాకిస్థాన్‌కు భారత్ నీటిని నిలిపివేయడంపై మండిపడ్డారు. ఇలానే కొనసాగిస్తే మరోసారి యుద్ధం జరగక తప్పదని బుట్టో వార్నింగ్ ఇచ్చారు. భారత్ కు నాలుగు లేఖలు రాసినా పట్టించుకోవడం లేదని.. భారత్ వైఖరి ఇలానే కొనసాగితే యుద్ధం తప్ప మరో గత్యంతరం లేదని తేల్చారు. అయితే పాకిస్థాన్ యుద్ధాన్ని కోరుకోవడం లేదని కానీ దేశ భద్రత, నీటి హక్కులపై పాక్ ఎక్కడివరకైనా వెళ్తుందని కీలక వ్యాఖ్యలు చేశారు భుట్టో.

## హరీష్ రావుకు అస్వస్థత.. ఆస్పత్రిలో చేరిక..

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** మాజీ మంత్రి హరీష్ రావు అస్వస్థతకు గురయ్యారు. అనారోగ్యం కారణంగా బేగంపేట సన్ షైన్ కిమ్స్ ఆసుపత్రిలో చేరారు. వైరల్ ఫీవర్ వలన ఆయన ఆసుపత్రిలో చేరినట్లు సమాచారం. కేటీఆర్ ఏసీబీ విచారణ నేపథ్యంలో హరీష్ ఉదయం నుంచి సాయంత్రం వరకు తెలంగాణ భవన్‌లోనే ఉన్నారు. అక్కడే అనారోగ్యం కారణంగా అస్వస్థతకు గురైనట్లు తెలుస్తోంది. దీంతో ఆయన్ని ఆస్పత్రికి తీసుకెళ్లారు.

## ముందే ఎన్నికలు!

(1వపేజీ తరువాయి)సిక్కిం, హరియాణ, జార్కండ్, మహారాష్ట్ర ఉన్నాయి. ఈ 16 రాష్ట్రాలకు 2029 పార్లమెంటు ఎన్నికలతో కలిపి జమిలి ఎన్నికలు నిర్వహించే ఆలోచన చేస్తున్నారు. దీంతో.. ఇదే జరిగితే రాజకీయంగా ఎన్నికలు ఎవరికి కలిసి వస్తాయనే అంచనాలు మొదలయ్యాయి.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి హైకోర్టులో చుక్కెదురు

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తనపై నమోదైన బెదిరింపుల కేసును కొట్టివేయాలని కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం తిరస్కరించింది. ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. కమలాపురం మండలం వంగపల్లి గ్రామంలో గ్రానైట్ వ్యాపారి మనోజ్ ఒక క్వారీని నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తమను రూ.50 లక్షలు ఇవ్వాలంటూ బెదిరించారని మనోజ్ భార్య ఉమాదేవి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా హన్మకొండ జిల్లా సుబేదారి పోలీసులు పాడి కౌశిక్‌రెడ్డిపై కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో తనపై నమోదైన ఈ కేసును కొట్టివేయాలని అభ్యర్థిస్తూ కౌశిక్‌రెడ్డి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. సోమవారం ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం, ఆయన అభ్యర్థనను తోసిపుచ్చింది. హైకోర్టు తాజా ఉత్తర్వులతో బెదిరింపుల కేసుకు సంబంధించి తదుపరి దర్యాప్తు కొనసాగనుంది.

## జైలు నుండి కొమ్మినేని విడుదల..!

**గుంటూరు-నవభూమిబ్యూరో:** అమరావతిని వేశ్యల రాజధానిగా అభివర్ణిస్తూ సాగిన సాక్షి టీవీ డిబేట్ నిర్వహించిన వ్యవహారంలో అరెస్టైన సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావుకు ఎట్టకేలకు విముక్తి లభించింది. ఈ కేసులో అరెస్టు అయి రిమాండ్ పై ఉన్న ఆయన్ను విడుదల చేయాలంటూ గత వారమే సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చినా సాంకేతిక కారణాలతో విడుదల ఆలస్యమైంది. దీంతో ఇవాళ సాయంత్రం ఆయన్ను గుంటూరు జైలు నుంచి విడుదల చేసారు.

అమరావతిపై వ్యాఖ్యల వ్యవహారంలో మరో జర్నలిస్ట్ కృష్ణంరాజును ఏ1గా చేర్చిన పోలీసులు, డిబేట్ నిర్వహిస్తూ ఆయన్ను అడ్డుకోలేదన్న కారణం చూపుతూ కొమ్మినేని శ్రీనివాసరావును ఏ2గా చేర్చారు. ఈ కేసులో మంగళగిరి కోర్టు రిమాండ్ విధించడంతో గుంటురీరు జైలుకు ఆయన్ను తరలించారు. అయితే ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన కొమ్మినేనికి ఊరట లభించింది. డిబేట్ నిర్వహించారన్న కారణంతో కొమ్మినేనిని అరెస్టు చేయడం సరికాదని సుప్రీంకోర్టు తేల్చిచెప్పేసింది. కొమ్మినేని శ్రీనివాసరావును తక్షణం విడుదల చేయాలంటూ ఏపీ పోలీసుల్ని సుప్రీంకోర్టు గత శుక్రవారం ఆదేశించింది. అయితే కోర్టు ఉత్తర్వులు అందేసరికి శనివారం కావడం, ఆదివారం సెలవు రోజు కావడంతో కొమ్మినేనిని జైలు నుంచి విడుదల చేయడం సాధ్యం కాలేదు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3 హైదరాబాద్ మంగళవారం 17 జూన్ 2025

## రూపానీ మృతదేహం గుర్తింపు..



**అహ్మదాబాద్ - నవభూమి:** అహ్మదాబాద్‌లో ఇటీవల జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదంలో డీఎన్ఏ పరీక్ష ద్వారా గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీతో సహా 47 మంది మృతుల వివరాలను గుర్తించినట్టు వైద్యాధికారులు ఆదివారం తెలిపారు. ఇందులో రూపానీ సహా 24 మంది మృతదేహాలను వారి కుటుంబాలకు అప్పగించినట్టు చెప్పా రు. ఇప్పటివరకు గుర్తించిన మృతుల్లో గుజరాత్, రాజస్థాన్‌కు చెందిన వారు ఎక్కువగా ఉన్నారని అదనపు సివిల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాజేశ్ పటేల్ విలేకరులకు వెల్లడించారు. రూపానీ అంత్యక్రియలను రాజ్‌కోట్‌లో నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్టు గుజరాత్ ఆరోగ్య శాఖ మంత్రి రిషికేశ్ పటేల్ తెలిపారు.

కూలిన విమానానికి మా కంపెనీ మెయింటెనెన్స్ చేయలేదు: తుర్కియే

కూలిన బోయింగ్ 787-8 ప్రయాణికుల విమానాలకు టర్కిష్ టెక్నిక్ కంపెనీ మెయింటెనెన్స్ చేసినట్లు వచ్చిన వార్తలు తప్పు అని తుర్కియే ప్రభుత్వం ప్రకటించింది. తుర్కియే-భారత్ మధ్య సంబంధాలపై ప్రజాభిప్రాయాన్ని తారుమారు చేసే లక్ష్యంతోనే ఇదంతా జరుగుతున్నదని తెలిపింది. తమ ఒప్పందం పరిధిలోకి బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ రాదని పేర్కొంది.ఒకరిది అదృష్టం.. మరొకరిది దురదృష్టం ఎయిరిండియా విమాన ప్రమాదం ఒకే కుటుంబానికి ఓ వైపు సంతోషాన్ని పంచి, మరోవైపు విషాదాన్ని మిగిల్చింది. 11ఏ సీట్లో కూర్చున్న విశ్వాస్ కుమార్ రమేశ్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు

## మౌలిక వసతుల వృద్ధితో అభివృద్ధికి కొత్త పుంతలు

దేశ ఆర్థిక పురోగతికి మార్గం మౌలిక వసతులే. రవాణా, రైల్వేలు, మెట్రో, విమానాశ్రయాలు, రహదారులు... ఇలా ప్రతి రంగానికీ వ్యాపించి, గ్రామాలను పట్టణాలకు అనుసంధానిస్తూ, అభివృద్ధికి ఇంధనమవుతున్న మౌలిక ప్రణాళికలు భారత్ భవిష్యత్‌ను మలుస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రాజెక్టులు, పథకాలతో దేశ వ్యాప్తంగా మౌలిక వసతుల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయి.

దేశ ప్రగతి మౌలిక సదుపాయాల వృద్ధిపై ఆధారపడి ఉంటుంది. పౌరులకు అవసరమైన సేవలు అందించడం వీటితో సాధ్యపడుతుంది. మౌలిక సదుపాయాల కల్పన ఒక్క రోజులో జరిగే పని కాదు. దీర్ఘకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలతో ప్రభుత్వాలు పనిచేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియలో ఇతర దేశాలపై ఆధారపడకుండా, స్వయం సమృద్ధితో దేశీయంగా సాంకేతికతను అభివృద్ధి చేసుకుంటూ, అవసరమైన మౌలిక వసతులను అభివృద్ధి చేసుకోవడం ఎంతో అవసరం. మన దేశం అంతర్జాతీయ అగ్రశ్రేణి ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందడంలో ఈ వసతులదే కీలక భూమిక. దీనిని గుర్తించిన నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం దార్శనిక దృక్పథంతో పనిచేస్తూ మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యతను కల్పించింది. వీటి కల్పనలో స్థిరమైన వృద్ధిని కొనసాగించడం, జాప్యాన్ని నివారిస్తూ సకాలంలో ప్రాజెక్టులను పూర్తిచేయడం మరొక కీలక అంశం. ఈ రెండింటినీ సమన్వయం చేస్తూ పనిచేస్తేనే నిర్ధారిత లక్ష్యాలను చేరుకోగలం. దేశానికి పట్టుకొమ్మలైన గ్రామాలను పట్టణాలతో అనుసంధానించే ప్రక్రియలో భాగంగా గ్రామీణ రహదారుల నిర్మాణం గత 11 సంవత్సరాలలో వేగం పుంజుకోవడం శుభపరిణామం. దేశంలో దాదాపుగా 99 శాతం గ్రామాలను అనుసంధానించే కార్యక్రమం పూర్తిచేశారు. రైల్వే లైన్ల డబ్లింగ్, రైలు మార్గాల విద్యుదీకరణ, మేక్ ఇన్ ఇండియాలో భాగంగా దేశంలో తొలిసారిగా వందేభారత్ ఎక్స్‌ప్రెస్ స్వదేశీ సెమీ, హై స్పీడ్ రైళ్ల పరుగులు తీయడం నిర్ధారిత లక్ష్యాన్ని చేరుకోవడానికి నిదర్శనం. అందుబాటు వ్యయంతో ప్రజలకు విమాన ప్రయాణ స్వప్నాన్ని సాకారం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం పనిచేసింది. గత దశాబ్ద కాలంలో 85 విమానాశ్రాయాల నిర్మాణాన్ని పూర్తి చేశారు. వీటితో పాటు 73 విమానాశ్రయాలు, 13 హెలిపోర్టులు, 2 జల విమానాశ్రయాలను ఉడాన్ పథకంతో అనుసంధానించారు. పెద్ద నగరాలకు పరిమితమైన మెట్రో రైలు సౌకర్యాన్ని గత పదేళ్లలో 23 నగరాలకు చేరువ చేశారు. రవాణా వ్యయాన్ని తగిస్తూ అంతర్జాతీయ వాణిజ్యానికి చేయూతనిస్తూ అంకుర సంస్థలు, వ్యాపారులు, రైతులకు నూతన అవకాశాలను చేరువ చేయడానికి కృషి చేస్తున్నారు. పీఎం గతిశక్తి జాతీయ బృహత్ ప్రణాళిక(ఎన్ఎంపీ)లో భాగంగా వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలతో సమగ్ర, సమీకృత ప్రణాళిక రూపొందించే దిశగా ఒక ప్రగతిశీల విధానంగా దీనిని తీర్చిదిద్దారు. 2014 నుంచి 2024 మధ్య రోడ్డు రవాణా, జాతీయ రహదారుల బడ్జెట్ 570 శాతం పెరిగింది. అంతర్జాతీయ ప్రమాణాలతో 400 వందే భారత్ రైళ్ల తయారీ లక్ష్యంలో భాగంగా ప్రస్తుతం 136 రైళ్లు ప్రజలకు వేగవంతమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తున్నాయి. అలాగే రోజువారీ జాతీయ రహదారుల సగటు నిర్మాణ వేగం 2025లో 34 కిలోమీటర్లకు చేరింది. రైలు ప్రయాణ మరణాల తగ్గింపు లక్ష్యంగా 2024 నుంచి రైల్వే బడ్జెట్‌ను 9 రెట్లు పెంచారు. 2014లో 248 కిలోమీటర్లకు పరిమితమైన మెట్రో సౌకర్యాన్ని 2025 నాటికి 1013 కిలోమీటర్లకు కేంద్ర ప్రభుత్వం విస్తరించింది. గడచిన ఐదేళ్లలో 3600 కిలోమీటర్ల మేర హై స్పీడ్ కారిడార్లను నిర్మించారు. అమృత్, అమృత్ 2.0 పథకాలలో భాగంగా 6,933 పట్టణాభివృద్ధి ప్రాజెక్టులను పూర్తిచేశారు. 2014 నుంచి గ్రామీణ ప్రాంతాలలో 3.96 లక్షల కిలోమీటర్ల రహదారులను నిర్మించారు. జాతీయ రహదారుల నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. 2020%-%21లో రోజువారి సగటున 37 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణం చేస్తూ సరికొత్త రికార్డు లిఖించారు. ఢిల్లీ%-%వడోదర ఎక్స్‌ప్రెస్ వేలో 2.5 కిలోమీటర్ల పొడవైన 4 వరుసల కాంక్రీట్ పేవ్‌మెంట్‌ని కేవలం 24 గంటల్లో పూర్తిచేశారు. ప్రపంచంలో అత్యంత ఎత్తయిన చీనాబ్ రైల్వే వంతెనను ఇటీవల ప్రారంభించారు. పదివేల అడుగుల ఎత్తున ప్రపంచంలోనే అత్యంత పొడవైన హైవే సొరంగం అటల్ టన్నెల్ నిర్మాణం దేశానికే గర్వకారణం.

అభివృద్ధికి దారితీసే రోడ్లు:2014 నుంచి ఇప్పటివరకు 3.96 లక్షల కిలోమీటర్ల గ్రామీణ రహదారుల నిర్మాణం జరిగింది. ప్రతి గ్రామాన్ని జాతీయ, రాష్ట్ర హైవేలకు అనుసంధానించే లక్ష్యంతో 'ప్రధాన్‌మంత్రీ గ్రామీణ సడక్ యోజన' అభివృద్ధి చెందింది. అంతేకాదు, 2020%-%21లో రోజు సగటున 37 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణం జరగడం గర్వకారణం.

**వేగవంతమైన రైలు ప్రయాణం**

రైల్వే రంగంలో 9 రెట్లు బడ్జెట్ పెంపు, 400 వందే భారత్ రైళ్ల నిర్మాణ లక్ష్యం, 136 ఇప్పటికే సేవలందిస్తున్న రైళ్లు దేశంలో వేగవంతమైన రవాణా సంస్కృతికి బీజం వేశాయి. 3600 కిలోమీటర్ల హైస్పీడ్ కారిడార్లు పూర్తికావడం, చీనాబ్ వంతెన వంటి ఘన నిర్మాణాలు భారత్ ఇంజినీరింగ్ సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటుతున్నాయి.

**మెట్రో విస్తరణ - పట్టణాలకు ఊపిరి**

2014లో 248 కిలోమీటర్లపైనే పరిమితమైన మెట్రో సేవలు 2025 నాటికి 1013 కిలోమీటర్లకు విస్తరించబడ్డాయి. 23 నగరాల్లో మెట్రో సేవలు అందుబాటులోకి రావడం వల్ల పర్యావరణానికి కలిగే మేలు, రవాణా సమయంలో తగ్గుదల, అభివృద్ధికి దోహదం కలుగుతున్నాయి."ఉడాన్" పథకం ద్వారా గత 10 ఏళ్లలో 85 విమానాశ్రయాలు అభివృద్ధి చేయబడ్డాయి. 73 కొత్త విమానాశ్రయాలు, 13 హెలిపోర్టులు, 2 జల విమానాశ్రయాలు దేశీయ ప్రయాణీకులకు కొత్త అవకాశాలను తెచ్చాయి. గతంలో విమానం కలగానే ఉండే సామాన్యులకూ ఇప్పుడు అది వాస్తవం అవుతోంది.అమృత్ మరియు అమృత్ 2.0 ద్వారా 6,933 పట్టణాభివృద్ధి ప్రాజెక్టులు పూర్తయ్యాయి. మరోవైపు, పీఎం గతిశక్తి జాతీయ మాస్టర్‌ప్లాన్‌లో భాగంగా మల్టీ-మోడల్ కనెక్టివిటీకి వ్యూహాత్మక ప్రణాళికలు రూపొందించబడ్డాయి. ఒక్కో మంత్రిత్వ శాఖ, విభాగం సమన్వయంతో దేశం లోపలే అన్ని వనరులు వినియోగించుకుని లక్ష్యాలను చేరుకునే దిశగా పనిచేస్తోంది.

**భవిష్యత్ మౌలిక నిర్మాణాలకు వ్యూహాత్మక దిశ**

భారతదేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలంటే, వాణిజ్య కేంద్రాలు, ఎక్స్‌ప్రెస్‌వేలు, పోర్టులు, ఎయిర్ కారిడార్లు అత్యవసరం. కేవలం నగరాలే కాదు, తిరుపతి-శిల్పారం, యమునా ఎక్స్‌ప్రెస్‌వే, చెన్నై-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌ల వంటి ప్రాంతీయ అభివృద్ధి ప్రణాళికలకూ మౌలిక వసతులే బలం.

# చట్టాలు ఉన్నా చలనం లేని సమాజం

## చదివించి, పెంచి.. చివరికి అణచివేతే!



పిల్లలను కని, పెంచి, జీవితం మొత్తం వారి కోసం త్యాగాలు చేసిన తల్లిదండ్రులు... వృద్ధాప్యంలో అదే పిల్లల చేతిలో అవమానాలు, వేధింపులు ఎదుర్కొంటున్నారు. చట్టాలు ఉన్నా, సంస్కృతి చెప్పినా... వాస్తవంలో వృద్ధులు నిర్లక్ష్యం, దౌర్జన్యం, హింసకు గురవుతున్నారు. ఇది కేవలం ఒకటిదగ్గరే కాదు దేశవ్యాప్తంగా కనిపిస్తున్న అప్రతిష్ఠకర చిత్రమిది.

పిల్లలను కని, పెంచి వారు ప్రయోజకులుగా ఎదగడానికి సర్వశక్తులు ధారపోసిన తల్లిదండ్రులను జీవిత చరమాంకంలో ఆ పిల్లలే వారిని అవమానిస్తూ, నిత్యం వేధింపులకు గురిచేస్తున్నారు. ఇది అత్యంత బాధాకరం. ఈ వేధింపులకు కులం, మతం, ధనిక, బీద తేడా లేదు. అన్ని వర్గాల వయోధికులూ వేధింపులకు గురవుతున్నారు. వయోధికులు ప్రధానంగా తమ పిల్లల నుంచే కాక, సేవకులు, ఇరుగు పొరుగు, ఇతరుల నుంచి నిత్యం వేధింపులను ఎదుర్కొంటున్నారు. కొందరు పిల్లలు జీవితాల్లో స్థిరపడిన తర్వాత తల్లిదండ్రుల యోగక్షేమాలపట్ల ఆసక్తి కనబరచడం లేదు. దీంతో తల్లిదండ్రుల పోషణ బాధ్యతను అనవసరపు ఖర్చుగా భావిస్తున్నారు. తల్లిదండ్రులను కనీసం ఫోన్లో కూడా పలకరించడం లేదు. మరికొందరు తమ తల్లిదండ్రులను సూటిపోటి మాటలతో దూషిస్తున్నారు. వారిని కించపరచడం, వేళకు భోజన సదుపాయాలు కల్పించకుండా పస్తులుంచడం, వారి వైద్య చికిత్సల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వంటి చేష్టలతో కన్నవారిని వేధిస్తున్నారు. ఆస్తులను తమ పేర రాయాలని తల్లిదండ్రులను వేధిస్తూ శారీరకంగా హింసలకు గురిచేస్తున్నారు. తాము కోరుకున్న ఆస్తులు రాసివ్వలేదని.. తల్లిదండ్రులు చనిపోతే వారి అంత్యక్రియల్లో కూడా పాల్గొనని పిల్లలు ఉన్నారు. వయోధికులు తమ సంపాదనలో కొంత భాగాన్ని తమ కనీస అవసరాలకు ఖర్చు చేసుకోడానికి కూడా పిల్లల నుంచి అవరోధాలను ఎదుర్కొంటున్నారు! రాష్ట్రవ్యాప్తంగా మేము సేకరించిన సమాచారం ప్రకారం వయోధికులపై వేధింపుల్లో 35 శాతం ఆస్తుల కోసం, 30 శాతం పోషణ కోసం, 25 శాతం వైద్య చికిత్సల కోసం, 10 శాతం ఇతర కారణాల వల్ల జరుగుతున్నట్లు తెలుస్తోంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రతి భారతీయుడికి గౌరవప్రదంగా జీవించే హక్కును కల్పించింది. అలాగే 'తల్లిదండ్రులు, వయోధికుల పోషణ, సంక్షేమ చట్టం%-%2007' ప్రతి వయోధికుడికి పోషణ, రక్షణ, వైద్య సేవలు, చికిత్సల విషయంలో అండగా ఉన్నది. వయోధికులు గౌరవప్రదంగా జీవించాలని దేశంలోని చట్టాలు చెబుతున్నాయి. మన వేదాలు, ఉపనిషత్తులు, దర్శన గ్రంథాలు, సనాతన ధర్మం అన్నీ కూడా పిల్లలకు తల్లిదండ్రులే తొలి దైవాలని ఘోషిస్తున్నాయి. అయినా వయోధికులపై వేధింపులు ఆగడం లేదు. కారణం.. చట్టాలను అమలు చేసే ప్రభుత్వ యంత్రాంగానికి, దానికి దిశానిర్దేశం చేసే పాలకులకు వయోధికుల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి లేకపోవడం.

దేశంలోని ప్రజాప్రతినిధుల్లో వయోధికులు చాలామంది ఉన్నారు. అయినా వారికి దేశంలోని సాటి వయోధికుల సంక్షేమం పట్ల తగిన శ్రద్ధ లేదనేది వాస్తవం. దీనికి ఉదాహరణలు అనేకం. వయోధికుల సంక్షేమం కోసం 'వయోధికుల సంక్షేమ చట్టం%-%2007'ను తెచ్చినా ఆ చట్టం పట్ల ప్రజలకు కనీస అవగాహన కల్పించడానికి ఎవరూ కృషి చేయడం లేదు. ఒకవేళ ఈ? చట్టంలోని అంశాలేవైనా వయోధికుల ప్రయోజనాలకు అవరోధంగా ఉన్నాయని వయోధికుల సంఘాలు విజ్ఞప్తి చేస్తే వాటిని సవరించేందుకు కూడా కేంద్రం 'సవరణ బిల్లు 2019'ను ప్రకటించింది. కానీ ఎంపీల ఉదాసీనత కారణంగా ఇప్పటివరకూ ఆ సవరణ బిల్లు పార్లమెంట్‌లో చర్చకు రాలేదు. వయోధికులపై వేధింపులను నిరోధించుటకు ఐక్యరాజ్యసమితి 2011 డిసెంబర్ 19న నాటి జనరల్ బాడీ సమావేశంలో ఓ తీర్మానం చేసింది. ప్రతి సంవత్సరం జూన్ 15ను 'ప్రపంచ వయోధికుల వేధింపుల అవగాహన రోజు'గా పరిగణించాలని తెలిపింది. ఆ సందర్భంగా సభ్య దేశాలు సభలు, సమావేశాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి, వేధింపుల నివారణకు కృషి చేయాలని ఐరాస పిలుపునిచ్చింది. దేశవ్యాప్తంగా వయోధికులపై నానాటికీ వేధింపులు పెరిగిపోతున్నా.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం 'ప్రపంచ వయోధికుల వేధింపుల అవగాహన రోజు'న కూడా ఈ సమస్యపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆసక్తి చూపడం లేదు. అందుకు సంబంధించిన సమావేశాలను నిర్వహించడం లేదు. ఈ తరుణంలో 'తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్' తల్లిదండ్రులు, వయోధికుల పోషణ, సంక్షేమ చట్టంలో 2007లోని ముఖ్యాంశాలను సూచించే బోర్డులను రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలు, మండల కార్యాలయాలు, పోలీసు స్టేషన్లు, డివిజన్, జిల్లా కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసే బృహత్తర కార్యక్రమాన్ని 2025 మార్చి నుంచి చేపట్టింది.

# అమెరికా ఉచ్చు -మోదీ దౌత్యానికి ఎదురుదెబ్బలు



భారత్ చుట్టూ అమెరికా వ్యూహాలు కరాళ నృత్యం చేస్తున్న వేళ, ఆపరేషన్ సిందూర్ అంటూ మోదీ ర్యాలీల్లో శబ్దాలు పెంచినా, అంతర్జాతీయ వేదికలపై భారత్ స్వరం మౌనంగానే మారుతున్నదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఆపరేషన్ సిందూర్‌ను దేశభక్తి పటాకాగా ఎగురవేస్తున్న మోదీ సర్కారు, ఆపద సన్నివేశాల్లో మాత్రం అంతర్జాతీయ పటాలపై మౌనం వహించడం దేశ దౌత్యంపై అనుమానాలు మేల్కొలిపేస్తున్నది.మోదీ వేదికలపై శబ్దమిస్తే సరిపోదు ప్రపంచానికి మన స్వరాన్ని వినిపించే నాయకత్వం ఇప్పుడు మౌనంగా మారిపోయిందన్న అసంతృప్తి భారత రాజకీయ వర్గాలను కుదిపేస్తున్నది.

అంతర్జాతీయంగా ప్రభావాన్ని కోల్పోతున్న భారత నేతృత్వం, అమెరికా వ్యూహాల్లో చిక్కుకు పోతున్నదన్న సంకేతాలు స్పష్టమవుతున్నాయి ముఖ్యంగా ట్రంప్ పాలన రెండవ విడత ప్రారంభమైన తర్వాత.విదేశాల్లో పాకిస్థాన్ సైనికాధికారులకు గౌరవం, భారత్ నేతలకు బహిరంగ విమర్శలు ఇంత జరుగుతున్నా మోదీ ప్రభుత్వం మౌనంగా ఉండడం దేశ ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నది.ఆర్థికంగా ఎదుగుతున్న భారత్‌ను నియంత్రించాలన్న అమెరికా ప్రయత్నాలు, మోదీ సర్కారును సవాలుగా నిలబెడుతున్నాయి %-% దీనికి ఊతమిచ్చే ఉదాహరణలు రోజు రోజుకీ పెరుగుతున్నాయి.ఆపరేషన్ సిందూర్ గురించి ప్రధాని మోదీ ఎన్నికల ర్యాలీల్లో పుంఖానుపుంఖాలుగా ప్రసంగిస్తున్నప్పటికీ, అందుకు భిన్నంగా ప్రపంచవ్యాప్తంగా ఆయన ప్రభ తగ్గిపోతున్న సూచనలే అంతకంతకు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ విషయంలో అంతర్జాతీయంగా భారత్ వాణిని వినిపించేందుకు, మన వైఖరిని తెలియజేసేందుకు ఆయన స్వరం సరిపోలేదు. ఒక్కరినే కాదు, అనేక సిద్ధాంతాలు, సమాజాలను భారత స్వరం ప్రతిబింబించాలని మోదీ చాలా ఆలస్యంగానైనా గుర్తించారు. అందుకే, అఖిలపక్షం ఎంపీల బృందంలో విభిన్న వర్గాలు హిందువులు, క్రైస్తవులు, ముస్లింలు, కాంగ్రెస్‌వారు, మార్క్సిస్టు, ద్రవిడవర్గాల ప్రతినిధులను ఎంపిక చేశారు. ఈ వాస్తవాన్ని మోదీ పరిగణనలోకి తీసుకోవడమే గత పదకొండేండ్లలో ఆయన ప్రభ తగ్గిందని చెప్పేందుకు తార్కాణం. మొన్నటివరకు ప్రతిపక్షాలను చిన్నచూపు చూసిన మోదీ ఇప్పుడు అఖిలపక్ష బృందాన్ని సాదరంగా స్వాగతించి, సత్కరించాల్సి వచ్చింది. అయితే, ఈ క్రమంలో మింగుడు పడని అంశం ఏమిటంటే.. సైనిక కార్యకలాపాల నేపథ్యంలో భారత వ్యూహాత్మక దుర్బలత్వాలు ప్రపంచానికి బహిర్గతమయ్యాయి.డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టడాన్ని బహిరంగంగా స్వాగతించిన అతికొద్ది ప్రధాన దేశాల్లో భారత్ కూడా ఒకటి. అయితే, ట్రంప్ 2.0లో ఐదు నెలలు కూడా గడవకముందే ఇరుదేశాల మధ్య ఉన్న ఈ సద్భావన వాతావరణం సన్నగిల్లుతున్నట్టు సంకేతాలు వెలువడుతున్నాయి. అమెరికా ఎన్నికల్లో ట్రంప్‌నకు బలంగా మద్దతిచ్చిన పలువురు భారత సంతతివారు తాము తప్పు చేశామా? అని ఇప్పుడు పునరాలోచనలో పడ్డారు.అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ గెలుపొందినప్పుడు ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు ఆందోళన చెందాయి. వాణిజ్యపరంగా ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తలెత్తవచ్చని కానీ, వ్యూహాత్మక చర్చల ద్వారా దాన్ని అధిగమించవచ్చని భారత్ కూడా భావించింది. రష్యా పట్ల ట్రంప్ ఆచరణాత్మక వైఖరి, ఇజ్రాయెల్-హమాస్ మధ్య శాంతి కోసం ప్రయత్నించడం, గ్లోబల్ పవర్‌గా ఎదుగుతున్న భారత్ పట్ల ఆయన సానుకూల దృక్పథంతో ఉండటాన్ని చాలామంది భారతీయులు ప్రశంసించారు. ట్రంప్ హయాంలో ఇండియా-అమెరికా బంధం మరింత బలపడాలని కూడా ఆకాంక్షించారు. ఈ మేరకు వాల్ స్ట్రీట్ జర్నల్‌కు రాసిన వ్యాసంలో బార్డ్ కాలేజిలో విదేశాంగ విధానం విభాగం ప్రొఫెసర్ వాల్టర్ రస్సెల్ మీడ్ తన అభిప్రాయాలను పంచుకున్నారు. అయితే, అందుకు విరుద్ధంగా ట్రంప్ 2.0లో దౌత్యపరంగా అసంతృప్తిని రేకెత్తించిన వరుస చర్యలతో భారతదేశం దిగ్భ్రాంతికి గురైంది. ట్రంప్ రెండవ విడత పాలన ప్రారంభంలో భారతీయ పౌరుల బహిష్కరణలను మీడ్ ఎత్తిచూపారు. ట్రంప్ పాలన మొదటి పర్యాయంలో దాదాపు 6 వేల మంది భారతీయులను అమెరికా నుంచి బహిష్కరించారు. కానీ, ఈసారి అక్రమ వలసదారుల పేరిట బహిష్కరణకు గురైనవారిని సంకెళ్లు వేసి మరీ సైనిక విమానంలో స్వదేశానికి తరలించారని వాల్టర్ గుర్తుచేశారు. దీనిపై భారత్‌లో రాజకీయ దుమారం చెలరేగింది.2025 మే 27న ఓ విద్యార్థి వీసా ఇంటర్వ్యూ షెడ్యూల్‌ను విదేశాంగ శాఖ అకస్మాత్తుగా నిలిపివేయడంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఐఫోన్ల ఉత్పత్తిని చైనా నుంచి భారతదేశానికి తరలించాలనే యాపిల్ కంపెనీ ప్రణాళికలపై ట్రంప్ బహిరంగ విమర్శలను కూడా మీడ్ ఉదహరించారు. భారత్ ప్రాముఖ్యతను అమెరికా తగ్గించివేస్తున్నదనే భావనను ఇది మరింతగా పెంచింది. పహల్గాంలో ఉగ్రవాద దాడి, అనంతరం భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలపై ట్రంప్ సర్కార్ ప్రతిస్పందన భారత్‌లో అసంతృప్తిని రేకెత్తించింది. 'రాడికల్ జిహాదిస్ట్ ఉగ్రవాదానికి పాకిస్తాన్ ప్రధాన మద్దతుదారు. ఉగ్రవాదులకు ఆ దేశం నిధులు కూడా సమకూరుస్తున్నది. ఉద్రిక్తతల విషయంలో రెండు వైపులా శాంతించాలనే ప్రకటనల కంటే అమెరికా నుంచి భారతీయులు ఎక్కువ ఆశించారు' అని ప్రొఫెసర్ వాల్టర్ తన వ్యాసంలో రాశారు. కాల్పుల విరమణ కోసం మధ్యవర్తిత్వం వహించానని ట్రంప్ పదేపదే పేర్కొనడం, క్రెడిట్ కోసం పాకులాడటం ఈ పరిస్థితిని మరింత దిగజార్చింది. ఇంకా చెప్పాలంటే, ఇది భారత ప్రభుత్వాన్ని ఇరకాటంలోకి నెట్టివేసింది.భారత్‌ను అమెరికా చూసే కోణం విషయంలో భారతీయుల్లో అసంతృప్తి ఉన్నది. పాక్ రెండవ లేదా మూడవ శ్రేణి శక్తిగా ఉన్నది. ఆర్థిక, రాజకీయ వైఫల్యాలతో ఆ దేశం ప్రపంచ వేదికపై చర్చనీయాంశమవుతున్నది. కానీ, భారత్ భిన్నపథంలో ఉన్నది. ఈ విజయాన్ని గుర్తించాలని భారతీయులు కోరుకుంటున్నారు. ముఖ్యమైన ప్రపంచ శక్తిని ట్రంప్ దూరం చేసుకోవడం మంచిది కాదని, అనవసరంగా కాళ్లల్లో కట్టెలు పెట్టడం వల్ల 'అమెరికా గ్రేట్ ఎగైన్'గా మారదని వాల్టర్ అన్నారు.మరోవైపు ఒక్కరోజు వ్యవధిలోనే అమెరికా చేతుల్లో భారత దౌత్యానికి వరుసగా ఎదురు దెబ్బలు తగిలాయి. అమెరికా ఆర్మీ డే సందర్భంగా వాషింగ్టన్ డీసీలో నిర్వహించే కార్యక్రమానికి పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్‌ను ఆహ్వానించడం అందులో ఒకటి. పహల్గామ్ ఉగ్రవాద దాడికి ముందు రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేసిన మునీర్‌ను ఆహ్వానించడం తీవ్ర ఆందోళన కలిగించే అంశం. ఉగ్రవాదంపై పోరాటంలో అమెరికాకు పాకిస్థాన్ 'గొప్ప భాగస్వామి', ఉగ్రవాదంపై పాక్ అద్భుతంగా పోరాడుతున్నదని కితాబిస్తూ, దాయాదికి అమెరికా ఆర్మీ సెంట్రల్ కమాండ్ అధిపతి మైఖేల్ కురిల్లా క్లీన్‌చిట్ ఇచ్చేశారు. ఇది భారత దౌత్యానికి తగిలిన మరో ఎదురుదెబ్బ. ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతున్నదని మోదీ ప్రభుత్వం పదేపదే చెప్తున్నది. ఇలాంటి సమయంలో పాకిస్థాన్ ఆర్మీ చీఫ్‌ను అమెరికా అతిథిగా ఆహ్వానించడం ఆందోళనకరం. భారత్‌తో అమెరికా సంబంధాలు కలిగి ఉన్నంత మాత్రాన ఇస్లామాబాద్‌తో సత్సంబంధాలు కలిగి ఉండొద్దా? అని కురిల్లా ఈ సందర్భంగా ప్రశ్నించారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో అఖిలపక్ష పార్లమెంటరీ ప్రతినిధి బృందం అమెరికాను సందర్శించిన కొన్ని రోజులకే కురిల్లా ఇలా వ్యాఖ్యానించడం గమనార్హం.మరోవైపు బంగ్లాదేశ్‌లో ఒక పెద్ద భౌగోళిక రాజకీయ మార్పు జరుగుతున్నది. 'గ్రేట్ గేమ్'గా పిలుస్తున్న దీని ప్రధాన వ్యూహకర్త అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అని తెలుస్తున్నది. బంగ్లాదేశ్‌తో ఉన్న 271 కిలోమీటర్ల సరిహద్దు సహా మయన్మార్‌లోని రఖైన్ రాష్ట్రాన్ని అరకాన్ సైన్యం నియంత్రిస్తున్నదని రక్షణ నిపుణుడు బ్రహ్మ చెల్లానీ చెప్తున్నారు. మయన్మార్‌లో ప్రతిపాదిత మానవతా కారిడార్ రోహింగ్యాలకు సహాయం చేయడానికి మాత్రమే కాదని, అమెరికా నేతృత్వంలో భౌగోళిక, రాజకీయ వ్యూహంలో భాగం కావచ్చని నిపుణులు వాదిస్తున్నారు. వాస్తవానికి ఇది రోహింగ్యాలను వ్యతిరేకించే తిరుగుబాటు సంస్థ అరకాన్ ఆర్మీ నియంత్రణలోకి వస్తుందనేది నిపుణుల వాదన. ఈ కారిడార్ అసలైన లక్ష్యం తిరుగుబాటుదారులకు సైనిక సహాయం అందించడమేనని తెలుస్తున్నది. అమెరికా నాయకత్వంలో మయన్మార్ సైన్యానికి వ్యతిరేకంగా ప్రాక్సీ యుద్ధానికి ఆజ్యం పోయడానికి ఈ కారిడార్‌ను ఉపయోగించవచ్చనే ఆందోళనలు తలెత్తుతున్నాయి. మయన్మార్‌లోని వివిధ తిరుగుబాటు గ్రూపులకు అమెరికా ఇప్పటికే దాదాపు 400 మిలియన్ డాలర్ల సాయం చేసినట్టు సమాచారం. ఈ సహాయంలో కొంత భాగం, బహుశా ఆయుధాలతో సహా మణిపూర్‌లోకి కూడా వచ్చినట్టు ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు అమెరికా చేతిలో పావుగా మారిన బంగ్లాదేశ్ మధ్యంతర ప్రభుత్వాధినేత యూనుస్ భారత్‌కు వ్యతిరేకంగా పావులు కదుపుతున్నారు. భారత్‌కు నష్టం చేకూర్చే ఈ మానవతా కారిడార్‌కు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారు. అంతేకాదు, ఈశాన్య రాష్ట్రాలతో పాటు బంగ్లాదేశ్‌కు కలిపి ఒక ప్రత్యేక అభివృద్ధి దృక్పథం అవసరమని ఇటీవల ఆయన వ్యాఖ్యానించారు.ఈ నేపథ్యంలో భారత్‌కు వ్యతిరేకంగా అమెరికా ఇలా ఎందుకు చేస్తున్నదనే ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. ఈ ప్రశ్నలకు అమెరికా ఆర్థికవేత్త జెఫ్రీ శాక్స్ సమాధానమిచ్చారు. ప్రపంచ ఆధిపత్యాన్ని సవాలు చేసేంతగా ఏ దేశం ఎదిగినా అమెరికా దాన్ని అణగదొక్కాలని చూస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఇప్పుడైనా, భవిష్యత్తులోనైనా భారత్ గ్లోబల్ పవర్‌గా ఎదిగితే, దాన్ని బలహీనపరచడానికి అమెరికా ప్రయత్నిస్తుందని ఆయన చెప్పారు. గతంలో రష్యాతో అమెరికా వ్యవహరించినట్టుగా, ఇప్పుడు చైనాతో వ్యవహరిస్తున్నట్టుగా భారత్‌తోనూ అమెరికా వ్యవహరిస్తుందని ఆయన చెప్పడం గమనార్హం. గ్లోబల్ పవర్‌గా ఎదుగుతున్న శక్తులకు భావజాలం గురించి కాదు, ఆధిపత్యం గురించి అమెరికా సవాలు విసురుతుందని ఓ ఇంటర్వ్యూలో శాక్స్ స్పష్టం చేశారు. అమెరికా విదేశాంగ విధానాన్ని చాలా కాలంగా శాక్స్ విమర్శిస్తున్నారు.

## ఫ్రిజ్‌లో ఉంచిన పువ్వులను పూజించడానికి ఉపయోగించవచ్చా..

భక్తి



పువ్వులు ఎక్కువ రోజులు తాజాగా ఉండవు. త్వరగా వాడిపోతాయి. అందుకని చాలా మంది వాటిని ఫ్రిజ్‌లో ఉంచుతారు. ఎందుకంటే, అందులో ఉంచడం వల్ల పువ్వులు ఎక్కువ రోజులు ఫ్రెష్‌గా ఉంటాయి. అయితే, అలా ఫ్రిజ్‌లో ఉంచిన పువ్వులను దేవుడిని పూజించడానికి ఉపయోగించవచ్చా? ఈ విషయంపై నిపుణులు ఏం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం..

మనం సాధారణంగా పూజ కోసం పూలను ఇంటి మొక్కల నుండి లేదా మార్కెట్ నుండి తెస్తాము. అయితే, ఈ పువ్వులను ఎంతకాలం ఉంచి పూజించాలి? అంతేకాకుండా, ఫ్రిజ్‌లో ఉంచిన పువ్వులను దేవుడిని పూజించడానికి ఉపయోగించవచ్చా? అని చ్ఛాలా మంది గందరగోళంలో ఉంటారు.

**ఉపయోగించకూడదు**

ఫ్రిజ్‌లో ఉంచిన పూలను పూజకు ఉపయోగించకూడదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే, అలాంటి పూలతో దేవుడిని పూజిస్తే ఫలితాలు ఉండవని అంటున్నారు. ఫ్రిజ్‌లో ఉంచిన పూలను కేవలం వివాహ కార్యక్రమాలకు ఉపయోగించవచ్చు కానీ పూజకు ఉపయోగించకూడదంటున్నారు.

మార్కెట్ నుండి తెచ్చిన పూలను.. ఇంట్లో తెల్లటి వస్త్రంలో ఉంచి ఆ పువ్వులపై నీళ్లు చల్లితే అవి స్వచ్ఛంగా ఉంటాయని, ఈ విధంగా ఉంచిన పువ్వులను మూడు రోజులు దేవుడి పూజకు ఉపయోగించవచ్చని సూచిస్తున్నారు.


పూజలో పువ్వులకు విశిష్ట స్థానం ఉంది. అవి స్వచ్ఛత, శుద్ధి, భక్తి?గా పరిగణించబడతాయి. అయితే, ఆధునిక జీవన శైలిలో పువ్వులు త్వరగా వాడిపోతాయని చాలామంది వాటిని ఫ్రిజ్‌లో నిల్వ చేయడం మనమూ చూస్తూనే ఉన్నాం. కానీ, ఈ పద్ధతిని పూజార్చన ప్రమాణాలతో పోల్చుకుంటే నిజంగా అది సరికాదని పండితులు చెబుతున్నారు.

ఫ్రిజ్ అంటే శీతలీకరణ. ఇది జీవక్రియను ఆపుతుంది. పువ్వులోని జీవశక్తిని కూడా ఇది హరిస్తుంది. పండితుల నమ్మకానుసారం, పూజలో ఉపయోగించే ద్రవ్యాలు 'ప్రాణవంతమైనవి' అయి ఉండాలి. ప్రాణశక్తి లేని వస్తువులు (యాంత్రికంగా నిల్వ చేయబడినవి) పూజలో నిషిద్ధమని మన ధర్మశాస్త్రాలు పేర్కొంటున్నాయి."నైవేద్యే న శీతలమ్" - అంటే, దేవునికి చల్లబడిన (ఫ్రిజ్ చేసిన) వస్తువులను సమర్పించకూడదు అన్నదే ఆత్మకథ.

## జర్మనీ నుంచి హైదరాబాద్ వస్తున్న విమానం వెనక్కి మళ్లింపు




**జర్మనీ-నవభూమి:**జర్మనీ నుంచి హైదరాబాద్‌కు బయల్దేరిన లుఫ్తానా ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానానికి బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో సుమారు రెండు గంటల ప్రయాణం అనంతరం విమానాన్ని వెనక్కి మళ్లించాల్సి వచ్చింది.
బోయింగ్ 787-9 డ్రీమ్‌లైనర్‌కు చెందిన విమానం ఆదివారం మధ్యాహ్నం 2:14 (స్థానిక కాలమానం ప్రకారం) గంటలకు జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్ ఎయిర్‌పోర్టు నుంచి హైదరాబాద్‌కు బయల్దేరింది. అర్ధరాత్రి దాటిన తర్వాత హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకోవాల్సి ఉంది. విమానం బయల్దేరిన దాదాపు రెండు గంటల తర్వాత బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు భద్రతా కారణాల దృష్ట్యా విమానాన్ని వెనక్కి మళ్లించారు. అక్కడ అన్ని భద్రతా తనిఖీల అనంతరం విమానం సోమవారం ఉదయం తిరిగి హైదరాబాద్ బయల్దేరనున్నట్లు అధికారులు తెలిపారు.



## బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు.. ఐదుగురు మహిళా కార్మికులు మృతి



**ఉత్తర ప్రదేశ్-నవభూమి** ఉత్తర ప్రదేశ్ లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. అమ్రోహాలోని బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఐదుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. శిథిలాల కింద చిక్కుకుని పలువురు గాయపడ్డారు. సోమవారం ఉదయం ఈ ఘటన చోటు చేసుకుంది. అది అక్రమంగా నిర్వహిస్తున్న బాణసంచా ఫ్యాక్టరీగా తెలిసింది. ఈ ఘటనలో ఐదుగురు మహిళా కార్మికులు ప్రాణాలు కోల్పోగా.. 12 మంది గాయపడ్డారు. పేలుడు తీవ్రత చాలా ఎక్కువగా ఉండటంతో శిథిలాలు 300 మీటర్ల దూరం వరకూ ఎగిరి పడ్డాయి. పేలుడు ధాటికి సమీపంలోని భవనాలు కూడా దెబ్బతిన్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో చాలా మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రధాని మోదీకి అరుదైన గౌరవం..

### అత్యున్నత పురస్కారంతో సత్కరించిన సైప్రస్



**న్యూఢిల్లీ-నవభూమి:**ప్రధాన మంత్రి నరేంద్ర మోదీవిదేశీ పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రస్తుతం ప్రధాని సైప్రస్ లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా మోదీకి అరుదైన గౌరవం లభించింది. ఆ దేశ అత్యున్నత పురస్కారంతో మోదీని అకడి ప్రభుత్వం సత్కరించింది. సైప్రస్ అత్యున్నత పురస్కారం 'ది గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ మకారియోస్'ని ప్రధాని అందుకున్నారు. ఈ అవార్డుతో తనను సత్కరించినందుకు సైప్రస్ ప్రభుత్వానికి ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డును ఇరు దేశాల మధ్య ఉన్న స్నేహానికి అంకితం చేస్తున్నట్లు ప్రధాని ఈ సందర్భంగా ప్రకటించారు.ఆ దేశ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలైడ్స్ ఆహ్వానం మేరకు ప్రధాని సైప్రస్ వెళ్లారు. జూన్ 15, 16 తేదీల్లో ప్రధాని అక్కడ పర్యటించనున్నారు. కాగా గడిచిన రెండు దశాబ్దాల్లో భారత ప్రధాని సైప్రస్ దేశంలో పర్యటించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈ పర్యటనలో ప్రధాని మోదీ.. సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలైడ్స్‌తో భేటీ అయ్యారు. ఇరు దేశాల ద్వైపాక్షిక అంశాలపై చర్చించారు. సైప్రస్ పర్యటన అనంతరం ప్రధాని కెనడాలో జరుగుతున్న జీ7 సదస్సుకు హాజరుకానున్నారు. అనంతరం క్రొయేషియాలో కూడా పర్యటించనున్నారు.

## బ్లాక్‌మెయిల్, అత్యాచార యత్నం కేసులో కేరళ పూజారి అరెస్టు



**బెంగళూరు - నవభూమి:**బెంగుళూరు: ఓ మహిళను బ్లాక్‌మెయిల్ చేసి, ఆమెపై అత్యాచారయత్నానికి ప్రయత్నించిన కేరళ పూజారిని కర్నాటక పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో పరారీలో ఉన్న మరో పూజారి కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. అరెస్టు చేసిన వ్యక్తిని అరుణ్‌గా గుర్తించినట్లు పోలీసులు చెప్పారు. కేరళలోని పెరింగొట్టుకుర ఆలయంలో అతను పూజారిగా చేస్తున్నారు. ఆ ఆలయంలోని ప్రధాన పూజారిగా ఉన్న ఉన్ని దామోదరన్ కోసం పోలీసులు గాలిస్తున్నారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న బాధితురాలికి.. ఆ గుడికి వెళ్లాలంటూ ఆమె మిత్రులు సలహా ఇచ్చారు. బెంగుళూరుకు చెందిన ఆ మహిళ.. ఆలయానికి చెందిన వీడియోను చూసి ఆ గుడికి వెళ్లాలని నిర్ణయించుకున్నది. ప్రత్యేక పూజలు నిర్వహిస్తే తన ఆర్థిక ఇబ్బందులు తొలిగిపోతాయని ఆమె భావించింది. పూజ చేసేందుకు ఆలయానికి వెళ్లిన సమయంలో బాధితురాలికి నిందితుడు పరిచయం అయ్యాడు. పూజారులతో సంప్రదింపులు జరిపిన తర్వాత వారిపై బాధితురాలికి నమ్మకం కలిగింది. అయితే ఆ తర్వాత వాట్సాప్ వీడియో కాల్స్ చేస్తూ ఆమెతో అసభ్యంగా ప్రవర్తించారు పూజారులు. ఆమె దయనీయ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని, చేతబడి చేస్తానని బెదిరించారు. గుడికి పిలిచి సహకరించాలని ఆమెను బెదిరించారు. అసంబద్ధమైన శృంగారం చేయాలని వాళ్లు బలవంతం చేసినట్లు ఆమె తన ఫిర్యాదులో తెలిపారు. తనకు తమిళం, కన్నడ భాషలు తెలుసు అని ఆమె పోలీసులకు చెప్పింది. పూజ చేస్తామని చెప్పి ఆ పూజారులు 24 వేలు డిమాండ్ చేశారు. ఆమె మొబైల్ నెంబర్ తీసుకున్నారు. అరుణ్, ఉన్ని దమోదరన్ పూజారులు ఆ తర్వాత ఆమెకు పదేపదే కాల్స్ చేశారు. మీ కుటుంబంపై చేతబడి చేశారని, దాన్ని పోగొట్టేందుకు పూజలు చేస్తామని ఆ మహిళను నమ్మించారు. తన ఆదేశాలు ఫాలో కావాలని ఆమెను ఆదేశించారు. నిందితుడు న్యూడ్ కాల్ చేసి.. బాధితురాలిని కూడా నగ్నంగా వీడియో కాల్ చేయాలన్నాడు. దీనికి ఆమె ఒప్పుకోలేదు. పిల్లలపై చేతబడి చేస్తానని మళ్లీ బెదిరించి, ఆమెను లొంగిపోవాలన్నాడు. ప్రత్యేక పూజల కోసం కేరళకు రావాలని పూజారి మళ్లీ బెదిరించాడు. బ్లాక్ మ్యాజిక్ భయంతో కేరళకు వెళ్లిందామె. పూజలు చేసిన తర్వాత ఆ మహిళను కారులో అడవికి తీసుకెళ్లారు. ఆమెతో శృంగారం చేసేందుకు ప్రయత్నించారు. పూజ పూర్తి అయ్యేందుకు ఇది తప్పదన్నారు. అయితే వారి నుంచి తప్పించుకున్న ఆ మహిళ.. బెంగుళూరులోని బెల్లాండుర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ కేసులో విచారణ కొనసాగుతున్నట్లు పోలీసులు చెప్పారు.

## నిలకడగానే సోనియా గాంధీ ఆరోగ్యం



**న్యూఢిల్లీ-నవభూమి:**కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. ఉదర సంబంధిత సమస్యలతో ఢిల్లీలోని సర్ గంగారం దవాఖానలో చేరారు. ప్రస్తుతం సోనియా ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు ఆసుపత్రి చైర్మన్ అజయ్ స్వరూప్ తెలిపారు. కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. ఉదర సంబంధిత సమస్యలతో ఢిల్లీలోని సర్ గంగారం దవాఖానలో చేరారు. ప్రస్తుతం సోనియా ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు ఆసుపత్రి చైర్మన్ అజయ్ స్వరూప్ తెలిపారు. గ్యాస్ట్రోఎంటరాలజీ వైద్యులు సోనియాని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. కాగా, ఉదర సంబంధిత సమస్యలతో సోనియా గాంధీ ఆదివారం రాత్రి ఢిల్లీలోని ఆసుపత్రిలో చేరారు. ఈ 9వ తేదీన ఇదే ఆస్పత్రిలో సోనియా వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

# ఇజ్రాయెల్ భీకర దాడులతో భయంలో సుప్రీం లీడర్



**న్యూఢిల్లీ-నవభూమి:**ఇరాన్ సైనిక స్థావరాలు, చమురు క్షేత్రాలు, అణుశుద్ధి కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ తీవ్ర స్థాయిలో దాడులు చేస్తోంది. ఈ దాడులతో టెహ్రాన్‌లోని పలు కీలక ప్రాంతాలు తీవ్రంగా ధ్వంసం అయ్యాయి. ఈక్రమంలోనే ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీని అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు తెలుస్తోంది. ఈశాన్య టెహ్రాన్‌లోని అండర్ గ్రౌండ్ బంకర్‌లో ఖమేనీ కుటుంబంతో కలిసి తలదాచుకున్నట్లు పెద్ద ఎత్తున వార్తలు వస్తున్నాయి. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు పెరుగుతున్న సమయంలో ఖమేనీ తన కుటుంబంతో సహా టెహ్రాన్‌లోని ఒక రహస్య ప్రదేశానికి తరలి వెళ్లారని తెలుస్తోంది. ముఖ్యంగా ఆయన ప్రస్తుతం ఓ బంకర్‌లో తలదాచుకుంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా ఖమేనీ కుమారుడు మొజ్తబా కూడా లావిజాన్ అనే సురక్షితమైన ప్రదేశంలోనే ఉన్నారని సమాచారం. ఇజ్రాయెల్ గతంలో దాడులు చేసినప్పుడు కూడా ఖమేనీ ఇలాంటి బంకర్‌కు వెళ్లారు. గత నాలుగు రోజులుగా ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 200 మందికి పైగా ఇరానియన్లు మరణించారని, వారిలో ఎక్కువ మంది సాధారణ పౌరులే ఉన్నారని ఇరాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. మరోవైపు ఇరాన్ అణు, బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమాలను నాశనం చేయడానికే ఈ దాడులు చేస్తున్నామని ఇజ్రాయెల్ పేర్కొంది. ఇటీవలే మష్హద్ నగరంపై దాడి చేయగా.. ఇది ఖమేనీకి ఒక హెచ్చరికగా ఇరాన్ అధికారులు భావిస్తున్నారు. ముఖ్యంగా ఇరాన్‌లో ఎక్కడా సురక్షితం లేదని నిరూపించడానికే ఇజ్రాయెల్ ఈ దాడి చేసిందని అంటున్నారు. ఒక దౌత్యవేత్త ఇరాన్ ఇంటర్నేషనల్‌తో మాట్లాడుతూ.. మొదటి రోజు చేసిన దాడిలోనే ఖమేనీని చంపే అవకాశం ఇజ్రాయెల్‌కు వచ్చిందని, కానీ ఇరాన్ యురేనియం శుద్ధి కార్యక్రమాన్ని ఆపడానికి చివరగా అవకాశం ఇవ్వాలని నిర్ణయించుకుందని తెలిపారు. అయితే ఇరాన్ తన వ్యూహాన్ని మార్చుకుని మొదటి సారిగా పగటి పూట ఇజ్రాయెల్‌పై క్షిపణులతో దాడి చేసింది. ఆదివారం నాడు టెల్ అవీవ్‌లో పేలుళ్లు సంభవించాయి. ఇరాన్ క్షిపణులు హైఫా, దక్షిణ ఇజ్రాయెల్‌లోని నివాస ప్రాంతాలపై కూడా పడ్డాయి. దీంతో టెల్ అవీవ్ సమీపంలోని బాట్ యామ్ నగరంలోని ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ముందు రోజు రాత్రి ఒక అపార్ట్‌మెంట్ భవనంపై దాడి చేయడంతో.. రాత్రుళ్లు నిద్ర పోవడానికే వణికిపోతున్నారు. ప్రాణాలు అరచేత పట్టుకుని జీవిస్తున్నారు. వాషింగ్టన్‌లో ఇద్దరు అధికారులు రాయిటర్స్‌తో మాట్లాడుతూ.. ఖమేనీని హత్య చేయడానికి ఇజ్రాయెల్ వేసిన ప్రణాళికను డొనాల్డ్ ట్రంప్ ఇటీవల అడ్డుకున్నారని చెప్పారు.

## జనాభా లెక్కల సేకరణపై కేంద్రం గెజిట్ విడుదల..



**న్యూఢిల్లీ-నవభూమి:**కరోనా వైరస్ కారణంగా 2021లో జరగాల్సిన లెక్కల సేకరణ వాయిదా పడటంతో దేశంలో 15 ఏళ్ల తర్వాత జనగణన చేపట్టేందుకు కేంద్రం సిద్ధమైంది. 2026 అక్టోబర్ నుంచి రెండు దశల్లో జనాభా లెక్కల సేకరణ జరుగుతుంది. తొలిసారిగా కులగణన కూడా చేపట్టనుండగా, ప్రజల కుల, మత వివరాలు సేకరిస్తారు. 2021లో జరగాల్సిన జనగణన కోవిడ్ కారణంగా వాయిదా పడగా, ఈసారి డిజిటల్ విధానంలో ప్రజలు తమ వివరాలు నమోదు చేసుకునే అవకాశం ఉంది. ప్రతిపక్షాలు సైతం జనగణనను త్వరగా ప్రారంభించాలని కోరుతున్నాయి.
దేశంలో పదిహేనేళ్ల తర్వాత చేపట్టబోయే జనగణనకు కేంద్ర హోంశాఖ సోమవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దేశచరిత్రలో మొదటిసారి జనాభా లెక్కలతో పాటు కులగణన చేపట్టనున్నారు. వచ్చే 2026 అక్టోబర్ 1 అర్ధరాత్రి నుంచి జనాభా లెక్కల సేకరణ ప్రక్రియ ప్రారంభించి, రెండు దశల్లో పూర్తిచేయనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. తొలి విడతలో లడఖ్, జమ్మూ కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో జనాభా వివరాలను సేకరిస్తారు. 2027 మార్చి 1 నుంచి ప్రారంభమయ్యే రెండో దశలో దేశంలోని మిగతా రాష్ట్రాల్లో జనగణన జరుగుతుందని పేర్కొంది. జనాభా లెక్కల సేకరణ ప్రక్రియపై సోమవారం కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. హోం సెక్రటరీ, రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్, ఇతర ఉన్నతాధికారులతో సమీక్షించారు. హౌస్ లిస్టింగ్ ఆపరేషన్ అంటే ప్రతి కుటుంబ నివాస స్థితి, ఆస్తులు, సౌకర్యాల గురించి సమాచారాన్ని సేకరిస్తారు.
పాపులేషన్ ఎన్యూమరేషన్ ప్రతి వ్యక్తి జాతి, సామాజిక-ఆర్థిక, సాంస్కృతిక వివరాలు నమోదు చేస్తారు. ఈ దశలోనే వ్యక్తుల కులం గురించి సమాచారం సేకరిస్తారు.

**కుల గణనపై స్పష్టత:**
దేశంలో జనాభా లెక్కలతో పాటు కులగణన నిర్వహించనున్నట్టు కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది ఏప్రిల్ 30న ప్రకటించింది. బీహార్‌లో ఈ ఏడాది చివర అసెంబ్లీ ఎన్నికల జరగనున్న వేళ కేంద్రం ఈ ప్రకటన చేయడం గమనార్హం. బీహార్ జనాభాలో 63% పైగా ప్రజలు వెనుకబడిన తరగతులకు చెందినవారే. కులం వివరాలను మాత్రమే సేకరిస్తామని, వర్గం కాదని కేంద్రం స్పష్టం చేసింది. ప్రతి వ్యక్తి తన కులం, మతం వివరాలను తెలియజేయాల్సి ఉంటుంది. ఇతర వెనుకడిన తరగతులకు (ఓబీసీ) సంబంధించి దేశవ్యాప్తంగా ఒకే జాబితా లేదు. రాష్ట్రాల %ాదీజ% జాబితాలు భిన్నంగా ఉంటాయి. కేంద్ర ప్రభుత్వం ఓబీసీల కోసం నేషనల్ కమిషన్ ఫర్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ద్వారా ఒక జాబితా నిర్వహిస్తోంది. కానీ రాష్ట్రాల జాబితాలు విస్తృతంగా ఉంటాయి. కులగణనపై కేంద్రం ప్రకటన చేయడంతో రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి ఎత్తివేయాలని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. దేశంలో సాధారణంగా ప్రతి పదేళ్లకు ఒకసారి జనగణన జరుగుతుంది. చివరిసారిగా 2011లో జరిగింది. కానీ, 2021 జనగణన కోవిడ్-19 వ్యాప్తితో రద్దయ్యింది. కాబట్టి 2027 జనగణన, 16 ఏళ్ల విరామం తర్వాత మొదలయ్యే తొలి గణన. ఇదే మొదటి 'డిజిటల్ జనగణన' అవుతుంది. ఎందుకంటే ప్రజలే స్వయంగా తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదుచేసుకునే అవకాశం కూడా ఉంటుంది. ఈ జనగణనను త్వరగా ప్రారంభించాలని ప్రతిపక్ష పార్టీలు కోరుతూ ఉన్నాయి.

## ప్రమాద కారణాలను గుర్తించే సీవీఆర్ లభ్యం



**అహ్మదాబాద్-నవభూమి:**అహ్మదాబాద్‌లో జూన్ 12న జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదంపై దర్యాప్తులో అధికారులు పురోగతి సాధించారు. ప్రమాదానికి దారితీసిన కారణాలను గుర్తించేందుకు కీలకమైన కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ ను గుర్తించి, స్వాధీనం చేసుకున్నట్టు ధ్రువీకరించారు. ఇప్పటికే ఫ్లైట్ డేటా రికార్డర్‌కూడా లభించినట్టు విమాన ప్రమాదాల దర్యాప్తు విభాగం ప్రకటించింది. బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్‌లో ప్రయాణిస్తున్న 242 మందిలో 241 మంది, అలాగే మెడికల్ కాలేజ్ ప్రాంగణంలోనిన్న 29 మంది ఈ ప్రమాదంలో మరణించారు. విమానం అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే మేఘనీనగర్‌లోని మెడికల్ కాలేజ్ హాస్టల్ భవనంపై కూలి, మంటల్లో కాలిబూడిదయ్యింది. ఈ ప్రమాదాన్ని ఆర్యన్ ఓ టీనేజర్ అనుకోకుండా తన మొబైల్‌లో రికార్డ్ చేసిన వీడియో వైరల్ అయ్యింది. ఈ విషయం గురించి ప్రధాన మంత్రి కార్యాలయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పీకే మిశ్రా కు అధికారికంగా సమాచారం ఇచ్చారు. ఆదివారం ఆయన ప్రమాద స్థలాన్ని పరిశీలించి, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. అనంతరం దర్యాప్తుపై సమీక్ష నిర్వహించారు. సర్క్యూట్ హౌస్‌లో జరిగిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో సహాయక చర్యలు, దర్యాప్తు పురోగతి తదితర అంశాలపై చర్చ జరిగింది. 'ఫ్లైట్ డేటా రికార్డర్ కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ రెండూ స్వాధీనం చేసుకున్నట్టు ధ్రువీకరించారు. వీటిని విశ్లేషించడం ద్వారా ప్రమాదానికి దారితీసిన తార్కిక కారణాలను స్పష్టంగా తెలుసుకునే అవకాశం ఉంది' అధికారులు ప్రకటించారు. విమానం అమెరికా కంపెనీ బోయింగ్‌కు చెందినది కావడంతో యూఎస్ నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డు కూడా దర్యాప్తులో పాల్గొంటోంది. ఏఏఐబీ, ఎన్టీఎస్బీ కూడా అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం దర్యాప్తు చేపట్టిందని అధికారులు వెల్లడించారు. బీజే మెడికల్ కాలేజ్ సమీపంలోని ప్రమాద స్థలాన్ని మిశ్రా పరిశీలించి, అధికారులు అందించిన వివరాలను సమీక్షించారు. అహ్మదాబాద్ సివిల్ హాస్పిటల్ కు వెళ్లి, బాధితుల కుటుంబాలను కలుసుకుని, డీఎన్ఏ టెస్ట్‌లు జరుగుతోన్న ప్రక్రియను పరిశీలించారు. బాధితులకు పూర్తి మద్దతును అందించాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం వీడియో వైరల్..17 ఏళ్ల కుర్రాడు చేసిన పనికిగాంధీనగర్‌లోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌కు వెళ్లిన ఆయన.. గుర్తింపు ప్రక్రియను శాస్త్రీయ ఖచ్చితత్వంతో వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. 'ఈ విషాద ఘటన తీవ్రంగా కలచివేసింది.. ఇది ఎంతో మంది జీవితాలను దుఃఖంలోకి నెట్టింది. బాధితుల పట్ల మన బాధ్యతగా మద్దతు తెలియజేయాలి' అని మీడియాతో మిశ్రా అన్నారు. ప్రధానమంత్రి సూచనల మేరకు.. బాధిత కుటుంబాలకు సహాయం చేయడంలో అన్ని సంస్థలు సమన్వయంతో పనిచేయాలని పీకే మిశ్రా సూచించారు. ఆయన వెంట పీఎంఓ సలహాదారు తరుణ్ కపూర్, డిప్యూటీ సెక్రటరీ మంగేశ్ ఘిల్డియాల్ తదితరులు కూడా ఉన్నారు.

## పోలీసులు సివిల్ దుస్తుల్లో వస్తే విధులు నిర్వహించినట్లుగా భావించలేం..: సుప్రీం కోర్టు



**న్యూఢిల్లీ-నవభూమి:**పోలీసులు సివిల్ దుస్తులు ధరించి వస్తే అధికారిక విధులుగా భావించలేమని సుప్రీం కోర్తు తెలిపింది. ముఖ్యంగా యూనిఫాం వేసుకోకుండా వచ్చి కారు డ్రైవర్‌పై కాల్పులు జరిపిన కేసు విచారణను కొనసాగించాల్సిందేనని స్పష్టం చేసింది. ఈ మేరకు 9 మంది పంజాబ్ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. డీసీపీ పరమ్‌పాల్ సింగ్ ఆధారాలను ధ్వంసం చేయాలని చూశారని ఆరోపణలు రావడంతో.. ఆయనపై చర్యలు కూడా తీసుకుంది. ఇందుకు సంబంధించిన తీర్పును కూడా ఇప్పటికే వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసింది. 2015 జూన్ 16వ తేదీన సాయంత్రం 6.30 గంటలకు అమృత్‌సర్ వెర్కా-బటాలా రోడ్డులో హ్యూండాయ్ %ఱ%-20 కారులో వెళ్తున్న వ్యక్తిని.. బొలేరో, ఇన్నోవా, వర్నా కార్లలో వచ్చిన 9 మంది పోలీసులు చుట్టుముట్టారు. సివిల్ దుస్తుల్లో వచ్చిన వారు.. తుపాకులతో దగ్గరి నుంచి కారులో ఉన్న ముఖ్జీత్ సింగ్‌పై కాల్పులు జరిపారు. దీంతో అతడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఇదే సమయంలో ఇద్దరు వ్యక్తులు ఈ ఘటనను కళ్లారా చూశారు. స్థానికులు అందరినీ అప్రమత్తం చేశారు. దీంతో అనేక మంది జనాలు గుమిగూడగా.. ఈలోపు డీసీపీ పరమ్‌పాల్ సింగ్ అక్కడకు వచ్చారు. భారీగా పోలీసులను మోహరించాక కారు నంబర్ ప్లేట్లను తీసేయమని సిబ్బందికి చెప్పారు. అలా సిబ్బంది కార్ల నంబర్ ప్లేట్లను తొలగించారు. దీంతో ఈ ఘటనపై నకిలీ ఎన్‌కౌంటర్ కేసు నమోదు అయింది. అయితే ఈ కేసును రద్దు చేసేందుకు పంజాబ్, హర్యానా హైకోర్టు 2019 మే 20వ తేదీన నిరాకరించింది. దీంతో పోలీసులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. రికార్డులలో ఉన్న సమాచారాన్ని పరిశీలించిన తర్వాత హైకోర్టు ఉత్తర్వులో జోక్యం చేసుకోవడానికి ఎలాంటి కారణం కనిపించలేదని సుప్రీం కోర్టు తెలిపింది. అలాగే ఈ కేసులో డీసీపీతో పాటు పోలీసులు ప్రాసిక్యూషన్‌కు ముందస్తు అనుమతి అక్కర్లేదని స్పష్టం చేసింది. విధి నిర్వహణ పేరుతో చేసే పనులు న్యాయాన్ని అడ్డుకునేలా ఉంటే వాటిని సమర్థించలేమని పేర్కొంది. డీసీపీ మరియు ఇతర పోలీసు సిబ్బందిపై వారి చర్యలకు సంబంధించి ప్రాసిక్యూషన్ చేయడానికి ముందుగా అనుమతి అవసరం లేదని తెలిపింది. ఈ మేరకే డీసీపీ సహా పోలీసులపై సాక్ష్యాలను ధ్వంసం చేశారన్న అభియోగాలను పునరుద్ధరిస్తూ.. జస్టిస్ విక్రమ్ నాథ్, సందీప్ మెహతాలా ధర్మాసనం ఏప్రిల్ 29న తీర్పును ఇచ్చింది. ముఖ్యంగా తొమ్మిది మంది పోలీసు సిబ్బంది దాఖలు చేసిన పిటిషన్‌లను కొట్టివేసింది. దీన్ని తాజాగా

## అక్కడ భారీగా ట్రాఫిక్ జామ్.. కిలోమీటర్ల మేర బారులు తీరిన వాహనాలు..

**న్యూఢిల్లీ-నవభూమి:** సాధారణంగా ట్రాఫిక్ జామ్ వాహనదారులను చికాకుపెడుతుంది. ఇక గంటల తరబడి, కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోతే ఆ బాధ చెప్పనలవి కాదు. సోమవారం ఉదయం మహారాష్ట్ర లో అలాంటి ట్రాఫిక్ జామే అయ్యింది. ముంబై-థానే (%వీబఎమ్ఖఅ-ఎ్ఘుఅవ%) రహదారిపై భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి. దాంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మహారాష్ట్రలో ఇటీవల భారీ వర్షాలు కురుస్తుండటంతో లోతట్టు ప్రాంతాలు జలమయ్యాయి. రోడ్లపై కూడా పలుచోట్ల వరదనీరు నిలిచిపోయింది. ముంబై-థానే రహదారిపై కూడా నీరు నిలవడంతో ట్రాఫిక్ భారీగా నిలిచిపోయింది.

## వీల్ నుంచి మంటలు.. దేశంలో తప్పిన ఘోర విమాన ప్రమాదం



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశంలో ఘోర విమాన ప్రమాదం తప్పింది. సౌదీ అరేబియా నుంచి వచ్చిన ఓ విమానం వీల్ నుంచి మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన అధికారులు పరిస్థితిని అదుపు చేశారు. 250 మంది హజ్ యాత్రికులతోసౌదీ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఎస్‌వీ 3112 ఫ్లైట్ శనివారం రాత్రి 10:45 గంటలకు జెడ్డా నుంచి బయల్దేరి వచ్చింది. ఆదివారం ఉదయం 6:30 గంటలకు ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో ల్యాండ్ అయ్యింది. అయితే, విమానం ల్యాండ్ కాగానే ఫ్లైట్ ఎడమవైపు వీల్ నుంచి మంటలు, పొగ వచ్చాయి. దీంతో అప్రమత్తమైన పైలట్ ఏటీసీని అలర్ట్ చేశారు. వెంటనే అక్కడికి చేరుకున్న సిబ్బంది పరిస్థితిని అదుపు చేశారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. హైడ్రాలిక్ లీక్ వల్ల ఓవర్ హీట్ అయి ఈ పరిస్థితి తలెత్తినట్లు అధికారులు గుర్తించారు. ఈ ఘటనతో ఎయిర్‌పోర్ట్‌లోని ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. కాగా, గత వారం ఎయిర్ ఇండియాకు చెందిన డ్రీమ్‌లైనర్ ఫ్లైట్ అహ్మదాబాద్‌లో కుప్పకూలిన విషయం తెలిసిందే. లండన్ బయల్దేరి విమానం టేకాఫ్ అయిన నిమిషాల్లోనే ఓ బిల్డింగ్‌పై కూలిపోయింది. ఈ ఘటనలో దాదాపు 270 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో యావత్తు దేశం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తోంది.

## 24 గంటల్లో 101 మందికి పాజిటివ్.. 11 మంది మృతి




**న్యూఢిల్లీ-నవభూమి:** దేశంలో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. నిన్న కేసుల పెరుగుదలలో స్వల్ప తగ్గుదల కనిపించింది. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం.. 24 గంటల్లో 101 మందికి పాజిటివ్‌గా తేలింది. నిన్న ఒక్కరోజే 11 మంది మరణించారు. అత్యధికంగా కేరళ రాష్ట్రంలో 1,920 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. ఆ తర్వాత గుజరాత్‌లో 1,433, పశ్చిమ బెంగాల్‌లో 747, ఢిల్లీలో 649, కర్ణాటకలో 591, మహారాష్ట్రలో 540, ఉత్తరప్రదేశ్‌లో 275, రాజస్థాన్‌లో 222, తమిళనాడులో 220 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. దీంతో దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 7,264కి పెరిగింది. నిన్న కేరళలో ఏడుగురు, ఢిల్లీ, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో ఒక్కొక్కరు చొప్పున మొత్తం 11 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకూ కరోనాతో మరణించిన వారి సంఖ్య 108కి పెరిగింది.

## షార్‌కు బాంబు బెదిరింపులు.. అప్రమత్తమైన అధికారులు




**న్యూఢిల్లీ-నవభూమి:** దేశంలో వరుస బాంబు బెదిరింపులు కలకలం రేపుతున్నాయి. తాజాగా తిరుపతి జిల్లా శ్రీహరికోట లో ఉన్న భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం షార్‌కు బాంబు బెదిరింపులు వచ్చాయి. ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత తమిళనాడు కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు ఓ ఫోన్ కాల్ వచ్చింది. ఫోన్ చేసిన వ్యక్తులు షార్‌లో బాంబు ఉన్నట్లు బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో అప్రమత్తమైన అధికారులు షార్ పరిసరాల్లో తనిఖీలు చేపట్టారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సాయంతో క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. మరోవైపు బెదిరింపులకు పాల్పడిన వ్యక్తి గురించి ఆరా తీయగా.. ఇది ఆకతాయి పని అని తేలింది. ఈ మేరకు పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
9
హైదరాబాద్
మంగళవారం
17 । జూన్ । 2025

## మేఘాలయ హనీమూన్ మర్డర్‌లో మరో కోణం



**మేఘాలయ -నవభూమి:** మేఘాలయ హనీమూన్ మర్డర్ కేసులో మరో కొత్త అంశం బయటపడింది. పెళ్లయిన తొమ్మిది రోజులకే భర్తని హనీమూన్ పేరుతో మేఘాలయ తీసుకెళ్లి ప్లాన్ ప్రకారం హత్య చేయించిన నవ వధువు సోనమ్, ఆమె ప్రియుడుగా భావిస్తున్న రాజ్ కుష్వాహ కలిసి దిగిన ఫొటో ఒకటి బయటపడింది. వీరిద్దరూ ఎంతో హ్యాపీగా ఆ ఫొటోకి ఫోజులిచ్చారు. రాజా రఘువంశీ హత్య కేసు దర్యాప్తులో తాజాగా బయటపడ్డ ఈ కొత్త ఫొటో ఇండోర్‌లోని విజయ్ నగర్ ప్రాంతంలో తీశారని పోలీసులు తేల్చారు. మృతుడు రాజా రఘువంశీ అన్నయ్య సచిన్ రఘువంశీ ఈ ఫొటోపై స్పందించారు. వారిద్దరి మధ్య ఉన్న ప్రేమ.. వాళ్ల అన్ని ఫొటోల్లో స్పష్టంగా కనిపిస్తుందని అభిప్రాయపడ్డారు. ఇలా ఉండగా, రాజా రఘువంశీ మర్డర్‌ని ప్లాన్ చేసి ఇంప్లిమెంట్ చేసిన నిందితులంతా ప్రస్తుతం పోలీస్ కస్టడీలో ఉన్నారు. ఈ హత్య కేసులో భాగమైన సోనమ్, రాజ్ కుష్వాహ, మరో ముగ్గురి రిమాండ్ వచ్చే బుధవారం ముగియనుంది. దీంతో పోలీసులు కోర్టు నుంచి అదనంగా మరో 3 రోజుల రిమాండ్ కోరవచ్చని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. రాజాని అన్యాయంగా పొట్టనబెట్టుకున్న వీళ్లు, ఎవరో ఒక స్త్రీని హత్య చేసి శరీరాన్ని పూర్తిగా కాల్చి, ఆ డెడ్ బాడీ రాజా భార్య సోనమ్‌దిగా చూపించడానికి ప్లాన్ చేశారని మేఘాలయ పోలీసులు వెల్లడించారు. సోనమ్ కోసం తీవ్రమైన సెర్చ్ ఆపరేషన్ జరుగుతుండటంతో ఈ మర్డర్ ప్లాన్ చేశారు. అయితే, అదృష్టవశాత్తూ మరో అమాయకపు

# ఆట మొదలుపెట్టిన మోదీ..!




**న్యూఢిల్లీ-నవభూమి:** భారత ప్రధాని నరేంద్ర మోదీ సైప్రస్ అనే ఓ చిన్న దేశంలో పర్యటిస్తున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోను మోదీ ఎక్స్ ద్వారా ప్రజలతో పంచుకున్నారు. మధ్యధరా సముద్రంలో చిన్న ద్వీప దేశమైన సైప్రస్ గురించి మనలో చాలా మందికి తెలియదు. ఆ మాటకొస్తే మన దేశాధినేతలు కూడా సైప్రస్‌కు అంతగా ప్రాధాన్యం ఇవ్వలేదు. కానీ ప్రపంచ శక్తిగా ఎదిగే క్రమంలో భారత్.. తనతో కలిసి వచ్చే ప్రతి దేశాన్నీ కలుపుకొని పోతోంది. అయితే సైప్రస్‌తో దోస్తీ మాత్రం అంతకు మించిన కొత్త సమీకరణలకు తెరతీయనుంది. ఎందుకంటే తుర్కియే గుర్తుంది కదా, అదేనండీ టర్కీ . గతంలో టర్కీని భారీ భూకంపం వణికించినప్పుడు 'ఆపరేషన్ దోస్త్'తో భారత్ అండగా నిలిచింది. కానీ ఆపరేషన్ సింధూర్ సమయంలో టర్కీ పాకిస్థాన్‌కు మద్దతు ప్రకటించడంతోపాటు.. మనపై దాడులకు డ్రోన్లను సైతం ఇస్లామాబాద్‌కు అందించింది. ఇప్పుడు టర్కీకి ఓ బలమైన సందేశం ఇవ్వడం కోసం ప్రధాని మోదీ సైప్రస్‌లో పర్యటిస్తున్నారు. సైప్రస్ పర్యటనకు వెళ్తే.. టర్కీకి మెసేజ్ ఎలా ఇస్తారని అనుకుంటున్నారా..? అక్కడికే వస్తున్నాం..టర్కీ, సైప్రస్ రెండింటి మధ్య వైరం ఉంది. 1974లో సైప్రస్ మీద దాడి చేసిన టర్కీ.. ఆ దేశంలో మూడో వంతు భూభాగాన్ని ఆక్రమించుకుంది. అదిగో అప్పటి నుంచి టర్కీ అంటే సైప్రస్‌కు ఏమాత్రం గిట్టదు. అలాంటి సైప్రస్‌కు ప్రధాని మోదీ వెళ్లడం, అది కూడా ఆపరేషన్ సింధూర్ తర్వాత చేపట్టిన తొలి విదేశీ పర్యటన ఇదే కావడం అంటే.. నా శత్రువుతో నువ్వు చెలిమి చేస్తే.. నీ శత్రువుతో నేను దోస్తీ చేస్తానని టర్కీకి బలంగా సంకేతాలు ఇచ్చినట్టే కదా. టర్కీ గనుక తన జోలికొస్తే.. భారత్ తనకు అండగా ఉంటుందనే భరోసా సైప్రస్‌కు దక్కినట్టే.ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా, అత్యంత శక్తివంతమైన సైనిక శక్తుల్లో ఒకటిగా ఎదుగుతోన్న భారత్‌తో స్నేహం అనేది సైప్రస్‌కు కొండంత అండ అని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. భారత్‌తో మరింత సంబంధాలను మరింత బలోపేతం చేసుకునే ఉద్దేశంతో ఉన్న సైప్రస్.. ప్రధాని మోదీని తమ దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'ది గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ మకరియోస్ సత్కరించి గౌరవించింది.

**సైప్రస్‌తో మనకేంటి లాభం..?**

సైప్రస్‌కు మన మద్దతు దొరుకుతుంది. టర్కీ మీద కోపంతో ఆ దేశానికి మద్దతు ఇవ్వడం వల్ల మనకు వచ్చే లాభం ఏంటి అనుకుంటున్నారా? వ్యూహాత్మకంగా, దౌత్యపరంగా, భౌగోళిక రాజకీయ పరంగానే కాకుండా ఆర్థికంగానూ సైప్రస్‌తో దోస్తీ భారత్‌కు ప్రయోజనకరం కానుంది.

ఈయూలో సభ్యదేశం..టర్కీ, సిరియాలకు దగ్గరగా ఉండే సైప్రస్ భౌగోళికంగా ఆసియాలో ఉన్నట్టుగా ఉంటుంది. కానీ ఆ దేశానికి యూరోపియన్ యూనియన్ (ఈయూ)లో సభ్యత్వం ఉంది. పశ్చిమ దేశాలతో దానికి మంచి సంబంధాలే ఉన్నాయి. అంతే కాదు 2026లో ఈయూ అధ్యక్ష పదవిని చేపట్టనుంది. అంటే యూరోపియన్ దేశాలతో మన సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడానికి, మన ప్రయోజనాలను కాపాడుకోవడానికి సైప్రస్ ఉపయోగపడనుంది. ఈయూతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడానికి కూడా ఈ ద్వీప దేశం మనకు ఉపయోగపడుతుంది.పాకిస్థాన్ సరిహద్దు ఉగ్రవాదం, కశ్మీర్ అంశంతోపాటు.. ఐక్యరాజ్య సమితిలోని భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం కల్పించాలనే డిమాండ్ విషయంలో సైప్రస్ ఇండియాకు మద్దతునిస్తోంది. ఇటీవల పహల్గామ్ ఉగ్రదాడిని సైతం సైప్రస్ ఖండించింది. పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని ఈయూలో లేవనెత్తుతామని ప్రకటించింది.మధ్యధరాలో ప్రాబల్యం..సైప్రస్‌తో స్నేహం చేయడం వల్ల మధ్యధరా సముద్రంలోని కీలక ప్రాంతంలో మన ప్రాబల్యాన్ని పెంచుకోవచ్చు. సైప్రస్‌లో ఆర్థిక సేవల రంగం చాలా అభివృద్ధి చెందింది. పన్ను విధానాలు అనుకూలంగా ఉంటాయి. షిప్పింగ్ పరిశ్రమ కూడా అభివృద్ధి చెందింది. దీంతో భారత కంపెనీలు యూరప్ మార్కెట్‌లోకి ప్రవేశించడానికి ఇది అనువైన చోటు అని చెప్పొచ్చు. భారతదేశ వ్యాపారాలకు ఈయూలో గేట్ వేగా సైప్రస్ మారుతుంది. సైప్రస్‌లోని అతిపెద్ద బ్యాంకులలో ఒకటైన యూరో బ్యాంక్, ముంబైలో ఆఫీసును ప్రారంభిస్తామని ప్రకటించింది.

## యూపీలో కూలిన 6 ఇండ్లు.. ముగ్గురు దుర్మరణం.. శిథిలాల కింద చిక్కుకున్న పలువురు



**లక్నో-నవభూమి:** ఉత్తరప్రదేశ్‌లోని మథురలో ఆదివారం తవ్వకం పనులు జరుపుతుండగా, పునాదులు కదిలి ఆరు ఇండ్లు ఒక్కసారిగా కుప్పకూలాయి. ఈ ఘటనలో ముగ్గురు మరణించారు. పలువురు శిథిలాల కింద చిక్కుకున్నారని అధికారులు అనుమానిస్తున్నారు.

షాగంజ్ ప్రాంతంలో అత్యంత రద్దీగా ఉండే మాయా తీలా అనే ప్రాంతంలో గుట్టలాంటి ఎత్తయిన ప్రాంతంలో తవ్వకాలు జరుపుతుండగా, చుట్టుపక్కల ఉన్న పలు ఇండ్లు, భవనాల పునాదాలు దెబ్బతిన్నాయని, ఒక్కసారిగా ఆరు ఇండ్లు కుప్పకూలాయని ప్రభుత్వ అధికారి ఒకరు చెప్పారు. ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని, మృతుల్లో ఇద్దరు మైనర్ అక్కాచెల్లెళ్లు అని పేర్కొన్నారు.

## ఢిల్లీలో కూలిన 100 అడుగుల మొబైల్ టవర్



**న్యూఢిల్లీ-నవభూమి:** బలమైన ఈదురు గాలులు, భారీ వర్షం ధాటికి దక్షిణ ఢిల్లీలో 100 అడుగుల ఎత్తున్న ఓ మొబైల్ టవర్ కుప్పకూలింది. ఆదివారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో సఫ్దార్‌జంగ్ ఎన్‌క్లేవ్ వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. అదృష్టవశాత్తు ఈ ప్రమాద ఘటనలో ఎవ్వరూ గాయపడలేదని స్థానిక పోలీసులు తెలిపారు.%ఆప్ మాజీ ఎమ్మెల్యే సోమ్‌నాథ్ భారతి ఘటనాస్థలానికి చేరుకొని స్థానికులతో మాట్లాడారు. 'స్థానికులు, నేను వ్యతిరేకించినా ఇక్కడ మొబైల్ టవర్‌ను ఏర్పాటుచేశారు. ఈరోజు అది కుప్పకూలింది. ఒకవేళ ఇది పగటి సమయంలో జరిగివున్నా, బీ2 భవనంపైన పడివున్నా పరిస్థితి ఏంటి? ఇలాంటి నిర్లక్ష్య వైఖరి నేరం' అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రెచ్చిపోయిన మహిళ.. ఆ వ్యక్తి గుండెపై గన్నుపెట్టి..



**న్యూఢిల్లీ-నవభూమి:** జనాల్లో నేర ప్రవృత్తి బాగా పెరిగిపోయింది. చిన్న చిన్న విషయాలకు కూడా తీవ్రంగా స్పందిస్తున్నారు. అవతలి వాళ్లను గాయపర్చడానికి.. చంపడానికి కూడా వెనుకాడడం లేదు. మగాళ్లే అనుకుంటే.. ఆడవాళ్లూ క్రూరంగా తయారు అవుతున్నారు. తాజాగా, ఓ మహిళ పెట్రోల్ బంక్ సిబ్బందిపై తీవ్రస్థాయిలో రెచ్చిపోయింది. వారితో జరిగిన గొడవ సందర్భంగా గన్నుతో బెదిరింపులకు దిగింది. ఏకంగా పెట్రోల్ బంక్ సిబ్బంది గుండెపై గన్ను పెట్టి వార్నింగ్ ఇచ్చింది.ఈ సంఘటన ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలో ఆదివారం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే.. ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం హర్‌దోయ్‌కి చెందిన ఓ ఫ్యామిలీ స్థానికంగా ఉండే పెట్రోల్ బంకు దగ్గరకు కారులో వెళ్లింది. ఆ కారు గ్యాస్‌తో నడిచేది అవ్వటంతో.. పెట్రోల్ సిబ్బందిని పిలిచి గ్యాస్ నింపమన్నారు. రజినీష్ కుమార్ వారి దగ్గరకు వచ్చాడు. కారులో ఉన్న వారందరి భద్రతను దృష్టిలో పెట్టుకుని.. కిందకు దిగమని ఎంతో మర్యాదగా చెప్పాడు. కారులో ఉన్న ఎహసాన్ ఖాన్ కిందకు దిగాడు.

రజినీష్ కుమార్‌తో గొడవ పెట్టుకున్నాడు. ఆ గొడవ చిలికి చిలికి గాలి వానలా తయారయ్యింది. ఈ నేపథ్యంలోనే రజినీష్ కుమార్.. ఎహసాన్‌ను కుడి మోచేత్తో తోసేశాడు. దీంతో ఎహసాన్ కూతురు ఆరీబా కోపం కట్టలు తెంచుకుంది. కోపంతో రజినీష్‌ను ముందుకు తోసేసింది. ఆ వెంటనే కారు దగ్గరకు పరిగెత్తింది. అక్కడే ఉన్న జనం గొడవను ఆపడానికి ప్రయత్నించసాగారు. కొద్దిసేపటి తర్వాత ఆరీబా గన్నుతో అక్కడికి వచ్చింది. నేరుగా రజినీష్ దగ్గరకు వెళ్లింది. గన్ను తీసి అతడి గుండె మీద పెట్టింది.

'నేను కాలిస్తే.. మీ ఇంట్లో వాళ్లు కూడా నిన్ను గుర్తుపట్టలేరు' అని అంది. ఆ వ్యక్తి ఏ మాత్రం వెనక్కు తగ్గలేదు. ఆరీబా తల్లి కలుగజేసుకుంది. కూతుర్ని పక్కకు లాగింది. ఈ కథ ఇంతటితో ముగియలేదు. రజినీష్ ఆరీబా కుటుంబసభ్యులపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వారందరినీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎహసాన్ పేరు మీద ఉన్న గన్నును సీజ్ చేశారు.

## విదేశీ వర్సిటీల క్యాంపస్‌లు ఇక ఇండియాలో

**న్యూఢిల్లీ-నవభూమి:** ఉన్నత విద్యాభ్యాసం కోసం అమెరికా, ఆస్ట్రేలియా, బ్రిటన్, కెనడా తదితర దేశాలకు వెళుతున్న భారతీయ విద్యార్థులు ఇక విదేశాలకు వెళ్లనక్కర్లేదు. త్వరలో ప్రసిద్ధ విదేశీ యూనివర్సిటీలు భారత్‌లో క్యాంప్‌సలు ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధమైంది. జాతీయ విద్యావిధానం-2020' అంతర్జాతీయకరణలో భాగంగా దేశంలో విదేశీ యూనివర్సిటీల ప్రవేశానికి కేంద్రం అనుమతినిచ్చింది. ఈ మేరకు సదరు విదేశీ యూనివర్సిటీలకు యూజీసీ ఆదివారం ముంబైలో జరిగిన ఓ కార్యక్రమంలో అధికారికంగా లెటర్ ఆఫ్ ఇంటరెస్ట్ (ఎల్వోఐ) అందజేసింది. ఈ కార్యక్రమంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, మహారాష్ట్ర సీఎం ఫడణవీస్, యూజీసీ తాత్కాలిక చైర్మన్ వినీత్ జోషి పాల్గొన్నారు. ఎల్వోఐ అందుకున్న సంస్థల్లో వెస్టన్ ఆస్ట్రేలియా యూనివర్సిటీ అనుబంధ యూనివర్సిటీ ఆఫ్ యార్క్, యునైటెడ్ కింగ్‌డమ్ (బ్రిటన్)లోని యూనివర్సిటీ ఆఫ్ అబెర్డీన్, ఇల్లినాయిస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ - ఐఐటీ (అమెరికా), యూరోపియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ -ఎల్ఈడీ (ఇటలీ) ఉన్నాయి. సదరు సంస్థలు క్యాంప్‌సలు ఏర్పాటు చేసుకుని అడ్మిషన్లు ప్రారంభించడానికి 18 నెలల సమయం పడుతుంది.

## ఇజ్రాయెల్ - ఇరాన్ మధ్య ఉద్రిక్తతల నడుమ అణు బెదిరింపులు



**న్యూఢిల్లీ-నవభూమి:** ఇరాన్-ఇజ్రాయెల్ దేశాల మధ్య ఉద్రిక్తతలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. అయితే ఇలాంటి సమయంలోనే ఇరాన్‌కు చెందిన ఒక ఉన్నత స్థాయి జనరల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ మాజీ చీఫ్, ఎక్స్‌పెడియన్సీ డిసర్న్‌మెంట్ కౌన్సిల్ కార్యదర్శి అయిన జనరల్ మొహ్సేన్ రెజాయీ.. ఇరాన్‌పై ఇజ్రాయెల్ అణు ఆయుధాలను ప్రయోగిస్తే పాకిస్థాన్ ప్రతిదాడులకు పాల్పడుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా తమ తరపున పాక్ ఇజ్రాయెల్‌పై అణు దాడి చేస్తుందని వెల్లడించారు. ఈ వ్యాఖ్యలు ప్రపంచ వ్యాప్తంగా కలకలం సృష్టిస్తుండగా.. పాక్ స్పందించింది.ఇరాన్ ప్రభుత్వ అధీనంలోని ఓ టెలివిజన్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మొహ్సేన్ రెజాయీ సంచలన కామెంట్లు చేశారు. ఇజ్రాయెల్ తమపై అణుదాడి చేస్తే.. ఇస్లామాబాద్ కూడా టెల్‌అవీవ్‌పై అణుబాంబును ప్రయోగిస్తుందని అన్నారు. ఇందుకు సంబంధించి పాక్ నుంచి తమకు హామీ లభించిందని చెప్పారు. అంతేకాకుండా తుర్కియే, సౌదీ, పాకిస్థాన్ సహా ఇతర దేశాలతో కలిసి ఇస్లామిక్ ఆర్మీని ఏర్పాటు చేయాలని కూడా అన్నారు. అయితే ఆయా దేశాలు మాత్రం ఇరాన్ యూనిఫాం వేసుకోవడానికి సిద్ధంగా లేవని పేర్కొన్నారు. వీటిల్లో ఒక్క దేశమైనా ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపితే.. రాత్రికి రాత్రే ప్రాంతీయ బలగాలు మారిపోతాయని వివరించారు.ముఖ్యంగా ఇస్లామిక్ ప్రపంచం ఐక్యంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య క్షిపణి దాడులు, ప్రతిదాడులు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ వ్యాఖ్యలకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది. అయితే జనరల్ రెజాయీ చేసిన ఈ కామెంట్లపై తాజాగా పాకిస్థాన్ స్పందించింది. ముఖ్యంగా పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఈ వ్యాఖ్యలను కొట్టిపారేశారు. ఇజ్రాయెల్‌పై అణు దాడి చేస్తామని ఇస్లామాబాద్.. ఇరాన్‌కు ఎటువంటి హామీ ఇవ్వలేదని ఆయన స్పష్టం చేశారు. అయినప్పటికీ.. ఇజ్రాయెల్‌తో జరుగుతున్న విస్తృత వివాదంలో పాకిస్థాన్ ఇరాన్‌కు మద్దతు ఇస్తుందని, ముస్లిం ఐక్యతకు పిలుపునిస్తుందని పునరుద్ఘాటించారు.టెహ్రాన్‌పై దాడి తర్వాత పాకిస్థాన్.. ఇరాన్ వెంట నిలబెడతుందని బహిరంగంగానే ప్రకటన చేసింది. యూదు దేశమైన ఇజ్రాయెల్ వ్యతిరేకంగా ముస్లిం ఐక్యతకు పిలుపునిచ్చింది. ఇజ్రాయెల్, పాకిస్థాన్ రెండూ అణు ఆయుధాలు కలిగిన దేశాలు కావడంతో.. ఇలాంటి కామెంట్లు వినిపిస్తుండగా అంతర్జాతీయ వ్యాప్తంగా ఆందోళన వ్యక్తం అవుతోంది. ముఖ్యంగా మధ్యప్రాచ్యంలో ఇప్పటికే నెలకొన్న అస్థిరతకు.. ఈ అణు బెదిరింపు బెదిరింపు వ్యాఖ్యలు మరింత అలజడి రేపుతున్నాయి. ఇలాంటి సమయంలోనే పరిస్థితిని చక్కదిద్దాలని, శాంతియుత పరిష్కారం కోసం ఇరు దేశాలు కృషి చేయాలని అంతర్జాతీయ సమాజం పిలుపునిస్తోంది.

## ఎయిరిండియా ప్రమాదం తర్వాత మ్యూజిక్ డైరెక్టర్ అదృశ్యం



**న్యూఢిల్లీ-నవభూమి:** జూన్ 12 గురువారం అహ్మదాబాద్ విమానాశ్రయంలో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో చనిపోయిన మృతుల గుర్తింపు ప్రక్రియ సంక్లిష్టంగా మారింది. అయితే, ఈ ప్రమాదం జరిగిన తర్వాత మ్యూజిక్ డైరెక్టర్ ఒకరు కనిపించకుండా పోయారు. ప్రమాద స్థలికి కేవలం 700 మీటర్ల దూరంలో ఆయన మొబైల్ చివరిసారిగా ట్రేస్ కావడంతో కుటుంబసభ్యులు తమ డీఎన్ఏ నమూనాలను అధికారులకు అందజేశారు. గురువారం మధ్యాహ్నం 1:39 గంటలకు సర్దార్ వల్లభభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన కొద్ది నిమిషాల్లోనే ఎయిరిండియా విమానం అహ్మదాబాద్ నగరంలోని మేఘనీనగర్‌లోని ఓ మెడికల్ కాలేజీ ప్రాంగణంపై కూలిపోయింది. దీంతో విమానంలో ప్రయాణిస్తున్న 242 మందిలో 241 మంది, అలాగే హాస్టల్ భవనంలోని 29 మంది మరణించారు. అహ్మదాబాద్ విమాన ప్రమాదం ఎయిరిండియా చరిత్రలోనే అత్యంత ఘోరమైంది.మ్యూజిక్ ఆల్బమ్‌లను రూపొందించే నరోడాకు చెందిన మహేష్ కలావాడియా అలియాస్ మహేష్ జిరావాలా గురువారం మధ్యాహ్నం ప్రమాదం జరిగిన ప్రదేశానికి సమీపంలోని లా గార్డెన్ వద్ద ఒక వ్యక్తిని కలవడానికి వెళ్లారు. అప్పటి నుంచి ఆయన ఆచూకీ కనిపించకుండా పోయినట్టు ఆయన భార్య హేతల్ తెలిపారు. 'నా భర్త మధ్యాహ్నం 1:14 గంటలకు నాకు ఫోన్ చేసి, తన మీటింగ్ అయిపోయిందని, ఇంటికి వస్తున్నానని చెప్పారు. కానీ ఇంటికి రాకపోవడంతో ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వస్తోంది.. పోలీసులకు సమాచారం ఇచ్చిన తర్వాత, మొబైల్ చివరి లొకేషన్ విమాన ప్రమాద స్థలానికి కేవలం 700 మీటర్ల దూరంలో ఉన్నట్టు గుర్తించారు' అని హేతల్ చెప్పారు.'విమానం టేకాఫ్ అయిన ఒక నిమిషం తర్వాత, అంటే 1:40 సమయంలోనే ఆయన ఫోన్ ఆఫ్ అయింది. ఆయన స్కూటర్, మొబైల్ రెండూ కనిపించకుండా పోయాయి. ఇది అసాధారణం ఎందుకంటే ఫోన్ లొకేషన్ ట్రేస్ అయిన మార్గంలో ఆయన ఎప్పుడూ ఇంటికి వచ్చేవారు కాదు.. కాబట్టి, ఆయన కూడా ప్రమాదంలోనే మరణించి ఉండొచ్చన్న అనుమానంతో డీఎన్ఏ నమూనాలు సమర్పించాం' అని ఆమె వివరించారు. ఎయిరిండియా దుర్ఘటనలో మృతదేహాలు పూర్తిగా కాలిపోవడం లేదా గుర్తించలేని విధంగా దెబ్బతిన్నాయి. దీంతో డీఎన్ఏ పరీక్షల ద్వారానే గుర్తింపు చేపడుతున్నారు.

అహ్మదాబాద్‌లోని ఆసుపత్రి అధికారులు ఆదివారం వెల్లడించిన వివరాల ప్రకారం.. ఎయిరిండియా విమాన ప్రమాదంలో ఇప్పటివరకు డీఎన్ఏ మ్యాచింగ్ ద్వారా 80 మంది మృతుల గుర్తింపును పూర్తి చేశారు. ఇందులో 24 మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించామని అధికారులు తెలిపారు. అయితే, డీఎన్ఏ ద్వారా కూడా పలువురు బాధితులను గుర్తించలేకపోతున్నామని అధికారులు పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితులు ఎవరికీ రాకూడదని బాధిత కుటుంబాలు కన్నీరుమున్నీరుగా రోదిస్తున్నాయి. గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ మృతదేహాన్ని గుర్తించడంతో ఆయన కుటుంబసభ్యులకు అప్పగించారు. సోమవారం ఆయనకు అంత్యక్రియలు నిర్వహిస్తున్నారు.

## భారత్ రిక్వెస్ట్‌తో భూ సరిహద్దులు తెరిచిన ఇరాన్



**ఇరాన్-నవభూమి:** గడిచిన మూడు నాలుగు రోజులుగా ఇరాన్, ఇజ్రాయేల్ పరస్పర దాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఇరాన్‌లోని భారతీయ విద్యార్థులపై భద్రతపై ఆందోళన నెలకుంది. ఈ నేపథ్యంలో వారిని సురక్షితంగా తరలించేందుకు భారత్ చేసిన విజ్ఞప్తిపై ఇరాన్ సోమవారం స్పందించింది. తమ దేశ గగనతలాన్ని తాత్కాలికంగా మూసివేసినప్పటికీ అన్ని భూ సరిహద్దులు తెరిచి ఉన్నాయని, వాటి ద్వారా భారతీయ పౌరులు బయటకు వెళ్లొచ్చని ఇరాన్ విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. భారత రాయబార కార్యాలయానికి సురక్షిత తరలింపు కోసం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు ఇరాన్ స్పష్టం చేసింది. భారతీయ విద్యార్థుల భద్రతపై తీవ్ర భయాందోళనలు వ్యక్తమవుతోన్న తరుణంలో ఇరాన్ ఈ నిర్ణయం తీసుకుంది.

'ప్రస్తుత పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, విమానాశ్రయాలు మూసివేయడం వల్ల.. అనేక దేశాలు తమ రాయబారులని, పౌరులని తరలించాలనే అభ్యర్థనల నేపథ్యంలో భూసరిహద్దులు పూర్తిగా తెరిచి ఉంచుతున్నాం' అని వెల్లడించింది. భారత పౌరులు లేదా దౌత్యవేత్తలు ఇరాన్ నుంచి వెళ్లాలంటే వారి పేరు, పాస్‌పోర్ట్ నంబర్, వాహన వివరాలు, ప్రయాణ సమయం, ఎంచుకున్న సరిహద్దు మార్గాన్ని ముందుగా తెలియజేయాలని, తద్వారా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవచ్చని ఇరాన్ జనరల్ ప్రోటోకాల్ విభాగం తెలిపింది. ఇరాన్‌లో చిక్కుకున్న భారతీయులను తక్షణమే తరలించాలని కేంద్రం, తెలంగాణ ప్రభుత్వాలకు హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన ఒవైసీ రిక్వెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

**ఇరాన్‌లో చిక్కుకున్న భారతీయులు**

ఇజ్రాయేల్-ఇరాన్ మధ్య పెరుగుతున్న ఘర్షణలో 1600 మందికిపైగా భారతీయులు ఇరాన్‌లోని వివిధ నగరాల్లో చిక్కుకుపోయారు. వీరిలో 1,500 మందికి పైగా విద్యార్థులు ఉండగా.. అత్యధికులు జమ్మూ కాశ్మీర్ ప్రాంతానికి చెందినవారు ఉన్నారు. అటు, ఇరాన "లోని కొందరు విద్యార్థులను తాత్కాలికంగా సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నామని, అలాగే ఇతర మార్గాలను కూడా పరిశీలిస్తున్నామని భారత విదేశాంగ శాఖ పేర్కొంది.'ఇరాన్‌లో భారత రాయబార కార్యాలయం భద్రతా పరిస్థితిని నిరంతరం గమనిస్తోంది. విద్యార్థులతో టచ్‌లో ఉంటూ అవసరమైతే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తోంది"' అని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.ఇరాన్‌లో ఉన్న భారతీయులు ఆందోళనకు గురికావద్దని, స్థానిక అధికారుల సూచనలను పాటించాలని రాయబార కార్యాలయం సూచించింది. అలాగే, ఎంబసీ సోషల్ మీడియా ఖాతా ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుని అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది.

## 150 డాలర్లకు చమురు!



**న్యూఢిల్లీ-నవభూమి:** ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంతో ముడి చమురు ధర మళ్లీ సెగలు కక్కుతోంది. శనివారం ఒక్కరోజే బ్రెంట్ రకం పీపా (బ్యారెల్) చమురు ధర 13% పెరిగి 78 డాలర్లకు చేరింది. చమురు ధర గత ఐదు నెలల్లో ఈ స్థాయికి చేరడం ఇదే మొదటిసారి. ప్రస్తుతం 75 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇజ్రాయెల్ తమపై దాడులు చేస్తున్న నేపథ్యంలో.. పర్షియన్ గల్ఫ్ నుంచి ప్రపంచదేశాలకు చమురు సరఫరాలో కీలకమైన హోర్ముజ్ జలసంధిని మూసేయాలన్న ప్రతిపాదనను ఇరాన్ పరిశీలిస్తోంది. అది జరిగినా.. లేక ఈ ప్రాంతంలో అమెరికాకు మిత్రుడైన సౌదీ అరేబియా చమురు క్షేత్రాలపై ఇరాన్ దాడులకు దిగినా పీపా చమురు ధర 120 నుంచి 150 డాలర్లకు చేరే ప్రమాదం ఉందని రాబో బ్యాంకు ఇంటర్నేషనల్ గ్లోబల్ స్ట్రాటజిస్ట్ మైఖేల్ ఇవిరీ ఇప్పటికే హెచ్చరించారు. ప్రస్తుత ధరతో పోలిస్తే ఇది 103 శాతం ఎక్కువ.

యూఎస్ ఎనర్జీ ఇన్ఫర్మేషన్ అడ్మినిస్ట్రేషన్ గణాంకాల ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా రోజుకు సగటున 103 మిలియన్ బ్యారెళ్ల చమురు ఉత్పత్తి అవుతోంది. అందులో ఇరాన్ వాటా (రోజుకు) 32 లక్షల బ్యారెళ్లు. అందులో 15 నుంచి 20 లక్షల బ్యారెళ్లను ప్రపంచంలోని వివిధ దేశాలకు ఎగుమతి చేస్తుంది. అలాగే.. అమెరికా, రష్యా తర్వాత ప్రపంచంలోనే మూడో అతిపెద్ద సహజవాయు ఉత్పత్తిదారు ఇరాన్. రోజుకు సగటున 275 బిలియన్ క్యూబిక్ మీటర్ల సహజవాయువును ఆ దేశం ఉత్పత్తి చేస్తుంది. అంతర్జాతీయ ఉత్పత్తిలో అది దాదాపు 6.5 శాతం. ఇరాన్‌ప్రధాన ఆదాయ వనరులు.. ఈ చమురు, సహజవాయు నిక్షేపాలే. అందుకే.. ఆ దేశంపై యుద్ధంలో భాగంగా తొలి దశలో అణు, సైనిక స్థావరాలపై బాంబులు కురిపించిన ఇజ్రాయెల్ తాజాగా చమురు, సహజవాయు క్షేత్రాలపై దృష్టి సారించింది. అందులో భాగంగానే ఇరాన్‌లోని సౌత్ పార్స్ గ్యాస్ ఫీల్డ్‌పై డ్రోన్ దాడి చేసింది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద సహజవాయు రిజర్వు. ఈ దాడితో ఇరాన్ ఆ క్షేత్రంలో సహజవాయు ఉత్పత్తిని పాక్షికంగా నిలిపివేయాల్సి వచ్చింది. ఫలితంగా 12 మిలియన్ క్యూబిక్ మీటర్ల మేర గ్యాస్ ఉత్పత్తి ఆగిపోయింది. ఇజ్రాయెల్ తన దూకుడును ఇలాగే కొనసాగించి ఇరాన్ ఇంధన క్షేత్రాలపై మరింత పెద్ద ఎత్తున దాడులు చేస్తే ఆ ప్రభావం అంతర్జాతీయ ముడిచమురు, సహజవాయు సరఫరా చైన్‌పై తీవ్రంగా పడే ప్రమాదం ఉందని ఇంధన రంగ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా.. ఖార్గ్ ఐలండ్ వంటివాటిపై దాడులు జరిగితే మరింత ప్రభావం ఉంటుందని హెచ్చరిస్తున్నారు.

## ప్రపంచంలో బడికెళ్లని పిల్లలు 27.2 కోట్లు



**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రపంచవ్యాప్తంగా పాఠశాలకు వెళ్లని పిల్లల సంఖ్య ప్రస్తుతం దాదాపు 27.2 కోట్లుగా ఉందని ఐక్యరాజ్యసమితికి చెందిన యునెస్కో గ్లోబల్ ఎడ్యుకేషన్ మానిటరింగ్ టీమ్ (జీఈఎం) తాజా నివేదిక పేర్కొంది. ఇది గత అంచనాల కంటే 2.1 కోట్లు ఎక్కువని తెలిపింది. ప్రాథమిక పాఠశాల వయస్సు పిల్లల్లో 11 శాతం మంది (7.8 కోట్లు), లోయర్ సెకండరీ స్కూల్ వయస్సు కౌమారదశ పిల్లల్లో 15 శాతం మంది (6.4 కోట్లు), అప్పర్ సెకండరీ స్కూల్ వయస్సు వాళ్లలో 31 శాతం మంది (13 కోట్లు) పాఠశాలకు దూరంగా ఉన్నారని వెల్లడించింది. పాఠశాలకు వెళ్లని పిల్లల పెరుగుదలకు ప్రధానంగా రెండు కారణాలు ఉన్నాయని పేర్కొంది. 80 లక్షల మంది (38 శాతం) పెరుగుదలకు కొత్త ఎన్‌రోల్‌మెంట్, అటెండెన్స్ డేటా లేకపోవడం కారణమని పేర్కొంది. 2021లో అఫ్గానిస్థాన్‌లో సెకండరీ విద్యలో చేరే విద్యార్థినులపై విధించిన నిషేధం కూడా ఇందుకు దోహదం చేసిందని వెల్లడించింది. మరోవైపు అప్‌డేట్ చేసిన యూఎన్ జనాభా అంచనాల కారణంగా మరో 1.3 కోట్ల మంది (మిగతా 62 శాతం) పెరిగారని, ఇది మరొక కారణమని తెలిపింది.

### భారీ వర్షాలకు దేశ వ్యాప్తంగా 25 మంది మృతి

**న్యూఢిల్లీ-నవభూమి:** భారీ వర్షాల కారణంగా ఆదివారం 24 గంటల వ్యవధిలో దేశ వ్యాప్తంగా 25 మంది మరణించారు. పిడుగుపాటు, కరెంటు షాక్‌లు, నీటిలో మునిగిపోవడం వంటి కారణాలతో ప్రాణాలు కోల్పోయారు. ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, గుజరాత్, మహారాష్ట్ర, హిమాచల్ ప్రదేశ్‌ల్లో ఈ దుర్ఘటనలు చోటు చేసుకున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని బల్లియా జిల్లాలో పిడుగు పడి 13 ఏళ్ల బాలిక మరణించింది. బిజ్నోర్ జిల్లాలో మరో బాలిక వర్షం నీటిలో స్నానం చేస్తుండగా, ఆకస్మికంగా డ్రెయిన్ పొంగడంతో అందులో కొట్టుకుపోయింది. యమునానగర్ జిల్లా సోన్‌బర్సా గ్రామం లో అర్ధరాత్రి పిడుగు పడడంతో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మరణించారు.



## బీట్‌రూట్ ప్రయోజనాలెన్నో

విటమిన్లు, ప్రొటీన్లు పుష్కలంగా ఉండే బీట్‌రూట్ తినడానికి చాలామంది ఇష్టపడరు. కానీ దీనిని రోజూ తినడం వలన బోలెడు ప్రయోజనాలు ఉన్నాయి. ఆ వివరాలివి..

బీట్‌రూట్ ప్రయోజనాలెన్నో

విటమిన్లు, ప్రొటీన్లు పుష్కలంగా ఉండే బీట్‌రూట్ తినడానికి చాలామంది ఇష్టపడరు. కానీ దీనిని రోజూ తినడం వలన బోలెడు ప్రయోజనాలు ఉన్నాయి. ఆ వివరాలివి.. బీట్‌రూట్‌లో సహజ నైట్రేట్‌లు పుష్కలంగా ఉంటాయి. అవి రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఇందులోని విటమిన్ బి, సిలు రక్తపోటును నియంత్రించి, గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి.

బీట్‌రూట్ శరీరంలోని విష పదార్థాలను తొలగిస్తుంది. కాలేయ ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

బీట్‌రూట్‌లో ఐరన్ ఉంటుంది. ఇది రక్తహీనతను తగ్గిస్తుంది. పీచు పదార్థాలు జీర్ణవ్యవస్థను పనితీరును మెరుగుపరుస్తాయి. బీట్‌రూట్‌తో ఆరోగ్యమే కాదు అందమూ సొంతమవుతుంది. దీనిలోని విటమిన్లు చర్మాన్ని నిగారింపుకు సహాయపడతాయి. మొటిమలు మచ్చలను యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు, విటమిన్ సి తగ్గిస్తాయి. కాబట్టి అప్పుడప్పుడు బీట్‌రూట్ రసాన్ని ముఖానికి రాసుకోవాలి.



# అచ్చం సూర్యకాంతంలా మురిపిస్తున్న మంజూష





వెన్నెతెరపై చెరగని ముద్ర వేసిన నటి సూర్యకాంతంలా నటించి, రీల్ వీడియోల ద్వారానే కోట్లాదిమందిని మురిపిస్తున్న తెలుగు యువతి మంజూష ముక్కవిల్లి... నటన పట్ల ఉన్న అభిరుచిని సోషల్ మీడియా వేదికగా ప్రపంచానికి పరిచయం చేస్తూ, టాలీవుడ్ తారల ప్రశంసలు అందుకుంటోంది. "ఒక అభిరుచి... చిన్నప్పుడే నాలో బలంగా నాటుకుపోయింది. అది మరేదో కాదు... నటించాలన్న తపన. నాకు తెలియకుండానే నాలోని నటుణ్ణి బయటకు తీసే ప్రయత్నం ఎప్పటికప్పుడూ చేస్తూనే ఉన్నాను. బడికి వెళ్లే రోజుల్లో..అచ్చం సూర్యకాంతంలా అలనాటి అరుదైన నటి సూర్యకాంతం. పాత్ర ఏదైనా పరకాయ ప్రవేశం చేసి...మరెవరికీ సాధ్యంకాదన్న రీతిలో అభినయించి... తెలుగు తెరపై తనదైన ముద్ర వేశారు. టాలీవుడ్ తారల ప్రశంసలు సైతం అందుకున్న మంజూషతో ముచ్చట్లు.

చిన్నప్పుడే నాలో బలంగా నాటుకుపోయింది. అది మరేదో కాదు... నటించాలన్న తపన. నాకు తెలియకుండానే నాలోని నటుణ్ణి బయటకు తీసే ప్రయత్నం ఎప్పటికప్పుడూ చేస్తూనే ఉన్నాను. బడికి వెళ్లే రోజుల్లో... కాలేజీలో చదివే సమయంలో... అవకాశం దొరికినప్పుడల్లా అలనాటి మేటి తారల్లా అభినయిస్తూ వస్తున్నాను. నటులే కాదు... ఇంట్లోవాళ్లు, సన్నిహితులను అనుకరించడం కూడా నాకు ఒక అలవాటుగా మారిపోయింది. అమ్మమ్మలు, బామ్మలు, తాతయ్యలు... ఇలా పెద్దవాళ్ల హావభావాలను సరదాగా నాలో పలికిస్తుండేదాన్ని. దాంతోపాటు పాటలు పాడేదాన్ని. డ్యాన్స్ చేసేదాన్ని. చూసినవాళ్లందరూ బాగా ఆస్వాదించేవారు. అభినందించేవారు. వారి పొగడ్తలు నాకు మరింత ప్రోత్సాహాన్ని, ఉత్సాహాన్ని ఇచ్చేవి. అలా మొదలైంది నా ఈ ప్రయాణం. మా ఊరు భద్రాచలం. నేను అక్కడే పుట్టి పెరిగాను. 2010లో హైదరాబాద్‌లో ఎంబీయే పూర్తయింది. ఉద్యోగం... పెళ్లి...డిగ్రీ అవ్వగానే ఓ ఆంగ్ల పత్రికలో ఏడాదిన్నర సేల్స్, మార్కెటింగ్ విభాగంలో పని చేశాను. తరువాత ఆరేళ్లు రేడియో సిటీలో ఉద్యోగం. అక్కడ మార్కెటింగ్‌తో పాటు ప్రకటనలకు వాయిస్ ఓవర్ ఇచ్చేదాన్ని. అదే సమయంలో నాకు పెళ్లయింది. మావారు సాఫ్ట్‌వేర్ రంగంలో ఉన్నారు. తన ఉద్యోగ నిమిత్తం ఫ్రాన్స్‌కు వెళ్లాం. కొన్నాళ్లకు తిరిగి భారత్‌కు వచ్చేశాం. ఆయనకు మంచి ఉద్యోగ అవకాశం రావడంతో 2021లో అమెరికాకు పయనమయ్యాం. ప్రస్తుతం ఇక్కడే నివాసం.

**అమెరికా వచ్చాక...**మొదటి నుంచీ అందర్నీ అనుకరించడంవల్ల క్రమంగా నా ఆసక్తి నటన వైపు మళ్లింది. అమెరికా వచ్చాక అనిపించింది... ఒక ప్రయత్నం చేద్దామని. ఒకప్పుడంటే సినిమాలు, టీవీలు మినహా వేరే అవకాశాలు ఉండేవి కావు. కానీ ఇప్పుడు సామాజిక మాధ్యమాల వల్ల మన ప్రతిభ ప్రపంచానికి చూపడానికి అనువైన ఒక చక్కని వేదిక అందుబటాలో ఉంది కదా. దాని ద్వారా నాలోని నటిని సంతృప్తి పరచాలని అనుకున్నా. చిన్నప్పటి నుంచీ ఇమిటేట్ చేస్తున్నాను కాబట్టి... కంటెంట్ కూడా దానికి సంబంధించే పెట్టాలనుకున్నా. అలా మూడేళ్ల కిందట ఇన్‌స్టాగ్రామ్‌లో నా పేరు మీదనే ఒక చానల్ ప్రారంభించాను.

**నిర్మలమ్మ గారి రీల్‌తో...**

చదువుకొనే రోజుల్లో డ్రామా, డ్యాన్స్ ప్రదర్శనలు ఇచ్చేదాన్ని. కాలేజీలోనే కాదు... బయటి వేదికలపై కూడా. కానీ ఎవరి దగ్గరా శిక్షణ తీసుకోలేదు. అన్నీ నాకు నేను చూసి నేర్చుకున్నవే. ఇన్‌స్టాలో చిన్న చిన్న వీడియోలు చేసి పెట్టాను కానీ... వాటికి అంత గుర్తింపు రాలేదు. 'శ్రీ కనకమహాలక్ష్మి రికార్డింగ్ డ్యాన్స్ ట్రూప్' చిత్రంలో నిర్మలమ్మ గారు నటించిన కోడి సన్నివేశం ఒకటి ఉంటుంది. ఆ బిట్ నేను చేశాను. దానికి మంచి స్పందన వచ్చింది. లక్షల మంది వీక్షించారు. అంతకు మించి షేర్ చేశారు. నాకు మంచి గుర్తింపు తెచ్చింది. ఆ ఉత్సాహంతో సూర్యకాంతం గారిని అనుకరించే ధైర్యం చేశా.

**'ఏంటి నేను ఇంత లావున్నానా'...**

అయితే నాకు బాగా పేరు వచ్చింది మాత్రం సూర్యకాంతం గారి వీడియోతో. రేలంగి గారితో కలిసి ఆమె నటించిన 'ఏంటి నేను ఇంత లావున్నానా' సన్నివేశం ఒకటి ప్రయత్నించాను. ఆ రీల్‌కు ఊహించనంత స్పందన లభించింది. సామాజిక మాధ్యమాల్లో తెగ చక్కర్లు కొట్టింది. నాకు బాగా పేరు వచ్చింది. ఇక అక్కడి నుంచి వెనక్కి తిరిగి చూసుకోలేదు. ఏ వీడియో పెట్టినా లక్షల్లో వ్యూస్. తరువాత ఛాయాదేవి గారిని అనుకరించాను. వాటికీ విపరీతమైన ఆదరణ లభించింది. వాస్తవానికి ఆ సలహా ఇచ్చింది రఘు కుంచె గారు. 'మీరు ఛాయాదేవి గారి పాత్రలు కూడా ప్రయత్నించండి. బాగా చేస్తారు' అన్నారు. ఆయన చెప్పాకే ఆవిడవి మొదలుపెట్టాను.

**ఐదు వందలకు పైనే...**

ఇప్పటివరకు నేను ఐదు వందలకు పైగా వీడియోలు చేశాను. ఇన్‌స్టాలో లక్షన్నర మంది సబ్‌స్క్రైబర్స్ ఉన్నారు. అత్యధికంగా చూసిన వీడియో సూర్యకాంతం గారిది. దానికి వ్యూస్ రెండు కోట్లు దాటాయి. ఆ తరువాత వరుసలో బ్రహ్మానందం, నిర్మలమ్మ, ఛాయాదేవి గారి వీడియోలు. అన్నీ నా మొబైల్ ఫోన్‌తోనే తీస్తాను. ముందుగా సన్నివేశం ఏంటనేది నిర్ణయించుకొని, ఓ అరగంట సాధన చేసి, నటిస్తాను. ఎడిటింగ్ లాంటివన్నీ నేనే చూసుకొంటాను. ఒక్కో వీడియోకు సగటున ఐదు లక్షల వ్యూస్ వస్తాయి. కాస్ట్యూమ్స్ ఇంట్లో ఉన్నవాటితోనే సరిపెడుతుంటా. అవి కుదరకపోతే షాపింగ్ చేస్తాను. కొన్ని భారత్ నుంచి కూడా తెప్పిస్తుంటాను. ఇక్కడ ఒక్కటే చెప్పదలుచుకున్నాను... సామాజిక మాధ్యమాలవల్ల ప్రతికూలతలు, అలాగే అనుకూలతలు కూడా ఉన్నాయి. దాన్ని మనం ఎలా ఉపయోగించుకొంటామనేది ముఖ్యం. ఒకప్పుడు నేరుగా వెళ్లి వేషాలు అడగాలంటే భయపడేదాన్ని. కానీ రీల్స్ వల్ల నాకు ఆ భయం పోయింది. నన్ను నేను ప్రపంచానికి పరిచయం చేసుకోగలిగాను. ఇది నాకు ఎంతో సంతృప్తిని, సంతోషాన్ని ఇస్తోంది. కాస్త గర్వంగానూ అనిపిస్తుంది."

**మధుర జ్ఞాపకాలెన్నో...**

ప్రముఖ నటుడు హర్షవర్ధన్ గారు ఒక ఇంటర్వ్యూలో నా గురించి ప్రత్యేకంగా చెప్పారు. సూర్యకాంతంలా బాగా నటిస్తున్నానని. ఆ వీడియో ఎవరో నాకు పంపించారు. చూసి ఆశ్చర్యపోయాను. ఆయనతో నాకు పరిచయం లేదు. ఒక మెసేజ్ కూడా పంపారు... 'ఆ బాడీ లాంగ్వేజ్, ఆ వాయిస్ అనుకరణ అంత సులువు కాదు. కానీ మీరు సూర్యకాంతంలా అతికినట్టు చేస్తున్నారు. నేను మీకు పెద్ద అభిమానిని. మా కుటుంబం అంతా కూర్చొని మీ వీడియోలు చూస్తాం' అని. అలాగే సంగీత దర్శకుడు తమన్ తన ఇన్‌స్టా స్టోరీలో నా వీడియోలు షేర్ చేశారు. చార్మి, అవసరాల శ్రీనివాస్, నందినీరెడ్డి లాంటి పరిశ్రమ ప్రముఖులు అభినందన మెసేజ్‌లు పంపడమే కాదు, వాటిని ఇతర సామాజిక మాధ్యమాల్లో పంచుకొంటున్నారు కూడా. కొంతమంది అసిస్టెంట్ డైరెక్టర్‌లు, సినిమాటోగ్రాఫర్‌లు 'అవకాశం వస్తే సినిమాల్లో నటిస్తారా' అని అడుగుతున్నారు. తప్పకుండా చేస్తానని వారికి చెప్పాను. నా లక్ష్యం కూడా అదే.

**అదే నా బలం...**

నేను చిన్నప్పటి నుంచీ సూర్యకాంతం, నిర్మలమ్మ సినిమాలు ఆసక్తిగా చూసేదాన్ని. దాంతో వాళ్ల నటన మీద కొంత అవగాహన వచ్చింది. ప్రత్యేకించి సూర్యకాంతాన్ని అనుకరించడం చాలా కష్టమనేది చాలామంది చెప్పే మాట. ఆవిడ డైలాగ్ డెలివరీ వేగంగా సాగిపోతుంది. డైలాగ్‌కు డైలాగ్‌కు మధ్య విరామం ఉండదు. నటనలో, మాటలో ఫోర్స్ ఉంటుంది. కానీ ఏదీ తెచ్చిపెట్టుకున్నట్టు కాకుండా, ఎంతో సహజంగా అనిపిస్తుంది. ఇంకో ప్రత్యేకత ఏంటంటే... నిలుచున్న మనిషి నిలుచున్నట్టే, కదలకుండా డైలాగులు చెప్పేస్తారు. అలా మా ఇంట్లో నాయనమ్మలు, అమ్మమ్మలను చూసేదాన్ని. వాళ్లను అనుకరించడంవల్ల ఇప్పుడు నేను ఇంత బాగా చేయగులుగుతున్నాను. కాంచన, భానుమతి, బ్రహ్మానందం, కొవ్వై సరళ, ఆమని, సౌందర్య తదితరులని కూడా అనుకరిస్తుంటాను. ఎవరినైనా చూస్తే వారి హావభావాలను వెంటనే పట్టేయగలను. అదే నా బలం.

# లోతులన్నీ దాటి పైకి వచ్చిన అర్చన!



ప్రమాదాలకు అంచులేదన్నట్లుగా సాగే 'ఫ్రీడైవింగ్' ప్రపంచంలో... ఊపిరి బిగబట్టి, ఊహించలేని లోతుల్లో భారత తీరాలకు అంతరించని గుర్తింపును తీసుకొచ్చిన మహిళ అర్చన శంకర్ నారాయణన్. సంప్రదాయ కుటుంబంలో పెరిగి, న్యాయవాదిగా ఉన్న ఆమె... స్కూబా డైవింగ్‌తో మొదలైన ఆసక్తిని అభిరుచిగా మలచుకొని, కఠోర శిక్షణతో అద్భుత విజయాలను అందుకున్నారు. కేవలం ఆత్మవిశ్వాసంతో సాగిన ఈ లోతైన ప్రయాణంలో తొమ్మిది జాతీయ రికార్డులు ఆమెను చరిత్రలో నిలిపాయి.

ఎలాంటి పరికరాలు లేకుండా ఊపిరి బిగపట్టి లోతైన నీళ్లలోకి డైవ్ చేయడమే ఫ్రీ డైవింగ్. ఎంతో కష్టమైన, క్లిష్టమైన ఈ క్రీడలో పైచేయి సాధించడమే కాకుండా, ఏకంగా తొమ్మిది జాతీయ రికార్డులను నెలకొల్పారు చెన్నైకి చెందిన 32 ఏళ్ల అర్చన శంకర నారాయణన్. ఈ మహిళా డైవర్ గురించిన ఆసక్తికరమైన విశేషాలివి.

ఆరేళ్ల కిందట... కొత్త సంవత్సర వేడుకల కోసం అండమాన్‌కు వెళ్లినప్పుడు, అర్చనకు మొదటిసారిగా డైవింగ్ చేసే అవకాశం దొరికింది. అలా జీవితంలో మొదటిసారిగా స్కూబా డైవింగ్ చేశారామె. ఆ అనుభవం గురించి వివరిస్తూ... "నాకా అనుభవం ఎంతో బాగా నచ్చింది. నీటి అడుగున దాగి ఉండే అద్భుతమైన ప్రపంచాన్ని నేనప్పుడు మొదటిసారిగా చూడగలిగాను. సముద్రంతో తక్షణ అనుబంధం ఏర్పడిపోయిన భావనకు లోనయ్యాను. నీటి ప్రపంచంలో నెలకొని ఉండే ప్రశాంతత, నిశ్శబ్దం నన్నెంతో అబ్బురపరిచాయి. అలా మొదటి అనుభవంతోనే డైవింగ్‌కు ఎంతో దగ్గరైపోయాను. నా భవిష్యత్తు డైవింగ్‌తో ముడిపడి ఉందని అనిపించింది. కానీ అప్పటికే న్యాయవాద వృత్తిలో ఉన్నాను. కాబట్టి డైవింగ్ పట్ల ఏర్పడిన మక్కువను నా తల్లితండ్రులు అర్థం చేసుకోలేకపోయారు. అది ప్రాణాంతకమైన క్రీడ కాబట్టి వాళ్లు బాగా భయపడిపోయారు. మాది సంప్రదాయ తమిళ కుటుంబం. న్యాయవాద వృత్తిని వదిలేసి, ప్రాణాంతకమైన డైవింగ్‌లో కొనసాగాలనే నా కోరికను మొదట్లో వ్యతిరేకించిన తల్లితండ్రులు చివరకు అర్థం చేసుకుని ప్రోత్సహించారు. ఇప్పుడు నన్ను చూసి గర్వపడుతున్నారు" అంటూ తన డైవింగ్ ప్రయాణాన్ని వివరిస్తున్నారు అర్చన.

మక్కువతో మథించి...ఆ ప్రయాణంలో భాగంగా మొదట బహిరంగ జలాల స్కూబా అడ్వాన్స్‌డ్ సర్టిఫికేషన్‌ను పొంది, రెస్క్యూ డైవర్‌గా మారారు. ఆ తర్వాత, ఎటువంటి ఆక్సిజన్ ఆసరా లేకుండా ఫ్రీడైవింగ్ చేసే భారతదేశానికి చెందిన శుభమ్ పాండే వీడియోలు చూసి అతని నుంచి ఎంతో ప్రేరణ పొందారు. ఆ సందర్భం గురించి మాట్లాడుతూ.. "నన్నీ క్రీడ విపరీతంగా ఆకర్షించింది. కేవలం రెస్క్యూ డైవర్‌గా స్థిరపడిపోకుండా, ఈ క్రీడలో మరింత పరిణతి సాధించాలని అనుకున్నాను. శుభమ్ వీడియోలు చూసిన తర్వాత, అతని దగ్గర శిక్షణ పొందాలని అనిపించింది.

దాంతో బాలి వెళ్లి, భారతీయ అగ్ర ఫ్రీడైవింగ్ శిక్షకుల్లో ఒకడైన శుభమ్ దగ్గర శిక్షణ తీసుకున్నాను. ఆ తర్వాత, ఆసియాలోని సుప్రసిద్ధ ఫ్రీడైవింగ్ స్కూల్, ఆప్నియా బాలిలో కూడా శిక్షణ పొందాను" అంటూ చెప్పుకొచ్చారు అర్చన. శిక్షణలో భాగంగా ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచుకోవడం కోసం విజువలైజేషన్, బ్రెత్‌వర్క్, ధ్యానం... సాధన చేశారామె. డయాఫ్రమ్ బ్రీదింగ్ లాంటి శ్వాస నైపుణ్యాలను సాధన చేయడం ద్వారా డైవింగ్ నైపుణ్యాన్ని పెంచుకోవడంతో పాటు, మహాసముద్రంలో ఆత్మవిశ్వాసంతో డైవింగ్ చేయగలిగే సామర్థ్యం కూడా పెరిగిందని అంటున్నారామె. అలాగే థాయిల్యాండ్‌లోని కొ టావోలో కైజెన్ ఫ్రీడైవింగ్‌లో కూడా అర్చన శిక్షణ తీసుకున్నారు. ఫ్రీడైవింగ్ ప్రపంచ రికార్డులు, 100 మీటర్లను అధిగమించాయి కాబట్టి భారతదేశ డైవర్లు ఈ క్రీడలో పైచేయి సాధించడానికి కఠోర శిక్షణ పొందడం అవసరమని గ్రహించిన అర్చన, ప్రస్తుతం తన శిక్షణ తీవ్రతను పెంచారు. "ఆగష్టు 1 నుంచి 3 వరకు, ఇండోనేషియాలోని, నార్త్ సులవేసిలో జరగబోయే మనాడొ డెప్త్ కాంపిటీషన్‌లో నెగ్గడం కోసం, శుభమ్ పాండేతో కలిసి ఇండోనేషియాలోని అమెద్‌లో శిక్షణ తీసుకుంటున్నాను" అంటూ చెప్పుకొస్తున్నారు.

నీళ్ల అడుగుకి డైవ్ చేయడం, సులభతరమైన క్రీడలాగే అనిపించవచ్చు. కానీ నీళ్లలో లోతుకు ప్రయాణించేకొద్దీ నీటి ఒత్తిడి పెరిగిపోతుంది. ఆక్సిజన్ మోతాదులు తగ్గిపోతాయి. దాంతో మెదడుకు సరిపడా ఆక్సిజన్ అందక స్పృహ కోల్పోయే ప్రమాదం ఉంటుంది. ఊపిరితిత్తుల మీద ఒత్తిడి పెరిగి, అవి కుంచించుకుపోతాయి. నీటి ఒత్తిడిలో చోటుచేసుకునే మార్పుల వల్ల కళ్లు, చెవులు, సైనస్‌లు, ఊపిరితిత్తులకు గాయలయ్యే అవకాశాలుంటాయి. లోతుకు చేరుకున్న తర్వాత అంతే వేగంగా నీళ్ల పైకి చేరుకునే వీలుండదు. అలా లోతు నుంచి వేగంగా నీటి పైకి ప్రయాణిస్తే, రక్తంలో నైట్రోజన్ బుడగలు ఏర్పడి, డీకంప్రెషన్ సిక్‌నెసకు గురవుతారు.

లోతులన్నీ నెగ్గి...అర్చన తాజాగా ఫిలిప్పైన్స్‌లో జరిగిన రెండు ప్రధాన అంతర్జాతీయ పోటీల్లో ఆరు కొత్త జాతీయ రికార్డులను నెలకొల్పారు. ఈ చెన్నై యువతి, రెండు అంతర్జాతీయ పోటీల్లో ఆరు జాతీయ రికార్డులను బద్దలు కొట్టడంతో పాటు, 35 మీటర్ల జాతీయ రికార్డును నెలకొల్పి, 42 మీటర్ల ఫ్రీడైవింగ్ తో స్వీయ వ్యక్తిగత ప్రతిభను కనబరచడం విశేషం. ఇలా ఏడాది వ్యవధిలో తొమ్మిది రికార్డులను నెలకొల్పిన తొలి భారతీయ మహిళా ఫ్రీడైవర్‌గా చరిత్ర సృష్టించారు. ఫ్రీడైవింగ్ ఊపిరిని బిగపట్టే క్రీడ. ఈ క్రీడలో పాల్గొనే క్రీడాకారులు ఎలాంటి శ్వాస పరికరాలు లేకుండా, నీటి అడుగున వీలైనంత లోతుకు ఫ్రీడైవింగ్ చేస్తూ ఉంటారు. అర్చన, గత నెలలో ఫిలిప్పైన్స్‌లోని మబినిలో జరిగిన ఎఐడిఎ మబిని డెప్త్ క్వెస్ట్‌లో పాల్గొని, తన రికార్డును బద్దలు కొట్టడంతో పాటు నాలుగు జాతీయ రికార్డులతో తన అసమానమైన ప్రతిభను చాటుకున్నారు.

# అందానికి ఆజ్యం



భారతీయుల ఆహారంలో నెయ్యికి ఉన్న ప్రాధాన్యం తెలిసిందే. ఆరాధనలోనూ నెయ్యికి అగ్రాసనమే. ఆజ్యం, ఘృతం దీనికి పర్యాయపదాలు. మనం ఇష్టంగా ఆరగించే నెయ్యిలో ఫ్యాటీ ఆమ్లాలు, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఈ కారణంగానే దీన్ని వందల ఏండ్లుగా భారతీయ సంప్రదాయ సౌందర్య సాధనాల్లో విరివిగా ఉపయోగిస్తున్నారు. ఆజ్యం అందం పెరగడానికీ ఉపకరిస్తుందన్నమాట!

**మాయిశ్చరైజర్‌గా**

నెయ్యి చర్మానికి సహజ మాయిశ్చరైజర్‌గా ఉపయోగపడు తుంది. ఇందులో ఉన్న ఫ్యాటీ ఆమ్లాలు పొడిబారిన చర్మానికి పోషణనిస్తాయి. తేమనిస్తాయి. కొంచెం నెయ్యి తీసుకుని ముఖానికి, శరీరానికి సున్నితంగా మర్దనా చేస్తే సరి. పొడిబారిన చర్మం మళ్లీ హైడ్రేట్ అయిపోతుంది.

**పెదవులకు పూతగా**

మృదువైన పెదవుల కోసం నెయ్యిని పల్చటి పొరలా పూసుకోవాలి. ఇలా చేస్తే పొలుసులు బారిన పెదవులకు హైడ్రేషన్ లభించి తేమతో ఉంటాయి.

హెయిర్ కండిషనర్

నెయ్యిని కొద్ది పరిమాణంలో తీసుకోవాలి. దాన్ని గోరువెచ్చగా వేడిచేయాలి. మాడు, వెంట్రుకలకు పట్టించి ఓ గంటపాటు ఉండనివ్వాలి. తర్వాత షాంపూతో కడిగేసుకోవాలి. ఇలా చేయడం వల్ల కురులకు, మాడుకు మంచి పోషణ లభిస్తుంది. వెంట్రుకలు మృదువుగా, మెరుస్తూ ఉంటాయి.

వయసు పెరుగుదలకు అడ్డుకట్ట

నెయ్యిలోని యాంటీ ఆక్సిడెంట్లు వృద్ధాప్య ఛాయలతో పోరాడతాయి. నెయ్యిని పూసుకొంటే ముఖం మీద ముడతలు, గీతలు తగ్గిపోతాయి.

**కంటికింద వలయాలు**

కండ్ల కింద ఏర్పడే నల్లటి వలయాలు, చర్మం సాగుదలను అరికట్టాలంటే కొద్ది మొత్తంలో నెయ్యిని పడుకునే ముందు కండ్ల కింద రుద్దుకోవాలి.

చర్మం పైపొరకు రక్షణగా..

చర్మం పైపొర సంరక్షణలో, దాన్ని మృదువుగా ఉంచడంలోనూ నెయ్యి సహకరిస్తుంది.

పాదాలకు మలాం

పొడిబారిన, పగుళ్లిచ్చిన మడమలకు పడుకునే ముందు నెయ్యి రాసుకోవాలి. తర్వాత సాక్స్ వేసుకోవాలి. అలా రాత్రంతా ఉంచాలి. దీంతో మొండి చర్మం నుంచి ఉపశమనం లభిస్తుంది.

**మేకప్ రిమూవర్**

మేకప్ తొలగించుకోవడానికి నెయ్యి సహజమైన రిమూవర్‌గా పనికివస్తుంది. ముఖానికి నెయ్యిని అప్లై చేసి మేకప్ పోయేవరకు సున్నితంగా మర్దనా చేయాలి. తర్వాత గోరువెచ్చటి తడిగుడ్డతో తుడుచుకోవాలి. దీంతో చర్మం శుభ్రపడుతుంది. మాయిశ్చరైజ్ కూడా అవుతుంది.

# నేచురల్ హెయిర్ కలర్స్



హెయిర్‌డైస్ వేసుకున్నప్పుడు అవి జుట్టుకు సరిపడకపోవడం, కేశాల సహజమైన కాంతి కోల్పోవడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతుంటాయి. వీటికి విరుగుడుగా శిరోజాలకు ఆరోగ్యాన్ని, సహజమైన రంగును ఇచ్చేవి ఉన్నాయి. వాటిలో...

**బ్రౌన్ కలర్ రావాలంటే...**

టేబుల్ స్పూన్ కాఫీ గింజలు లేదా పొడిని కప్పు నీటిలో వేసి బాగా మరిగించి 20 నిమిషాల సేపు చల్లారనివ్వాలి. జుట్టు కాస్త నలుపు రంగు రావాలంటే కాఫీ డికాషన్‌లో పావు టీ స్పూన్ లవంగాల పొడిని కూడా కలిపి మరిగించాలి. ఈ డికాషన్‌ని వడకట్టి, తలకు షాంపూతో స్నానం చేశాక ఈ మిశ్రమాన్ని జుట్టుకంతా పట్టించాలి. 20 నిమిషాల తర్వాత జుట్టును కడిగేసుకోవాలి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే జుట్టు రంగు, ఆరోగ్యం మెరుగుపడుతుంది. డైస్ వాడకం వల్ల కేశాల కు కలిగే హాని కూడా తగ్గుతుంది.

బీట్‌రూట్‌ను పేస్ట్ చేసి, నీళ్లలో కలిపి మరిగించాలి. చల్లారిన తర్వాత వడకట్టిన నీటిని రాత్రి పడుకోబోయే ముందు మాడుకు పట్టించి, వేళ్లతో మసాజ్ చేసుకోవాలి. మరుసటి రోజు ఉదయం తలస్నానం చేయాలి. వారానికి రెండు సార్లు ఇలా చేస్తూ ఉంటే కురులకు కొద్దిగా పర్పుల్ కలర్ వస్తుంది. హెయిర్ కలర్స్ వాడే యువతరపు జుట్టుకు ఇది మంచి ఆప్షన్. చుండ్రు సమస్య కూడా తగ్గిపోతుంది. ముదురు రంగు బంతిపూలను రెండు కప్పుల నీళ్లలో వేసి, కప్పు మిశ్రమం అయ్యేవరకు మరిగించాలి. ఈ నీటిని మాడునుంచి శిరోజాలకు పూర్తిగా పట్టించాలి. గంట తర్వాత శుభ్రపరుచుకోవాలి. తలలో అక్కడక్కడా తెల్లబడిన వెంట్రుకలు ఎర్రగా అవుతాయి. డై వాడేవారి జుట్టు పొడిబారి వెంట్రుకులు బిరుసు అవుతుంటాయి. నివారణకు టేబుల్ స్పూన్ పెరుగులో పెసరపిండి కలిపి, రోజంతా అలాగే ఉంచాలి. తర్వాత రోజు మిశ్రమాన్ని మాడుకు, శిరోజాలకు పట్టించి, గంట తర్వాత తలస్నానం చేయాలి. ఇలా వారానికి ఒకసారి చేస్తే హెయిర్ డై/కలర్‌లలో ఉండే రసాయనాల ప్రభావం తగ్గడమే కాకుండా వెంట్రుకలు మృదువుగా అవుతాయి.

## కూరగాయలతో పచ్చడి



**కావల్సినవి:** క్యారెట్, క్యాప్సికం, ఉల్లిపాయ – ఒక్కోటి చొప్పున, క్యాబేజీ తరుగు – రెండు పెద్ద చెంచాలు, పచ్చిమిర్చి – ఐదు, వెల్లుల్లి తరుగు – పెద్ద చెంచా, ఆవనూనె – పావుకప్పు, ఉప్పు– తగినంత, ఆవపిండి – రెండు చెంచాలు, ఎండుమిర్చి – మూడు, నిమ్మకాయ – ఒకటి, ఆవాలు – చెంచా. తయారీ: క్యారెట్, క్యాప్సికం, ఉల్లిపాయని సన్నగా తరిగి ఈ ముక్కలకు క్యాబేజీ కూడా కలపాలి.

వీటిపై ఆవపిండీ, తగినంత ఉప్పూ వేసి మరోసారి కలపాలి. తరవాత నిలువుగా తరిగిన పచ్చిమిర్చి ముక్కలు వేయాలి. ఇప్పుడు బాణలిలో నూనె వేడిచేసి ఆవాలూ, ఎండుమిర్చీ, వెల్లుల్లి ముక్కలు వేయించి.. ఈ కూరముక్కలపై వేయాలి. చివరగా నిమ్మరసం కలిపితే చాలు. ఇందులో పచ్చిమిర్చి వేస్తాం కాబట్టి కారం అవసరంలేదు.

# లీచీ ఔషధ గుణాలెన్నో



ఎర్రగా చూడగానే తినేయాలనిపించే లీచీ పండు వలన ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. వాటి గురించి తెలుసుకుందాం..

**లీచీ ఔషధ గుణాలెన్నో**

ఎర్రగా చూడగానే తినేయాలనిపించే లీచీ పండు వలన ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. వాటి గురించి తెలుసుకుందాం..

లీచీల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తికి ఊతమిస్తుంది.

ఈ పళ్లలోని ఫైబర్ అజీర్తి, మలబద్దకం సమస్యలను దూరం చేస్తుంది.

లీచీల్లో నీటి శాతం ఎక్కువ. కాబట్టి డీహైడ్రేషన్ ముప్పు తప్పుతుంది.

లిచి పళ్లలోని పొటాషియం రక్తపోటును నియంత్రిస్తుంది. గుండె సమస్యలను ఇది దరిచేరనీయదు.

లీచీల్లో క్యాలరీలు, కొవ్వు తక్కువగా ఉంటాయి. కాబట్టి బరువు నియంత్రణకు ఈ పండ్లు బాగా ఉపయోగపడతాయి.

ఇందులోని టమిన్ సి, యాంటిఆక్సిడెంట్లు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.



# ఫ్లాట్‌గా ట్రేడ్ అవుతున్న దేశీయ సూచీలు.. టాప్ ఫైవ్ స్టాక్స్ ఇవే..



**ముంబై-నవభూమి:**ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ముదురుతున్న ఉద్రిక్తతలు, క్రూడ్ ఆయిల్ ధరల్లో పెరుగుదల కారణంగా స్టాక్ మార్కెట్లు గత శుక్రవారం భారీ నష్టాలను చవిచూశాయి. అయితే ఈ వారాన్ని మాత్రం కాస్త సానుకూలంగా ప్రారంభించాయి. ద్రవ్యోల్బణం తగ్గడం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వడ్డీ రేట్లను అరశాతం మేర తగ్గించడం, సాధారణానికి మించి వర్షపాతం నమోదవుతుందనే అంచనాల కారణంగా మార్కెట్లలో పాజిటివ్ సెంటిమెంట్ నెలకొంది. దీంతో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప లాభాల్లో కొనసాగుతున్నాయి.గత శుక్రవారం ముగింపు (81, 118)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత లాభాల్లోకి దూసుకెళ్లింది. ఒక దశలో ఏకంగా 300 పాయింట్లకు పైగా లాభపడి 81, 409 వద్ద గరిష్టాన్ని తాకింది. అయితే ప్రస్తుతం మళ్లీ కిందకు దిగి వచ్చింది. ప్రస్తుతం ఉదయం 10 గంటల సమయంలో సెన్సెక్స్ 46 పాయింట్ల లాభంతో 81, 170 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 14 పాయింట్ల లాభంతో 24, 732 వద్ద రోజును ముగించింది.సెన్సెక్స్‌లో పీఐ ఇండస్ట్రీస్, ఆయిల్ ఇండియా, సిప్లా, ఎమ్‌సీఎక్స్ ఇండెక్స్, షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా షేర్లు లాభాల్లో ఉన్నాయి. టాటా మోటార్స్, టాటా టెక్నాలజీస్, మేజగాన్ డాక్, హెచ్‌ఎఫ్‌సీఎల్ షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 482 పాయింట్ల నష్టంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 113 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 86.12గా ఉంది.

## ఎఫ్‌డీ రేట్లు తగ్గాయ్

### సంప్రదాయ డిపాజిటర్లకు నిపుణుల సూచనలేంటి?



**న్యూఢిల్లీ-నవభూమి:**ఈ ఏడాది మొదలు ఇప్పటిదాకా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ప్రతీ ద్రవ్యసమీక్షలోనూ వడ్డీరేట్లను తగ్గిస్తూనే ఉన్నది. గత మూడు ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షల్లో రెపో రేటును 100 బేసిస్ పాయింట్లు (1 శాతం) తగ్గించింది. ఇటీవలి ద్రవ్యసమీక్షలోనైతే ఒకేసారి 50 బేసిస్ పాయింట్లు (అర శాతం) కోత పెట్టింది. దీంతో బ్యాంకులూ రుణాలపై వడ్డీరేట్లను తగ్గించేస్తున్నాయి. పైగా తాజా ద్రవ్యసమీక్షలో నగదు నిల్వల నిష్పత్తి (సీఆర్ఆర్)ని 1 శాతం తగ్గిస్తున్నట్టు ఆర్బీఐ ప్రకటించింది. ఈ నిర్ణయం బ్యాంకింగ్ వ్యవస్థలోకి అదనంగా రూ.2.5 లక్షల కోట్ల నిధులు వచ్చేలా చేస్తున్నది. ఫలితంగా ఇప్పుడు బ్యాంకులకు నగదు కొరతనే లేకుండా పోతున్నది. దాంతో ఫిక్స్‌డ్ డిపాజిట్ల (ఎఫ్‌డీ)కు అధిక వడ్డీరేట్లు ఇవ్వాల్సిన పరిస్థితి బ్యాంకులకు లేదనే చెప్పొచ్చు. అటుఇటుగా అన్ని బ్యాంకులూ తమ ఎఫ్‌డీలపై వడ్డీరేట్లను సవరిస్తూపోతున్నాయిప్పుడు. ఇప్పటికే ఎఫ్‌డీలపై వడ్డీరేట్లు 30-70 బేసిస్ పాయింట్లు తగ్గాయని ఎస్బీఐ రిసెర్చ్ నివేదిక చెప్తున్నది.ఫిక్స్‌డ్ డిపాజిట్ ఇన్వెస్టర్లు తమ రాబడులు వేగంగా తగ్గిపోతున్నాయన్నది గుర్తుంచుకోవాలి. రెపో రేటు 5.50 శాతానికి దిగింది. గత ఏడాది వరకు ఇది 6.50 శాతంగా ఉండేది. నిజానికి ద్రవ్యోల్బణం ఇప్పుడు ఆర్బీఐ ఆమోదయోగ్య స్థాయికి దిగువనే ఉన్నది. ఈ క్రమంలో జీడీపీ బలోపేతంపైనే ఆర్బీఐ దృష్టి పెడుతుందన్నది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దీంతో రాబోయే ద్రవ్యసమీక్షల్లోనూ రెపో రేటు మరింతగా తగ్గే వీలు లేకపోలేదు. ఇదే జరిగితే ఎఫ్‌డీలపై పెట్టుబడులు నిరర్థకమే. ముఖ్యంగా సంప్రదాయ ఇన్వెస్టర్లు, సురక్షిత పెట్టుబడులను ఆశించే సీనియర్ సిటిజన్లకు ఇది ఇబ్బందికరమే. సేవింగ్స్ అకౌంట్లపైనా వడ్డీరేట్లు 2.7 శాతానికి దిగజారిపోయాయి. ఈ నేపథ్యంలో ఎఫ్‌డీలపైనా ఇంచుమించుగా ఇదే స్థాయిలో వడ్డీరేట్లు స్థిరపడే అవకాశాలున్నాయి. మరి నిపుణులు ఏం చెప్తున్నారు.కొన్ని చిన్న ఫైనాన్స్ బ్యాంకులు ఇప్పటికీ ఎఫ్‌డీలపై 8 శాతం, అంతకన్నా ఎక్కువ వడ్డీరేటును ఆఫర్ చేస్తున్నాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు దిగేవారు ఈ బ్యాంకుల్లో తమ నగదును డిపాజిట్ చేసుకోవచ్చు. అయితే డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారంటీ కార్పొరేషన్ (డీఐసీజీసీ) రూ.5 లక్షల కవరేజీకి అనుగుణంగా మీ ఎఫ్‌డీలు ఉండేలా చూసుకోవాలి. అధిక వడ్డీరేట్లకు ఆశపడి ఎక్కువ మొత్తంలో డిపాజిట్లు చేస్తే సదరు బ్యాంకులు ఒకవేళ బోర్డు తిప్పేస్తే రిస్కులో పడుతారు. కనుక అన్నిరకాలుగా ఆలోచించి తగు నిర్ణయం తీసుకోవడం వివేకం. సీనియ ర్ సిటిజన్ల పేరిట ఎఫ్‌డీలు చేసినా అధిక వడ్డీరేట్లను పొందవచ్చు. ఆయా బ్యాంకు లిస్తున్న స్పెషల్ ఎఫ్‌డీలనూ పరిశీలించండి.

**చిన్న చిన్న ఎఫ్‌డీలుగా**

డిపాజిటర్లు తమ దగ్గర పెద్ద ఎత్తున నగదు నిల్వలుంటే వాటిని చిన్న చిన్న ఎఫ్‌డీలుగా మదుపు చేయడం తెలివైన పని. సింగిల్ డిపాజిట్ల కంటే మల్టీపుల్ డిపాజిట్లు ఎంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే ఒకే టెన్యూర్‌పై కాకుండా రకరకాల టెన్యూర్స్‌లో వీటిని డిపాజిట్ చేయడం వల్ల మన అవసరాలకు అనుగుణంగా తిరిగి పొందవచ్చు. లేకపోతే ముందస్తు విత్‌డ్రాలతో జరిమానాలు పడి వడ్డీ లాభాలను కోల్పోవాల్సి వస్తుంది.

లాంగ్ టర్మ్:చిన్న మొత్తాలను దీర్ఘకాలిక వ్యవధులకు ఫిక్స్‌డ్ చేసుకుంటే లాభదాయకం. 2-3 ఏండ్ల టెన్యూర్‌కు బదులుగా, అంతకంటే ఎక్కువ టెన్యూర్‌ను ఎంచుకొంటే వడ్డీరేట్ల హెచ్చుతగ్గుల నుంచి లబ్ధి పొందవచ్చు.

## ఇజ్రాయెల్-ఇరాన్ ఉద్రిక్తతలు..

### హైఫా పోర్టుకు ఎలాంటి నష్టమూ జరగలేదన్న అదానీ గ్రూప్



**న్యూఢిల్లీ-నవభూమి:**ఇజ్రాయెల్ ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్ర రూపం దాల్చుతున్నాయి. ఇరు దేశాలు క్షిపణులతో పరస్పరం దాడులు చేసుకుంటున్నాయి. ఈ వారం ఆరంభంలో ఇరాన్‌లోని సైనిక స్థావరాలపై ఇజ్రాయెల్ దాడులకు పాల్పడింది. అందుకు ప్రతిగా ఇరాన్ కూడా ఇజ్రాయెల్‌పై దాడులకు దిగింది. ఈ క్రమంలో ఇజ్రాయెల్‌లోని హైఫా పోర్టుకు తీవ్ర నష్టం వాటిల్లిందని వార్తలు వచ్చాయి. ఈ పోర్టు కార్యకలాపాలను మన దేశానికి చెందిన అదానీ గ్రూపు నిర్వహిస్తోంది.ఇరాన్ నుంచి వచ్చిన కొన్ని బలిస్టిక్ క్షిపణులు, హైఫా ఓడరేవులోని కెమికల్ టెర్మినల్, శుద్ధి కర్మాగారంపై పడినట్టు వార్తలు వచ్చాయి ఈ దాడిలో హైఫా ఓడరేవు తీవ్రంగా దెబ్బతిన్నట్టు ఆదివారం వార్తలు వచ్చాయి. అయితే ఆ వార్తలను అదానీ గ్రూపు సీఎఫ్ఓ ఖండించారు. ఇరాన్ బాలిస్టిక్ క్షిపణి దాడి హైఫా ఓడరేవు కార్యకలాపాలకు ఎటువంటి నష్టం కలిగించలేదని, ఆ వార్తలు పూర్తిగా అబద్ధాలని కొట్టిపడేశారు. హైఫా ఓడరేవులో కార్యకలాపాలు ప్రస్తుతం సాధారణంగా ఉన్నాయని, ఆదివారం ఎనిమిది నౌకలు కార్యకాలాపాలను కొనసాగించాయని వారు తెలిపారు.

## స్థిరంగా బంగారం ధరలు.. ఈ రోజు బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..

**న్యూఢిల్లీ-నవభూమి:**బంగారం ధరలు ఆల్‌టైమ్ గరిష్టంలో ట్రేడ్ అవుతున్నాయి. కొన్ని రోజుల క్రితం వరకు 95 వేలకు పైన ట్రేడ్ అయిన బంగారం ధర ఒక్కసారిగా పెరిగిపోయింది. భౌగోళికంగా ఉద్రిక్త పరిస్థితులే బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ రోజు (జూన్ 16న) ఉదయం 6.00 గంటల సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. రూ. 1, 01, 670కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 93, 220కి చేరింది. నిన్నటితో పోల్చుకుంటే స్వల్పంగా తగ్గింది.ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 01, 820కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 93, 340కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 01, 670కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 93, 190కి చేరింది. వెండి ధరలు కేజీకి రూ100 మేర తగ్గాయి.

హైదరాబాద్‌లో రూ. 1, 01, 670, రూ. 93, 190
విజయవాడలో రూ. 1, 01, 670, రూ. 93, 190
ఢిల్లీలో రూ. 1, 01, 820, రూ. 93, 340
ముంబైలో రూ. 1, 01, 670, రూ. 93, 190
వడోదరలో రూ. 1, 01, 720, రూ. 93, 240
కోల్‌కతాలో 1, 01, 670, రూ. 93, 190
చెన్నైలో 1, 01, 670, రూ. 93, 190
బెంగళూరులో 1, 01, 670, రూ. 93, 190

# విదేశాల్లో మేడ్ ఇన్ ఇండియా చైనా ఫోన్ల డిమాండ్



**న్యూఢిల్లీ-నవభూమి:** చైనా ఫోన్లకు భారత మార్కెట్లో మంచి ఆదరణ ఉంది. అయితే, మేడ్ ఇన్ ఇండియా చైనా ఫోన్ల గురించి మీకు తెలుసా? భారత్‌లో తయారు చేసిన చైనా ఫోన్లు ఇప్పుడు విదేశాల్లో మోగుతున్నాయి. భారత్‌లో చైనా ఫోన్ల తయారీ కార్యక్రమం బంపర్ హిట్ అయింది. చైనా స్మార్ట్ ఫోన్లు, ఎలక్ట్రానిక్స్ సంస్థలు ఇండియాలో స్థాపించిన యూనిట్లలో తయారు చేసిన ఫోన్లు, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను అమెరికా, పశ్చిమ ఆసియా, ఆఫ్రికా వంటి దేశాలకు ఎగుమతి చేయడం మొదలెట్టాయి. ఇంతకు ముందు చైనా, వియత్నాం నుంచే విదేశాలకు ఎగుమతి చేసేవి. ఇప్పుడు భారత్‌లో తయారు చేసి ఆయా దేశాలకు ఎగుమతి చేయడం మొదలెట్టాయి. మన దేశంలో ఉత్పత్తి సామర్థ్యాలు మెరుగవడం, ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం లభించడంతో దేశీయంగా తయారీ కార్యకలాపాలు పెరిగాయి. ఈ నేపథ్యంలోనే ఇండియాలోని చైనా యూనిట్ల నుంచి ఎగుమతులు మొదలయ్యాయి.చైనా సంస్థ ఒప్పో మొబైల్స్ ఇండియా 2023- 24లో మొదటిసారి భారత్ నుంచి విదేశాలకు ఎగుమతులు చేపట్టి రూ.272 కోట్ల విదేశీ మారకాన్ని సంపాదించింది.

రియల్ మీ మొబైల్ టెలికమ్యూనికేషన్స్ ఇండియా సంస్థ గత ఆర్థిక సంవత్సరంలో రూ.114 కోట్లు ఆర్జించింది. ఈ మేరకు రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్‌కు గత నెల 12వ తేదీన సమాచారం అందించింది.ఇక చైనాకు చెందిన టీవీ, గృహోపకరణాల కంపెనీ హైసెన్స్ గ్రూప్ భారత్‌లో తాయరు చేసిన తమ ప్రొడక్టులను 2024 ప్రారంభం నుంచే ఆఫ్రికా, పశ్చిమాసియా దేశాలకు ఎగుమతులు చేస్తోంది. హైసెన్స్‌కు స్థానికంగా తయారీ భాగస్వామి ఎపాక్ డ్యూరబుల్ కీలక ప్రకటన చేసింది. శ్రీ సిటీలో రూ.100 కోట్లతో తయారీ ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు తెలిపింది.లెనోవో గ్రూప్ తమ సర్వర్లు, ల్యాప్ టాప్‌లను భారత్‌లో తయారు చేసి ఎగుమతి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అనుబంధ సంస్థ మోటోరోలా ప్రస్తుతం తమ ఉత్పత్తులను అమెరికాకు ఎగుమతి చేపడుతోంది. మోటోరోలా తమ ఫోన్లను ఇక్కడ డిక్సన్ టెక్నాలజీస్ ఉత్పత్తి చేస్తోంది. ఎగుమతి అవసరాలకు అనుగుణంగా సామర్థ్యాన్ని 50 శాతం పెంచాలనుకుంటున్నట్లు గతంలోనే ప్రకటించింది.ఐటెల్, ఇన్ఫినిక్స్, టెక్నో బ్రాండ్లను కలిగి ఉన్న చైనా సంస్థ ట్రాన్షన్ హోల్డింగ్స్ స్మార్ట్ ఫోన్లను సైతం డిక్సన్ టెక్నాలజీస్ భారత్‌లో తయారు చేస్తోంది. వీటిని ఆఫ్రికాకు ఎగుమతి చేస్తోంది. వివో, రియల్ మీ, వన్ ప్లస్, షియోమి సంస్థలు సైతం దేశీయంగా తయారు చేసి ఎగుమతులు ప్రారంభిస్తున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత్ నుంచి స్మార్ట్ ఫోన్ల ఎగుమతి 55 శాతం మేర పెరిగి 24.14 బిలియన్ డాలర్లకు చేరింది. ఇందులో శామ్ సంగ్ ఫోన్లు ఎక్కువగా ఉన్నాయి.

# ఒకేసారి అన్ని వడ్డీ రేట్లు తగ్గింపు



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశీయ అతిపెద్ద బ్యాంక్.. భారతీయ స్టేట్ బ్యాంక్ తమ ఫిక్స్‌డ్ డిపాజిట్లు, పొదుపు ఖాతా వడ్డీ రేట్లను తగ్గించింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%=దీ×%) ఇటీవల రెపో రేటును 50 బేసిస్ పాయింట్లు తగ్గించిన నేపథ్యంలో, ఎస్‌బీఐ ఈ నిర్ణయం తీసుకుంది. జూన్ 15, 2025 నుంచి.. ఈ సవరించిన రేట్లు అమల్లోకి వచ్చాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ వంటి ఇతర ప్రధాన బ్యాంకులు కూడా ఇప్పటికే ఇదే విధమైన రేట్ల తగ్గింపులను చేశాయి. 2 రోజుల కిందట ఎస్బీఐ హోం లోన్ వడ్డీ రేట్లు తగ్గించడంతో పాటు.. కేవలం ప్రత్యేక పథకం ఎస్బీఐ అమృత్ వృష్టి పథకం వడ్డీ రేట్లను తగ్గించిందనుకున్నాం. కానీ ఇప్పుడు అన్ని వడ్డీ రేట్లను తగ్గించి భారీ షాక్ ఇచ్చింది.

ఎస్‌బీఐ ఎఫ్‌డీ రేట్లలో మార్పులు..

ఎస్‌బీఐ అన్ని సాధారణ ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలపై వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది.

సాధారణ పౌరులకు: ఇప్పుడు ఎఫ్‌డీలపై కనీసం 3.05 శాతం నుంచి 6.45 శాతం వరకు వడ్డీ రేట్లు లభిస్తాయి. గతంలో ఇది 3.3 శాతం నుంచి 6.7 శాతంగా ఉండేది. సీనియర్ సిటిజెన్లకు చూస్తే కనీసం 3.35 శాతం నుంచి 7.05 శాతం వరకు ఉన్నాయి. ఇందులో ఎస్బీఐ వీకేర్ డిపాజిట్ కూడా ఉంది. అంతకుముందు వీరికి 3.8- 7.30 శాతం మధ్య వడ్డీ రేట్లు ఉండేవి.జిప్‌లైన్ యాక్సిడెంట్.. 30 అడుగుల పైనుంచి నదిలో పడ్డ అమ్మాయి.. వీడియో చూశారా

**ఎస్బీఐ లేటెస్ట్ వడ్డీ రేట్లు ఇలా..**

7 నుంచి 45 రోజులు: సాధారణ ప్రజలకు 3.05%, సీనియర్ సిటిజన్లకు 3.55%.

46 నుంచి 179 రోజులు: సాధారణ ప్రజలకు 5.05%, సీనియర్ సిటిజన్లకు 5.55%.

180 నుంచి 210 రోజులు: సాధారణ ప్రజలకు 5.8%, సీనియర్ సిటిజన్లకు 6.3%.

211 రోజుల నుంచి 1 సంవత్సరం కంటే తక్కువ: సాధారణ ప్రజలకు 6.05%, సీనియర్ సిటిజన్లకు 6.55%.

1 సంవత్సరం నుంచి 2 సంవత్సరాల కంటే తక్కువ: సాధారణ ప్రజలకు 6.25%, సీనియర్ సిటిజన్లకు 6.75%.

2 సంవత్సరాల నుంచి 3 సంవత్సరాల కంటే తక్కువ: సాధారణ ప్రజలకు 6.45%, సీనియర్ సిటిజన్లకు 6.95%.

3 సంవత్సరాల నుంచి 5 సంవత్సరాల కంటే తక్కువ: సాధారణ ప్రజలకు 6.3%, సీనియర్ సిటిజన్లకు 6.8%.

5 సంవత్సరాలు మరియు 10 సంవత్సరాల వరకు: సాధారణ ప్రజలకు 6.05%, సీనియర్ సిటిజన్లకు 7.05%.

ఎస్‌బీఐ అమృత్ వృష్టి ప్రత్యేక ఎఫ్‌డీ పథకం.. 444 రోజుల వ్యవధి గల ఈ పథకంపై వడ్డీ రేటు 6.85% నుంచి 6.60 శాతానికి తగ్గింది. సీనియర్ సిటిజెన్లు (60 ఏళ్లు పైబడినవారు), సూపర్ సీనియర్ సిటిజెన్లు (80 ఏళ్లు పైబడినవారు) ఈ సవరించిన రేటుపై బ్యాంక్ ప్రస్తుత పాలసీ ప్రకారం అదనపు వడ్డీని పొందుతూనే ఉంటారు.

**ఎస్‌బీఐ సేవింగ్స్ అకౌంట్ వడ్డీ రేట్లు..**

ఎస్‌బీఐ తమ సేవింగ్స్ అకౌంట్ వడ్డీ రేట్లను కూడా సవరించింది. ఇప్పుడు అన్ని పొదుపు ఖాతా బ్యాలెన్స్‌లకు సంవత్సరానికి 2.5 శాతం చొప్పున వడ్డీ రేటును అందిస్తోంది. గతంలో రూ. 10 కోట్ల కంటే తక్కువ బ్యాలెన్స్‌లకు 2.7 శాతం రేటును, రూ. 10 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ బ్యాలెన్స్‌లకు 3 శాతం రేటును అందించేది. ఈ మార్పులు కూడా జూన్ 15, 2025 నుంచి అమల్లోకి వచ్చాయి.ఆర్‌బీఐ రెపో రేటు తగ్గింపుతో బ్యాంకులు రుణ రేట్లను తగ్గించాయి. దీని ప్రభావం డిపాజిట్లపై కూడా పడింది. పెట్టుబడిదారులు తమ పెట్టుబడులపై తక్కువ రాబడిని ఆశించాల్సి ఉంటుంది.

## ఇజ్రాయెల్-ఇరాన్ వార్‌తో మీ జేబుకు చిల్లు..

**న్యూఢిల్లీ-నవభూమి:** పశ్చిమాసియాలో చెలరేగిన యుద్ధ ప్రకంపనలు ప్రపంచ మార్కెట్లను ఊపేస్తున్నాయి. ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య యుద్ధం ప్రారంభమైన వెంటనే ముడి చమురు ధరలు అడ్డూ అదుపూ లేకుండా పెరిగిపోయాయి. మార్కెట్లు తీవ్ర ఒడుదొడుకులకు లోనవుతున్నాయి. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే పెట్టుబడులు ఆవిరవుతాయని ఇన్వెస్టర్లు ఆందోళనకు గురవుతున్నారు. ప్రపంచంలో చమురు ఉత్పత్తిదారులలో కీలకమైన ఇరాన్ నుంచి భారతదేశం చమురు దిగుమతి చేసుకోనప్పటికీ.. రానున్న రోజుల్లో ఈ కింది వస్తువుల ధరలు విపరీతంగా పెరగనున్నాయ్. ఈ వార్ సామాన్య ప్రజల జేబులకు చిల్లు వేయడం ఖాయమని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు.ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు ప్రస్తుతం తారాస్థాయికి చేరాయి. ఇరు దేశాలు ఒకదానిపై మరొకటి క్షిపణులతో భీకర దాడులు చేసుకుంటున్నాయి. పరిస్థితి మరింత దిగజారి యుద్ధం ఎక్కువ కాలం కొనసాగితే మాత్రం మధ్యప్రాచ్యం మొత్తం ఇబ్బందుల్లో పడిపోవడం ఖాయమని రాజకీయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. రెండు దేశాలతో స్నేహపూర్వక వాణిజ్య సంబంధాల కారణంగా భారతదేశ ఆర్థికవ్యవస్థపై కూడా గణనీయమైన ప్రభావం పడే ఛాన్స్ ఉంది. ఎందుకంటే, ఇండియా ఇరాన్, ఇజ్రాయెల్‌కు వివిధ వస్తువులను ఎగుమతి చేస్తుంది. అనేక ముఖ్యమైన వస్తువులను దిగుమతి చేసుకుంటుంది. పూర్తి స్థాయి యుద్ధం జరిగితే ఇండియాలో అనేక వస్తువుల ధరలు గణనీయంగా పెరగవచ్చు.

**ముడి చమురు ధర పెరుగుదల**

భారతదేశం తన చమురు అవసరాల కోసం ఎక్కువగా విదేశాలపైనే ఆధారపడింది. దాదాపు 85 శాతం ఇతర దేశాల నుంచే చమురును దిగుమతి చేసుకుంటుంది. ఇరాన్ నుంచి పెద్ద మొత్తంలో చమురును నేరుగా దిగుమతి చేసుకోనప్పటికీ మన ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడనుంది. ప్రపంచ చమురు ఉత్పత్తిదారులలో ఇరాన్ కీలకంగా ఉండటమే కారణం. ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య కొనసాగుతున్న వివాదం ఇప్పటికే చమురు మార్కెట్‌ను దెబ్బతీసింది. ముడి చమురు ధరలు 11 శాతానికి పైగా పెరిగాయి. బ్రెంట్ ముడి చమురు బ్యారెల్‌కు 75.32 డాలర్లకు ఎగబాకింది. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ (%ఔ×%) బ్యారెల్‌కు73.42 డాలర్లకు చేరుకుంది. యుద్ధం మరింత తీవ్రమైతే ముడి చమురు ధరలు మరింత పెరగవచ్చు. ఇది భారతదేశ దిగుమతి ఖర్చులపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. ఫలితంగా, భారతదేశంలో పెట్రోల్, డీజిల్, ఏవియేషన్ టర్బైన్ ఇంధనం (%ూుఖీ%)తో సహా ఇంధన ధరలు భారీగా పెరగవచ్చు.

**భారతదేశం ఇజ్రాయెల్ నుంచి ఏమి దిగుమతి చేసుకుంటుంది?**

భారతదేశం ఇజ్రాయెల్ కు ఆసియాలో రెండవ అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. ప్రపంచవ్యాప్తంగా తొమ్మిదవ స్థానంలో ఉంది. ఇటీవలి సంవత్సరాలలో రెండు దేశాలు అనేక రంగాల్లో ద్వైపాక్షిక వాణిజ్యం నెరుపుతున్నాయి. ముఖ్యంగా ఎలక్ట్రానిక్ యంత్రాలు, హై-టెక్ ఉత్పత్తులు, వైద్య పరికరాలు, కమ్యూనికేషన్ వ్యవస్థలు వంటి రంగాలలో.ఓమార్చి 2025లో భారతదేశం ఇరాన్‌కు130 మిలియన్ డాలర్ల విలువైన వస్తువులను ఎగుమతి చేసింది. 43 మిలియన్ డాలర్ల విలువైన వస్తువులను దిగుమతి చేసుకుంది. గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే ఇరాన్‌కు ఎగుమతులు 41.5 మిలియన్ డాలర్ల నుంచి 88.1 మిలియన్ డాలర్లకు పెరిగింది. అంటే ఏకంగా (47.1% పెరుగుదల) నమోదైంది. ఇరాన్ నుంచి దిగుమతులు 56.2 మిలియన్ డాలర్ల నుంచి13.3 మిలియన్ డాలర్లకు (23.6% తగ్గుదల) తగ్గాయి.

ఇండియాలో భారీగా పెరగనున్న ఈ ఉత్పత్తుల ధరలు..

విద్యుత్, ఎలక్ట్రానిక్ పరికరాలు
ఆయుధాలు, మందుగుండు సామగ్రి
ఆప్టికల్, ఫోటో, సాంకేతిక వైద్య పరికరాలు
ఎరువులు, సేంద్రీయ రసాయనాలు
యంత్రాలు, అణు రియాక్టర్లు, బాయిలర్లు
అల్యూమినియం, ఇతర రసాయన ఉత్పత్తులు
ముత్యాలు, విలువైన రాళ్ళు, లోహాలు, నాణేలు
సేంద్రీయ రసాయనాలు
మూల లోహాలతో తయారు చేయబడిన పనిముట్లు మొదలైనవి.
పండ్లు, గింజలు, కూరగాయల ఉత్పత్తులు
ఖనిజ ఇంధనాలు, నూనెలుఉప్పు, సల్ఫర్, బంకమట్టి, రాయి, ప్లాస్టర్, సున్నం, సిమెంట్ ప్లాస్టిక్స్, వాటి ఉత్పత్తులు ఇనుము, ఉక్కు, గమ్స్, రెసిన్లు, లక్కలు

# టాటాలకు షాక్

**న్యూఢిల్లీ-నవభూమి:**టాటా మోటార్స్ షేర్లు సోమవారం.. స్టాక్ మార్కెట్ సెషన్‌లో 5 శాతానికిపైగా పడిపోయాయి. దీనికి ప్రధాన కారణం, టాటా మోటార్స్ బ్రిటీష్ లగ్జరీ కార్ల అనుబంధ సంస్థ అయిన జాగ్వార్ ల్యాండ్ రోవర్ భవిష్యత్తు లాభాలు, నగదు ప్రవాహం అంచనాలను తగ్గించడమే. %జీూ=% టాటా మోటార్స్ ఆదాయంలో పెద్ద వాటాను కలిగి ఉండటంతో, దాని పనితీరు టాటా మోటార్స్‌కు చాలా కీలకం. గత మూడు సంవత్సరాల్లో టాటా మోటార్స్ షేర్లు 75 శాతం పెరిగినప్పటికీ, గత 12 నెలల్లో మాత్రం 28 శాతం తగ్గాయి. సోమవారం ట్రేడింగ్‌లో ఇంట్రాడేలో ఒక దశలో 5 శాతానికిపైగా పతనంతో రూ. 672.95 వద్ద కనిష్టాన్ని నమోదు చేసింది. ప్రస్తుతం కాస్త కోలుకొని వార్త రాసే సమయంలో (మధ్యాహ్నం 2 గంటలకు) 3.50 శాతం నష్టంతో రూ. 687 స్థాయిలో కదలాడుతోంది. కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ ప్రస్తుతం రూ. 2.53 లక్షల కోట్లుగా ఉంది. ఇక స్టాక్ 52 వారాల గరిష్ట ధర రూ. 1179 కాగా.. కనిష్ట విలువ రూ. 535.75 గా ఉంది.తగ్గిన లాభాల అంచనాలు: %జీూ=% రాబోయే ఆర్థిక సంవత్సరంలో (%ఖీ%26) తన %జుదీ×ు% మార్జిన్ (లాభాల శాతం) 5 శాతం నుంచి 7 శాతం మధ్య ఉంటుందని అంచనా వేసింది. ఇది గత ఆర్థిక సంవత్సరంలో ఉన్న 8.5 శాతం కంటే చాలా తక్కువ.

గత సంవత్సరం˘1.5 బిలియన్ల ఉచిత నగదు ప్రవాహంఉండగా, ఈ సంవత్సరం అది "సున్నాకు దగ్గరగా" ఉంటుందని %జీూ=% అంచనా వేసింది. ఇది కంపెనీ చేతిలో డబ్బుల లభ్యతపై ప్రభావం చూపుతుంది.

సెమీకండక్టర్ల కొరత, అల్యూమినియం సరఫరా సమస్యలు, యూఎస్ సుంకాలు, ఎలక్ట్రిక్ వాహనాలకు మారడం, కఠినమైన నిబంధనలు, మారుతున్న కస్టమర్ అంచనాలు వంటి అనేక సమస్యలు %జీూ=% లాభాలపై ప్రభావం చూపుతున్నాయి.గత ఆర్థిక సంవత్సరంలో %JLR%. టాటా మోటార్స్ మొత్తం ఆదాయంలో 71 శాతం వాటాను కలిగి ఉంది. అంతేకాదు, కంపెనీ మొత్తం లాభాల్లో 80 శాతం జేఎల్ఆర్ నుంచే వచ్చింది. అందుకే జేఎల్ఆర్ పనితీరు.. టాటా మోటార్స్ షేర్ ధరపై భారీ ప్రభావం చూపుతుంది.

మూడీస్ రేటింగ్స్ నుంచి ఊరట..

అంచనాలు ఆందోళన కలిగిస్తున్నప్పటికీ, ప్రముఖ రేటింగ్ సంస్థ మూడీస్ రేటింగ్స్ టాటా మోటార్స్, %జీూ=%ల క్రెడిట్ రేటింగ్‌లను పెంచడం లేదా ధ్రువీకరించడం సానుకూల అంశం.టాటా మోటార్స్: గ్లోబల్ ఆటోమోటివ్ రంగంలో సవాళ్లు ఉన్నప్పటికీ, టాటా మోటార్స్ అప్పులను తగ్గించుకోవడం, ఆదాయాన్ని పెంచుకోవడం ద్వారా తన ఆర్థిక స్థితిని బలోపేతం చేసుకుందని మూడీస్ పేర్కొంది.

%JLR% రేటింగ్ అప్‌గ్రేడ్: మూడీస్ %జీూ=% కార్పొరేట్ ఫ్యామిలీ రేటింగ్‌ను %దీుు%2 నుంచి %Ba%1కి పెంచింది. ఇది ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని సూచిస్తుంది.

టాటా మోటార్స్ బలాలు: లగ్జరీ కార్ల విభాగంలో %JLR% బలమైన ప్రపంచ ఉనికి, భారతదేశంలో వాణిజ్య వాహనాల్లో టాటా మోటార్స్ అగ్రస్థానం, ప్రయాణికుల వాహనాల్లో పెరుగుతున్న మార్కెట్ వాటా, ఆర్థిక క్రమశిక్షణతో కూడిన వృద్ధి వ్యూహాలు టాటా మోటార్స్‌కు సానుకూల అంశాలని మూడీస్ హైలైట్ చేసింది.టాటా మోటార్స్ తన వాణిజ్య వాహనాల వ్యాపారాన్ని ప్రత్యేక కంపెనీగా విలీనం చేసే ప్రక్రియలో ఉంది. ఈ విలీనం తర్వాత జేఎల్ఆర్.. టాటా మోటార్స్ మొత్తం %EBITDA%లో 90 శాతానికిపైగా అందించగలదని మూడీస్ అంచనా వేసింది.

# ఇది కదా స్టాక్ అంటే.. లక్ష పెడితే రూ.40 లక్షలు



**న్యూఢిల్లీ-నవభూమి:**సోమవారం స్టాక్ మార్కెట్ ప్రారంభ ట్రేడింగ్‌లో హెచ్‌బీఎల్ ఇంజినీరింగ్ లిమిటెడ్ షేరు ధర 5 శాతం పెరిగింది. దీనికి కారణం కంపెనీకి భారతీయ రైల్వే నుంచి కొత్త ఆర్డర్ వచ్చినట్లు ప్రకటించడమే. ఈ మల్టీబ్యాగర్ స్టాక్ బీఎస్ఈలో ఒక్కో షేరుకు రూ. 619.75 వద్ద 5 వరకు లాభంతో ట్రేడవుతున్నాయి. అంతే కాదు ఈ స్టాక్ గత 5 ఏళ్లలోనే 4000 శాతం పెరిగింది. ఇన్వెస్టర్లను మల్టీమిలియనీర్లను చేసి మల్టీబ్యాగర్ స్టాక్స్‌లో ఒకటిగా నిలిచింది. మరి ఈ స్టాక్ గురించి ఇప్పుడే తెలుసుకుందాం.దక్షిణ మధ్య రైల్వే నుంచి రెండు ప్రాజెక్టుల కోసం హెచ్‌బీఎల్ ఇంజినీరింగ్‌కు లెటర్స్ ఆఫ్ యాక్సెప్టెన్స్ (%ూశీూ%) వచ్చినట్లు కంపెనీ ప్రకటించింది. విజయవాడ - బల్లార్షా సెక్షన్‌లో 446 కిలో మీటర్ల ట్రాక్, 10 లోకోమోటివ్‌లలో 48 స్టేషన్లలో కవచ్‌ని అందించేందుకు గానూ దక్షిణ మధ్య రైల్వే ఆమోద లేఖలు జారీ చేసినట్లు కంపెనీ తెలిపింది. ఈ కాంట్రాక్టును 18 నెలల్లో పూర్తి చేయాల్సి ఉందని తెలిపింది. ఈ మొత్తం కాంట్రాక్టు విలువ రూ. 132.95 కోట్లు అదనంగా, ముదే?డ్‌లో 350 కి.మీ సెక్షన్‌లో కవచ్ వెర్షన్ 3.2 నుంచి వెర్షన్ 4.0కి అప్‌గ్రేడ్ చేయాల్సి ఉంటుందని తెలిపింది. ఈ కాంట్రాక్టు 24 నెలల్లో పూర్తి చేయాల్సి ఉంటుంది. మొత్తం కాంట్రాక్టు విలువ రూ. 30.67 కోట్లు. ప్రస్తుతం హెచ్‌బీఎల్ ఇంజినీరింగ్ కంపెనీ మొత్తం ఆర్డర్ బుక్ రూ.4,029.05 కోట్లుగా ఉంది.

ఇక హెచ్‌బీఎల్ ఇంజినీరింగ్ షేరు ధర గత మూడు నెలల్లోనే ఏకంగా 45 శాతం పెరిగింది. అయితే ఈ సంవత్సరం ప్రారంభం నుంచి చూస్తే మాత్రం 5 శాతం తగ్గింది. ఒక సంవత్సరం ప్రాతిపదికన, స్టాక్ 26 శాతం లాభపడింది. ఈ షేరు ధర గత రెండు సంవత్సరాల్లో 316 శాతం మేర పెరిగి మల్టీబ్యాగర్ రాబడి అందించింది. గత ఐదు సంవత్సరాల్లో 4,000 శాతం పెరిగింది. లక్ష రూపాయలు పెట్టి షేర్లు కొన్న వారికి రూ. 40 లక్షలకు పైగా అందించింది. సోమవారం ఉదయం 10:00 గంటల సమయంలో హెచ్‌బీఎల్ ఇంజినీరింగ్ షేరు ధర బీఎస్ఈలో 1.90 శాతం లాభంతో పెరిగి రూ. 601.20 వద్ద ప్రారంభమైంది. ఈ కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 16,662 కోట్లుగా ఉంది.

ఈ వార్త సమాచారం కోసమే. పెట్టుబడులు పెట్టేలాని ప్రోత్సహించడం లేదు. స్టాక్ మార్కెట్లో హైరిస్క్ ఉంటుంది. నిపుణుల సలహాలు తీసుకుని సరైన మార్గంలో ఇన్వెస్ట్ చేయగలిగితేనే మంచి లాభాలు అందుకోవచ్చు. లేదంటే నష్టపోయే ప్రమాదం అధికంగా ఉంటుంది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
12 హైదరాబాద్ మంగళవారం 17 । జూన్ । 2025





# కుబేర ట్రైలర్ ఎలా ఉంది.. ధనుష్ ఖాతాలో మరో హిట్?

ధనుష్, నాగార్జున, రష్మిక మందన్నా ప్రధాన పాత్రలలో సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల తెరకెక్కించిన చిత్రం కుబేర. జూన్ 20న విడుదల కానున్న ఈ సినిమా గత కొద్ది రోజులుగా ప్రమోషనల్ కార్యక్రమాలు జరుపుకుంటుంది. ఇప్పటికే విడుదలైనకుబేరప్రమోషనల్ కంటెంట్ సినిమాపై ఆసక్తిని పెంచింది. శేఖర్ కమ్ముల అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి పై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు ఈ చిత్రాన్ని హై బడ్జెట్ హై ప్రొడక్షన్ వాల్యూస్ తో నిర్మిస్తున్నారు. కుబేర చిత్రం తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషలలో గ్రాండ్ గా విడుదల కానుంది.ఇక గత రాత్రి మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్‌లో జరిగింది.ఈ కార్యక్రమానికి రాజమౌళి ముఖ్య అతిథిగా వచ్చారు.ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో కుబేరట్రైలర్‌ని విడుదల చేశారు. ట్రైలర్ చాలా ఆసక్తికరంగా ఉంది. సినిమా డబ్బు, పవర్ చుట్టూ తిరుగుతుందని, దానికోసమే ప్రధాన పాత్రల మధ్య సంఘర్షణ ఉంటుందని ట్రైలర్ చూస్తుంటే అర్థమవుతుంది. ఈ ట్రైలర్ సినిమాలోని కీలక అంశాలను, పాత్రల తీరుతెన్నులను ఆసక్తికరంగా పరిచయం చేస్తూ ప్రేక్షకుల్లో ఉత్కంఠను రెట్టింపు చేశారు. కోట్లు కోట్లు కోట్లు అంటే ఎంత సార్ అని ధనుష్ చెప్పడం, ఆయిల్ అంటే సాధారణ విషయం కాదు, మనందరి తొక్క తీసి పదవి నుంచి తీసేసే పవర్ ఫుల్ మిషన్%-% అని విలన్లు మాట్లాడుకోవడం, ఈ దేశంలో డబ్బు, పవరే పని చేస్తాయి, నీతి న్యాయాలు కాదు, ఇది చరిత్ర అని నాగార్జున చెప్పడం, ఆయన్ని పోలీసులు తీసుకెళ్లడం వంటి సన్నివేశాలు ఆసక్తికరంగా ఉన్నాయి.





# ఆ సినిమాలైనా త్రిష ఆశను నెరవేరుస్తాయా?

ప్రస్తుతం హీరోయిన్ల విషయంలో తీవ్ర పోటీ నెలకొన్నప్పటికీ ఆ పోటీని తట్టుకుని త్రిష నాలుగు పదుల వయసులో కూడా స్టార్ హీరోల సినిమాల్లో వరుస ఆఫర్లను అందుకుంటూ కెరీర్లో ముందుకు దూసుకెళ్తుంది. 96 సినిమాతో తన సెకండ్ ఇన్నింగ్స్ ను మొదలుపెట్టిన త్రిష ఆ తర్వాత మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన పొన్నియన్ సెల్వన్ సినిమాతో అందరినీ విపరీతంగా ఆకట్టుకుంది. త్రిష ఏ ముహూర్తాన పొన్నియన్ సెల్వన్ సినిమా చేసిందో కానీ అప్పట్నుంచి ఆమె కెరీర్ ఒక్కసారిగా మొత్తం మారిపోయింది. ఆ సినిమా తర్వాత త్రిషకు వరుసపెట్టి అవకాశలొచ్చాయి. అవకాశాలైతే వచ్చాయి కానీ అవేవీ త్రిష స్టార్‌డమ్ ను నెక్ట్స్ లెవెల్ కు తీసుకెళ్లలేక పోగా, త్రిష నటించిన రీసెంట్ సినిమాలన్నీ కనీస ప్రభావాన్ని చూపించకలేక పోయాయి. . తాత దెయ్యంతో డార్లింగ్ హారర్ థ్రిల్ గత రెండేళ్లుగా త్రిష వరుస ఫ్లాపులను అందుకుంటుంది. లియో, ఐడెంటిటీ, విదాముయార్చి, గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాలు బాక్సాఫీస్ వద్ద అంచనాలను అందుకోలేక పోయాయన్న సంగతి తెలిసిందే. వీటిలో ఏ సినిమాలోనూ త్రిషకు తగ్గ పాత్ర దొరకలేదు. దాంతో త్రిష స్టార్‌డమ్ తగ్గుతూ వస్తుంది. పోనీ ఆమె సోలోగా చేసిన థ్రిల్లర్ మూవీ ది రోడ్ అయినా సక్సెస్ అయిందా అంటే అదీ లేదు. ఇక రీసెంట్ గా కమల్ హాసన్ తో చేసిన థగ్ లైఫ్ సినిమా గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. ఈ సినిమా భారీ ఫ్లాపుగా నిలవడమే కాకుండా అందులో త్రిష చేసిన పాత్రపై ఎన్నో విమర్శలు తలెత్తాయి. థగ్ లైఫ్ సినిమా త్రిష నుంచి వచ్చిన ఆరో ఫ్లాపు. మధ్యలో గోట్ సినిమాలో స్పెషల్ పాత్రలో మెరిసి అందరిని ఆకట్టుకున్నప్పటికీ, హీరోయిన్ గా చేసిన సినిమాలు మాత్రం త్రిషకు చేదు అనుభవాన్నే మిగిల్చాయి. దీంతో త్రిష ఇప్పుడు తన ఆశలన్నీ తాను ప్రస్తుతం చిరంజీవితో చేస్తున్న విశ్వంభర మీద, సూర్యతో చేస్తున్న సూర్య45 పైనే పెట్టుకుంది. మరి ఈ సినిమాలైనా త్రిష ఆశలను నెరవేర్చి తన వరుస ఫ్లాపులకు బ్రేక్ వేస్తాయేమో చూడాలి.



# ప్రభాస్ ది రాజా సాబ్ టీజర్ విడుదల.. ఫ్యాన్స్‌కి పూనకాలే..



రెబల్ స్టార్ ప్రభాస్ 'సలార్', 'కల్కి 2898 ఏడీ' సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకున్న తర్వాత మారుతి దర్శకత్వంలో ది రాజా సాబ్ చిత్రం మొదలు పెట్టిన విషయం తెలిసిందే. ఈ చిత్రంతో వింటేజ్ ప్రభాస్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తామని దర్శకుడు మారుతి చాలా బలంగా చెబుతున్నారు. 'ది రాజా సాబ్' నుంచి ఇప్పటి వరకు విడుదలైన స్టిల్స్ చూస్తే అభిమానుల్లో కూడా నమ్మకం బలపడింది. ది రాజా సాబ్ చిత్రం రొమాంటిక్ హారర్ కామెడీ జానర్‌లో రూపొందుతోంది. ప్రభాస్ ద్విపాత్రాభినయం చేస్తున్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిధి కుమార్ ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు.దాదాపు చిత్ర షూటింగ్ పూర్తైనట్టు తెలుస్తుండగా, ఈ మూవీని డిసెంబర్ 5, 2025న విడుదల చేయనున్నట్టు కొద్ది రోజుల క్రితం ప్రకటించారు మేకర్స్ . ఇక చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా కొద్ది సేపటి క్రితం టీజర్ విడుదల చేశారు. ఇది ఫ్యాన్స్ అంచనాలని రెట్టింపు చేసింది. వింటేజ్ ప్రభాస్ ఈజ్ బ్యాక్ అని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.ఇక ఇప్పటి నుండి ఇండియా అంతా 'రాజా సాబ్' మ్యాడ్‌నెస్ చూస్తుంది. ప్రేక్షకులు అందరికీ ఒక విజువల్ ఫీస్ట్. టీజర్ మాత్రం చితక్కొట్టేసింది. ఇన్నాళ్లు వెయిట్ చేసిన దానికి మంచి ప్రతిఫలం దక్కిందని నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు.ఫ్యాన్స్ ప్రభాస్ ను ఎలా చూడాలనుకుంటున్నారో మారుతి ప్రభాస్ ను అలా చూపించారు. ట్రైలర్లో చివరి షాట్, డైలాగ్ మాత్రం అందరికీ నచ్చేలా ఉంది.148 సెకన్ల నిడివి ఉన్న ఈ రాజా సాబ్ టీజర్‌కు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ముగ్గురు హీరోయిన్ల గ్లామర్, వారితో ప్రభాస్ చేసిన సీన్లు, కామెడీ, రొమాంటిక్ ట్రాక్ అదిరిపోయింది. ఇక సంజయ్ దత్ వింత గెటప్స్, ఆ రాజ మహల్ చుట్టూ జరిగే కథ, హారర్ ఎలిమెంట్స్ అదిరిపోయాయి అనే చెప్పాలి. వీఎఫ్ఎక్స్ కూడా బాగుంది.ఈ టీజర్‌ను అధికారికంగా విడుదల చేయకముందే ఆన్‌లైన్‌లో లీక్ కావడం, మేకర్స్‌కు ఆందోళన కలిగించింది. లీక్ అయిన కంటెంట్‌ను షేర్ చేసే అకౌంట్లపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరికలు జారీ చేశారు. ప్రభాస్ అభిమానులు ఈ చిత్రంపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఈ చిత్రాన్ని హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం ఐదు భాషల్లో వరల్డ్ వైడ్ గా రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమా కోసం ప్రత్యేకంగా భారీ హవేలీ సెట్ ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. 41,256 స్క్వేర్ ఫీట్ విస్తీర్ణంతో ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ రాజీవన్ నంబియార్ ఈ రికార్డ్ స్థాయి హవేలీ సెట్ ను నిర్మించారట.. భారతీయ సినిమా చరిత్రలో మరే హారర్ మూవీకి ఇంత భారీ సెట్ నిర్మించలేదు. ఈ సినిమాతో ప్రభాస్ క్రేజ్ మరింత పెరగనుందని అంటున్నారు.

# అట్లీపై కోలీవుడ్ వర్గాల కుట్ర



కోలీవుడ్ స్టార్ డైరెక్టర్స్ లో అట్లీకూడా ఒకరు. పుష్కర కాలం క్రితం 'రాజా రాణీ' తో దర్శకుడిగా కెరీర్ ప్రారంభించాడు అట్లీ. ఆర్య జై నయనతార ) ప్రధాన పాత్రలు పోషించిన ఈ సినిమా గ్రాండ్ విక్టరీని అందుకుంది. దీనిని మరో దర్శకుడు మురుగదాస్ ప్రొడ్యూస్ చేయడం విశేషం. ఆ తర్వాత ప్రముఖ తమిళ నిర్మాత కలైపులి థాను... అట్లీ డైరెక్షన్ లో విజయ్ హీరోగా 'తెరి' సినిమాను నిర్మించాడు. ఇది కూడా చక్కని విజయాన్ని అందుకుంది. తెలుగులో 'పోలీసోడు' పేరుతో డబ్ అయ్యింది. ఇప్పుడు దీన్నే పలు మార్పులు చేర్పులు చేసి 'ఉస్తాద్ భగత్ సింగ్'గా పవన్ కళ్యాణ్ తో హరీశ్ శంకర్ తెరకెక్కిస్తున్నాడు.'తెరి' తర్వాత అట్లీ... హీరో విజయ్ తోనే 'మెర్సల్', 'బిగిల్' చిత్రాలను రూపొందించి తమిద్దరి కాంబినేషన్ లో హ్యాట్రిక్ సాధించాడు. సినిమా సినిమాకూ అట్లీ ఊహకందని ఎత్తుకు ఎదగడం పట్ల కోలీవుడ్ వర్గాలు సైతం హర్షం వ్యక్తం చేశాయి. అట్లీతో సినిమా చేస్తే హిట్ గ్యారెంటీ అని ఇటు హీరోలు, అటు నిర్మాతలు నమ్మడం మొదలైంది. అతనితో సినిమా నిర్మించడానికి ప్రొడ్యూసర్స్, నటించడానికి హీరోలు ఆసక్తి చూపుతున్న తరుణంలో అట్లీ ఊహకందని ఓ నిర్ణయం తీసుకున్నాడు. ఠక్కున బాలీవుడ్ కు వెళ్ళిపోయి... అక్కడ షారుఖ్ ఖాన్ తో 'జవాన్' మూవీని తెరకెక్కించాడు. 'జవాన్' మూవీ ఉత్తరాదిన అఖండ విజయాన్ని అందుకుంది. అట్లీని వెయ్యి కోట్ల సినిమాల దర్శకుడిగా టాప్ లో నిలబెట్టింది. ఇది కోలీవుడ్ వర్గాలకు ఆగ్రహం తెప్పించిందని తెలుస్తోంది. అతనితో సినిమా చేయడానికి పలువురు తమిళ హీరోలు ఆసక్తి చూపుతుంటే వారిని కాదని అట్లీ బాలీవుడ్ లోకి వెళ్లడం, షారూఖ్ ను హీరోగా పెట్టి 'జవాన్' చేయడం వారికి నచ్చలేదని అంటున్నారు. ఇక 'జవాన్' సక్సెస్ తర్వాత అయినా... అట్లీ తమిళ హీరోతో, తమిళ చిత్రం చేస్తాడని భావి స్తుంటే... వారిని కాదని ఇప్పుడు అట్లీ... అల్లు అర్జున్ తో మూవీ ని మొదలు పెట్టాడు. దీంతో అగ్నికి ఆజ్యం తోడైనట్టుగా కోలీవుడ్ వర్గాల పరిస్థితి ఉందంటున్నారు.

# 500 రూపాయలతో ముంబైలో దిగిన దిశాపటానీ!

'లోఫర్' తో టాలీవుడ్ కి పరిచయమైన దిశాపటానీ జర్నీ తెలిసిందే. నటిగానూ ఇదే తొలి చిత్రం కావడంతో? చాలా ఆశలతో లాంచ్ అయింది గానీ...అటుపై తెలుగులో ఛాన్సులందుకోలేకపోయింది. కానీ బాలీవుడ్ లో మాత్రం బిజీ అయింది. అందం..అభినయానికి హిందీ పరిశ్రమ ప్రోత్సహించడంతో అవకాశాలు అందుకుంటుంది. 'కల్కి 2898' లో నూ అమ్మడు నటించిన సంగతి తెలిసిందే. సినిమాలో దిశా పటానీ కీలక పాత్రలో అలరించింది. తమిళ్ లోనూ కొన్ని సినిమాలు చేసింది. కానీ అక్కడా కలిసి రాలేదు. 'కంగువ'లో ఈ భామనే నటించింది. కానీ ఫలితం నిరాశపరిచిన సంగతి తెలిసిందే. తాజాగా దిశా పటానీ ముంబైకి ఎలా ల్యాండ్ అయిందన్న విషయాన్ని రివీల్ చేసింది. 'చేతిలో 500 రూపాయలతో ముంబైలో దిగాను. అలాగే ఆడిషన్లకు వెళ్లేదాన్ని. ఎక్కువగా టీవీ వాణిజ్య ప్రకటనల కోసం వెళ్లాను. ఈ క్రమంలోనే ఓ సినిమాలో నటించే ఛాన్స్ వచ్చింది. అదే నా మొదటి చిత్రం. కానీ ఆ సినిమా ప్రారంభం కావడానికి ముందే నన్ను తొలగించారు. నా స్థానంలో మరో నటిని తీసుకున్నారు. ఈ విషయంలో నేనేం బాధపడలేదు. కానీ ప్రతీది జరగడానికి ఓ కారణం ఉంటుంది. తిరస్కరణలు నన్ను మరింత రాటు దేలేలా చేసాయి. ఈ దశలో ఎన్నో సవాళ్లు ఎదురయ్యాయి. అయినా ఏ నాడు వెనక్కి తగ్గలేదు. పని చేసుకుంటూ వెళ్లడమే నేర్చుకున్నాను. అదే నాకు గొప్ప కెరీర్ ను అందించింది. ఈ క్రమంలో అవమానాలు..హేళనలు సహజం. వాటిని పట్టిం చుకుంటే జీవితంలో ముందుకెళ్లలేం ' అని తెలిపింది. దిశా పటానీ కుంగ్ ఫూ యోగా అనే చైనా చిత్రం లోనూ నటించింది. ఇందులో జాకీ చాన్ నటించారు. ఇదే సినిమాతో మరికొంత మంది బాలీవుడ్ భామలు నటించారు.



# జాన్వీ పరువాల జాతర!



సుందరి శ్రీదేవి గారాల పట్టిగా సినిమాల్లోకి అడుగుపెట్టిన బ్యూటీ జాన్వీ కపూర్ దేవర మినహా ఇప్పటివరకు చెప్పుకో దగ్గ హిట్‌ను తన ఖాతాలోకి వేసుకోక పోయినా వరుస అవకాశాలు దక్కించుకుంటూ బాలీవుడ్‌లో దూసుకు పోతుంది. సినిమాల కన్నా తన అందాల విందుతోనే దేశ వ్యాప్తంగా ఫాలోయింగ్ తెచ్చుకున్న ఈ ముద్దుగుమ్మ సమయం దరికితే ఆ అందాలను పంచుతూ కుర్రకారుకు మంచి ట్రీట్‌ను అందిస్తూ వస్తుంది.నెల రోజులకో మారు అలా సడన్‌గా వచ్చి తన పరువాలను పరుస్తూ అందరి దృష్టిని తన వైపే తిప్పుకునే జాన్వీ మరోమారు అదే తరహాలో రకరకాల భంగిమల్లో వినూత్న వస్త్రధారణతో చేసిన కొత్త ఫొటోషూట్ చూసే వారిని మెస్మరైజ్ చేసింది. ఈ క్రమంలో తాజాగా లండన్‌లో జరిగిన మియూ మియూ క్లబ్ ఈవెంట్‌కు హాజరైన జాన్వీ తన అల్ట్రా మోడ్రన్ డ్రెస్సింగ్‌తో మరోసారి నెట్టింట రచ్చ రేపింది. తన ఎద అందాలను వడ్డీ వారుస్తూ వీక్షకులకు కనువిందు చేసింది.ఇందుకు సంబంధించిన చిత్రాలు, వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో బాగా హాల్ చల్ చేస్తున్నాయి. మీరూ ఒక్కసారి చూసి ఆస్వాదించేయండి మరి. ఇదిలాఉంటే జాన్వీ ప్రస్తుతం బాలీవుడ్‌లో నాలుగు చిత్రాలు, తెలుగులో రామ్ చరణ్ పెద్ది, జూ ఎన్టీఆర్ దేవర2 సినిమాలు చేస్తోండగా అందులో రెండు హిందీ చిత్రాలు హోం బౌండ్, పరమ్ సుందరి విడుదలకు సిద్ధమయ్యాయి. అదేవిధంగా ఓ వెబ్ సిరీస్‌లోనూ నటించేందుకు జాన్వీ కపూర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం.సినిమా టికెట్‌లు

# దక్షిణాఫ్రికా చేతిలో ఓటమి.. అయినా ఆస్ట్రేలియానే టాప్



**న్యూఢిల్లీ-నవభూమి:** దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్‌లో ఓటమి చవిచూసినా కూడా ఆస్ట్రేలియా తాజా ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో తన టాప్ పొజిషన్‌ను నిలబెట్టుకోగలిగింది. 26 మ్యాచుల్లో 123 రేటింగ్ పాయింట్స్‌తో నెం.1గా కొనసాగుతోంది. ఇక కంగారూలపై 27 ఏళ్ల తరువాత చారిత్రక విజయం సాధించిన దక్షిణాఫ్రికా తన రేటింగ్ మెరుగు పరుచుకుని రెండో స్థానానికి ఎగబాకింది. 22 మ్యాచుల్లో 114 రేటింగ్ పాయింట్స్‌తో ఇంగ్లండ్‌ను అధిగమించి నెం.2 స్థానాన్ని ఆక్రమించింది. ఇంగ్లండ్ కంటే ఒక్క రేటింగ్ పాయింట్ ఎక్కువగా సాధించడం గమనార్హం. తాజా వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీలో టాప్ పొజిషన్‌లో ఉన్న జట్టుపై విజయం సాధించడంతో దక్షిణాఫ్రికాకు మూడు రేటింగ్ పాయింట్స్ దక్కాయి. ఇక దక్షిణాఫ్రికా జూన్ 28 నుంచి జింబాబ్వేతో రెండు మ్యాచుల టెస్టు సిరీస్‌లో పాల్గొననుంది. జూన్ 25 నుంచి ఆస్ట్రేలియా మూడు మ్యాచుల టెస్ట్ సిరీస్ కోసం వెస్టిండీస్‌లో పర్యటిస్తుంది.ఇక తాజా టెస్టు ర్యాంకింగ్స్‌లో భారత్ నాలుగో స్థానానికి పరిమితమైంది. న్యూజిలాండ్ చేతిలో వైట్‌వాష్ కావడంతో, బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియా చేతిలో కూడా ఓటమి చవి చూడటం జట్టు రేటింగ్స్‌పై ప్రతికూల ప్రభావం చూపించాయి. ఇదిలా ఉంటే, మరో టెస్టు సిరీస్ కోసం భారత్ త్వరలో ఇంగ్లండ్‌కు వెళ్లనుంది. విరాట్, రోహిత్ టెస్టుల నుంచి రిటైర్మెంట్ ప్రకటించడంతో టీమిండియాకు యువ కెరటం శుభ్‌మన్ గిల్ నేతృత్వం వహిస్తున్నారు. దీంతో, టీమిండియా ప్రదర్శన ఎలా ఉండబోతోందన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది. భారత్, ఇంగ్లండ్ మధ్య జూన్ 20 నుంచి ఐదు టెస్టు మ్యాచులు జరగనున్నాయి. వీలైనన్ని విజయాలు సాధించేందుకు ఇరు దేశాలు గట్టి పట్టుదలతో ఉన్నాయి.


# ఆ జట్టు నిండా విషపూరిత వ్యక్తులే.. ఐపీఎల్ జట్టుపై డివిల్లీర్స్ సంచలన కామెంట్స్



**న్యూఢిల్లీ-నవభూమి:** దక్షిణాఫ్రికా సూపర్ బ్యాటర్ ఏబీ డివిల్లీర్స్ కు ప్రపంచవ్యాప్తంగా అభిమానులున్నారు. ముఖ్యంగా భారత్‌లో డివిల్లీర్స్‌కు ఫ్యాన్స్ ఎక్కువ. డివిల్లీర్స్ అనగానే ఐపీఎల్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టీమ్ గుర్తుకొస్తుంది. ఆ జట్టు తరపున డివిల్లీర్స్ ఎన్నో విధ్వంసకర ఇన్నింగ్స్‌లు ఆడాడు. అయితే డివిల్లీర్స్ ఐపీఎల్ కెరీర్ మాత్రం ఢిల్లీ డేర్ డెవిల్స్ జట్టుతో మొదలైంది. 2008-10 మధ్యలో ఢిల్లీ టీమ్ తరఫున ఏబీడీ ఆడాడు. ఆ సమయంలో ఆ జట్టుకు సెహ్వాగ్ నాయకుడు.తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఏబీడీ.. ఢిల్లీ డేర్‌డెవిల్స్ ఢిల్లీ జట్టుపై సంచలన కామెంట్స్ చేశాడు. తాను ఢిల్లీ డేర్‌డెవిల్స్ తరఫున ఆడిన సమయంలో ఆ జట్టు నిండా విషపూరిత వ్యక్తులు ఉన్నారని డివిల్లీర్స్ వ్యాఖ్యానించాడు. ఆ వ్యక్తుల పేర్లు చెప్పడానికి నిరాకరించినప్పటికీ, ఆ సమయంలో జట్టులో చాలా గందరగోళం ఉండేదని చెప్పాడు. ఢిల్లీ జట్టులో అలాంటి విషపూరిత వ్యక్తులతో పాటు గొప్ప ఆటగాళ్లు కూడా ఉన్నారని, ఆ జట్టుకు ఆడిన సమయంలో తనకు చాలా చేదు, తీపి జ్ఞాపకాలున్నాయని డివిల్లీర్స్ గుర్తు చేసుకున్నాడు.

నవక్రీడ

# నాన్నకు ప్రేమతో..




**న్యూఢిల్లీ-నవభూమి:** ఫాదర్స్ డేను పురస్కరించుకొని కోహ్లీకి అతడి కుమార్తె వామిక ముద్దుముద్దుగా శుభాకాంక్షలు చెప్పింది. చేతితో రాసిన నోట్‌పై వామిక సంతకం చేయగా.. ఆ నోట్ ఫొటోను అనుష్క ఇన్‌స్టాలో పంచుకొంది. తన తండ్రి కల్నల్ అజయ్ కుమార్‌కు విషెస్ తెలిపిన అనుష్క.. వామిక నోట్‌ను కూడా షేర్ చేసి ఆశ్చర్యపర్చింది. 'అతడు నా సోదరుడులా ఉంటాడు. ఎంతో సరదాగా ఉంటాడు. నాకు గిలిగింతలు పెడతాడు. మేకప్ చేసే ఆటలు ఆడుకుంటాం. నన్ను ఎంతో ప్రేమిస్తాడు.. నేను కూడా అదే విధంగా ప్రేమిస్తా' అని ఆ నోట్‌లో ఉంది.


Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**